నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ
1
ఆదివారం | జనవరి 26, 2025 | www.navatelangana.com

రంగశాయిరెడ్డి మృతి బాధాకరం

- శాసన మండలి చైర్మెన్ గుత్తా సుఖేందర్ రెడ్డి



నవతెలంగాణ-నిడమనూరు

నిడమనూరు మండల మాజీ ఎంపీపీ, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు యడవల్లి రంగశాయిరెడ్డి అకాల మరణం బాధాకరమని శాసన మండలి చైర్మెన్ గుత్తా సుఖేందర్ రెడ్డి అన్నారు. ఇటీవల యడవల్లి రంగశాయిరెడ్డి మృతి చెందారు. శనివారం తుమ్మడం గ్రామంలో మృతుని కుటుంబసభ్యులు విక్రమ్ వేణుగోపాల్ రెడ్డి ,విక్రమ్ రెడ్డి ,యడవల్లి వల్లబ్ రెడ్డిలను పరామర్శించారు. ఈ సందర్భంగా రంగశాయి రెడ్డి ఫొటోకు పూలమాల వేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో పాలేరు మాజీ ఎమ్మెల్యే కందాల ఉపేందర్ రెడ్డి , ఆగ్రోస్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ యడవల్లి విజేందర్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ అంకతి సత్యం,ముంగి శివమారయ్యమంజుల సీతా రాములు, యడవల్లి నరేందర్ రెడ్డి, కందుకూరు విగ్నేష్ పాల్గొన్నారు

బడి బయట పిల్లలను బడిలో చేర్పించండి

నవతెలంగాణ-తిరుమలగిరి సాగర్



బడి బయట పిల్లలను బడిలో చేర్పించాలని సీఆర్పీ జె.రంగస్వామి బడి బయట ఉన్న పిల్లల తల్లిదండ్రులను కోరారు .శనివారం బడి బయట పిల్లల సర్వేలో బాగంగా నెల్లికల్ కాంప్లెక్స్ పరిదిలోని జాల్ తండాలో సర్వే నిర్వహించారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల విద్యాశాఖాధికారి కె శ్రీనివాస్ ,పాఠశాలల సముదాయ ప్రధానోపాధ్యాయురాలు జి.సుహాసినిల పర్యవేక్షణలో మండలంలోని నెల్లికల్ కాంప్లెక్స్ పరిధిలో వివిధ ఆవాస ప్రాంతాలను ఇంటింటి సర్వే చేసి ముగ్గురు బడి బయట పిల్లలను , ఇద్దరు విద్యార్థులను ఓపెన్ స్కూల్ పదవ తరగతి చదవడానికి ప్రేరణ కల్పించామని తెలిపారు.



నాలుగు పథకాలకు.. నేడు శ్రీకారం

- 71 గ్రామపంచాయతీలో ప్రారంభం
- మండలానికి ఒక గ్రామపంచాయతీ ఎంపిక
- జాబితాల కోసం అధికారుల అర్ధరాత్రి వరకు కసరత్తు
- పాత రేషన్ కార్డులలో పేర్ల నమోదు ప్రక్రియ ప్రారంభం
- నల్లగొండలో. సాగుకు యోగ్యం కానీ 12వేల,40 ఎకరాల పై వేటు
- రైస్ మిల్లులు, కోళ్ల ఫారాల భూములు యథాతథం

నవతెలంగాణ-నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నేటి నుంచిఅమలు చేయనున్న నాలుగు పథకాలకు గ్రామసభలు కీలకంగా మారాయి.. ఉమ్మడి నల్లగొండ జిల్లా అయినా నల్లగొండ సూర్యాపేట భువనగిరి యాదాద్రి జిల్లాలలో 19 మున్సిపాలిటీలో నల్లగొండ జిల్లాలో మున్సిపాలిటీ లు వార్డుల వారిగా గ్రామసభలు జరిగాయి..ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా 1740 గ్రామపంచాయతీలో ఇందులో నల్లగొండ జిల్లాలో 31 మండలాల్లో 844, సూర్యాపేట జిల్లాలో 23 మండలాల్లో 475 గ్రామపంచాయతీలు, భువనగిరి యాదాద్రి జిల్లాలో17 మండలాలలో 421 గ్రామపంచాయతీలోలు గ్రామ సభలు నిర్వహించారు ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల్లో భాగంగా రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక చేయడానికి ప్రామాణికంగా గ్రామ సభలు మారాయి.. ప్రభుత్వం నిర్వహించిన కుల గణన జాబితా నుంచి, ప్రజాపాలన గ్రామసభలలో వచ్చిన దరఖాస్తుల ఆధారంగా అర్హులైన లబ్ధిదారులను ఎంపిక చేసే విధంగా ఉత్తర్వులు జారీ చేశారు. నల్లగొండ ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా నల్లగొండలో 31 మండలాలు, సూర్యాపేటలో 23, యాదాద్రి భువనగిరిలో 17 మండలాలు ఉండగా నల్లగొండ జిల్లాలో 844 గ్రామపంచాయతీలు ఉండగా 31 గ్రామపంచాయతీలో, యాదాద్రి భువనగిరి జిల్లాలో 17 మండలాల్లో 421 గ్రామపంచాయతీలో ఉండగా 17 గ్రామపంచాయతీలో ఇవ్వడానికి సన్నాహాలు చేస్తున్నారు. సూర్యాపేట జిల్లాలో 23 మండలాల గాను 475 గ్రామపంచాయతీలో గాను 27 గ్రామపంచాయతీలో ఇవ్వాలని ఆదేశాలు అందాయి. ఉదయం గణతంత్ర వేడుకలు ముగిసిన తర్వాత నియోజవర్గంలో ఉన్న ప్రజా ప్రతినిధులు ప్రత్యేక అధికారులు సమక్షంలో లబ్ధిదారులకు నాలుగు పథకాల మంజూరి పత్రాలను అందజేయనున్నారు.

జాబితాల కోసం అధికారుల. అర్ధరాత్రి వరకు కసరత్తు

గణతంత్ర దినోత్సవం పురస్కరించుకొని అమలు చేస్తున్న పథకాల జాబితాను సంసిద్ధం చేయడానికి అధికారులు కసురత్తులు మొదలుపెట్టారు. ఇందిరమ్మ రైతు భరోసా రైతులకు చెల్లించడానికి 16 నుంచి 20 వరకు సర్వే నిర్వహించిన అధికారులు గ్రామ సభల్లో చదివిన జాబితాను తుది మెరుగులు దిద్ది లబ్ధిదారులకు అందజేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు. ఇందిరమ్మ ఇళ్ల జాబితా గ్రామ సభల్లో వెల్లడించినప్పటికీ ఒక్కొక్క నియోజకవర్గానికి 3500 ఇళ్ళను నిర్మిస్తామని ప్రకటించిన ప్రభుత్వం ప్రస్తుతానికి ఇంటి జాగా ఉన్నవారికి ఇల్లు కట్టిస్తామని చెప్తున్నప్పటికీ అర్హుల జాబితాను 100% మంజూరు పత్రాలను అందజేయనున్నారు.

పాత రేషన్ కార్డులలో పేర్ల నమోదు ప్రక్రియ ప్రారంభం

నూతన రేషన్ కార్డుల కోసం దరఖాస్తు చేసుకున్నా లబ్ధిదారుల వివరాలు ఇంకా ఆన్లైన్ ప్రక్రియ ప్రారంభం కాకపోయినప్పటికీ పాత రేషన్ కార్డులలో నూతనంగా పేర్ల నమోదు ప్రక్రియ తాసిల్దార్ కార్యాలయంలో ప్రారంభమైంది. పాత రేషన్ కార్డులో ఇప్పటివరకు లేని కుటుంబ సభ్యుల వివరాలు నమోదు ప్రక్రియ ప్రారంభమైంది.

నల్లగొండలో. సాగుకు యోగ్యం కానీ 12వేల,40 ఎకరాల పై వేటు

ప్రభుత్వం వ్యవసాయ సాగుభూమి కి ఏడాదికి 12 వేల రూపాయలు చెల్లించడానికి రైతు భరోసా పథకం అమలు కోసం సాగుకు యోగ్యం కానీ భూముల వివరాలను సేకరించిన క్రమంలో నల్లగొండ జిల్లాలో వ్యవసాయానికి12 లక్షల 33 వేల ఎకరాలు. ఉండగా అందులో 12వేల,40 ఎకరాలు సాగుకు యోగ్యం కానిదిగా గుర్తించినట్లు. జిల్లా వ్యవసాయ అధికారి పాల్వాయి శ్రవణ్ కుమార్. పేర్కొన్నారు.

రైస్ మిల్లులు, కోళ్ల ఫారాల భూములు యథాతథం

గత ప్రభుత్వం రైతుల భూములకు రైతుబంధు పేరుతో ఎకరానికి పదివేల రూపాయలు చొప్పున జాబితాను ప్రస్తుత అధికారులు ఈనెల 16 నుంచి 20 వరకు సర్వే నిర్వహించినప్పటికీ సర్వేలో రైసుమిల్లులు కోళ్ల ఫారాలు, కంకర బిల్లులు ఉన్న భూములను గుర్తించినప్పటికీ పార్ట్ ఎక్స్టెండ్ తొలగింపు అవకాశం.. లేక.రైస్ మిల్లులు, కోళ్ల ఫారాల భూములు యధాతధంగా ఆన్లైన్ చేశారు.

ప్రత్యామ్నాయ ఫీడర్‌ను ఏర్పాటు చేయండి

- మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి
- 33/11 కేవీ సబ్ స్టేషన్ ప్రారంభం



నవ తెలంగాణ - నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి

రానున్న వేసవిలో నల్గొండ పట్టణానికి నిరంతర విద్యుత్ సరఫరా ఉండేలా ప్రత్యామ్నాయ ఫీడర్ ను ఏర్పాటు చేయాలని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి సూచించారు. శనివారం నల్గొండ పట్టణంలోని బీట్ మార్కెట్లో రూ.3 కోట్లతో నిర్మించిన 33/11 కేవీ సబ్ స్టేషన్ ను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కేవలం 100 రోజుల్లో బీట్ మార్కెట్ విద్యుత్ సబ్ స్టేషన్ ను పూర్తి చేయడం పట్ల విద్యుత్ శాఖ అధికారులను అభినందించారు. మునుగోడు రోడ్డు, దేవరకొండ రోడ్డు, పానగల్ సావర్కర్ శివాజీ నగర్ లో విద్యుత్ సబ్‌స్టేషన్లు ఏర్పాటు చేస్తే పట్టణానికి ఎలాంటి అంతరాయం లేకుండా 24 గంటలు విద్యుత్ ను అందించవచ్చని తెలిపారు. బ్రాహ్మణ వెల్లేముల రిజర్వాయర్ ను నీళ్లతో నింపి కాలువల ద్వారా నీరు అందిస్తున్నందున ఆ ప్రాంతంలో విద్యుత్ కు మరింత డిమాండ్ పెరిగే అవకాశం ఉందన్నారు. మున్సిపాలిటీ అభివృద్ధిలో భాగంగా సంవత్సరకాలంలో రూ.500 కోట్లతో తాగునీరు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, సీసీ రోడ్లు పనులు చేపట్టినట్టు తెలిపారు. ఆదివారంతో మున్సిపల్ కౌన్సిల్ పదవి కాలం ముగియనున్నప్పటికీ జిల్లా కలెక్టర్, అధికారులు అలాగే ప్రస్తుత కౌన్సిల్ సభ్యులు అందరూ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగాకుండా సేవలందించాలని విజ్ఞప్తి చేశారు. కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ రానున్న వేసవిలో ప్రజలకు ఎలాంటి విద్యుత్ అంతరాయం లేకుండా సేవలందించేందుకు గాను బీట్ మార్కెట్లో 33/11 కె వి సబ్‌స్టేషన్ ఏర్పాటు చేయడమే కాకుండా, అందులో అవసరమైన అన్ని రకాల సామగ్రిని ఏర్పాటు చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ జే. శ్రీనివాస్, మున్సిపల్ చైర్మెన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, వైస్ చైర్మెన్ అబ్బాగోని రమేష్ గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మెన్ రమేష్, విద్యుత్ శాఖ సీఈ బాలస్వామి, ఎస్ ఈ వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల పక్షాన ప్రశ్నించేందుకు .. మరో అవకాశం ఇవ్వండి

- ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి



నవతెలంగాణ-మునుగోడు

ఎమ్మెల్సీగా 5 ఏండ్ల కాలం నుండి ఉపాధ్యాయుల పక్షంగా నికరంగా నిజాయితీగా ఉపాధ్యాయ సమస్యల కోసం శాసనమండలిలో , ప్రజా క్షేత్రంలో మద్దతుగా నిలిచిన తనకు మరోసారి నా అభ్యర్థిత్వాన్ని గుర్తించి మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని ఖమ్మం , వరంగల్ , నల్లగొండ ఉపాధ్యయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి ఉపాధ్యాయులను కోరారు. శనివారం మండలంలోని కొంపెల్లి ,మునుగోడు, పలివెల గ్రామాల్లోని జిల్లా పరిషత్ ఉన్ననంత పాఠశాలలను సందర్శించారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొంపల్లి లో పాఠశాల వాతావరణం చాలా బాగా ఉందని, నా నియోజకవర్గ నిధుల నుండి 23 లక్షలతో తరగతి గదుల నిర్మాణం చేపట్టడం జరిగిందని ఆగది త్వరలోనే ప్రారంభోత్సవం చేసి విద్యార్థులు ఉపయోగించుకునే విధంగా చూస్తామని అన్నారు.విద్యార్థులు మంచిగా చదువుకొని అన్ని రంగాల్లో ఎదగాలని భవిష్యత్తులో మంచి స్థితిలోకి రావాలంటే సమయాన్ని వృథా చేయకుండా విద్యార్థులు కష్టపడి చదవాలని అన్నారు.ఉపాధ్యాయుల యొక్క పెండింగ్ బిల్లులను , పెండింగ్ డీఏలను వెంటనే మంజూరు చేయాలని కోరారు. సీపీఎస్ ను రద్దు చేసి ఓపీఎస్ అమలు చేయాలని ప్రభుత్వానికి సూచించారు .శాసనమండలిలో విద్యారంగంపై నేను ప్రస్తావించిన అంశాలను ఒక పుస్తకా రూపంలో కూడా ఉంచడం జరిగిందని, ఆ పుస్తకాన్ని అందరూ చదవాలని ఉపాధ్యాయుల కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి గేర నరసింహ, మునుగోడు మండలం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బి.రాములు పెరిక నరసింహ , తదితరులు పాల్గొన్నారు.

ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు వజ్రాయుధం లాంటిది

- సబ్ కలెక్టర్ నారాయణ్‌అమిత్

నవతెలంగాణ-మిర్యాలగూడ



ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు వజ్రాయుధం లాంటిదని దీనిని ప్రతి ఒక్క ఓటరు సద్వినియోగం చేసుకోవాలని సబ్ కలెక్టర్ నారాయణ్‌అమిత్ అన్నారు. శనివారం జాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగా పట్టణంలో ర్యాలి నిర్వహించారు. అనంతరం సబ్ కలెక్టర్ కార్యాలయంలో ఓటర్ల చేత ప్రతిజ్ఞ చేయించి మాట్లాడారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో మంచి సత్రవర్తన, విద్యార్హతలు ఉన్న ఉత్తమ వ్యక్తిని మన ఓటు ద్వారానే ప్రజాప్రతినిధిగా ఎన్నుకోవాలని సూచించారు. ఓటును అమ్ముకోవడం వల్ల ప్రజాస్వామ్య వ్యవస్థకు విఘాతం కలుగుతుందని, దీని వల్ల అభివృద్ధి కుంటుపడుతుందన్నారు. 18సంవత్సరాలు నిండిన యువతీ, యువకులు ఓటు హక్కును నమోదు చేసుకోవాలని సూచించారు. చదువుకున్న యువతీ, యువకులు ఓటు హక్కు ప్రాధాన్యతను వారి కుటుంబసభ్యులతోపాటు గ్రామీణ ప్రాంతాల ప్రజలకు తెలియ చేయాలని సూచించారు. కార్యక్రమంలో తహసీల్దార్ హరిబాబు, డీఏవో శర్మ తదితరుల ఉన్నారు.

మృతుల కుటుంబాలకు ఎమ్మెల్యే వీరేశం సంతాపం

నవతెలంగాణ-నకిరేకల్

మండలంలోని కడపర్తి గ్రామానికి చెందిన గిలకత్తుల యాదయ్య, నకిరేకల్ మున్సిపాలిటీ పరిధిలోని 20వ వార్డు చెందిన వంగూరి ఎల్లయ్య అనారోగ్యంతో మృతి చెందారు. శనివారం స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం ఇరు మృతదేహాలను సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉన్నారు.

మురికి కాలువలో పూడిక తొలగింపు

నవతెలంగాణ-నకిరేకల్



మున్సిపాలిటీ నాలుగవ వార్డు కోర్టు ముందు డ్రైనేజీ స్తంభించి పోవడంతో మహిళా కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు, కౌన్సిలర్ గాజుల సుకన్య శ్రీనివాస్ మున్సిపల్ సిబ్బంది సహకారంతో పూడికను తొలగించారు. ఈ సందర్భంగా మాట్లాడారు. కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది స్థానికులు ఉన్నారు.

ఆదర్శంగా నిలిచిన గ్రామ ప్రథమ పౌరుడు

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

రాజకీయాలంటేనే స్వార్థం అనుకునే ఈ రోజుల్లో నా ర్కెట్ పల్లి మండలంలోని గుమ్మల బావి గ్రామానికి చెందిన ఎన్నమల్ల రాములు చెరువుగట్టు ఆవాస గ్రామంలో అనారోగ్యంతో చనిపోగా దహన సంస్కారాలకు నా అన్న వాళ్లు ఎవరు ముందుకు రాలేదు. చెరువుగట్టు మాజీ సర్పంచ్ మల్గ బాలకృష్ణముందుకు వచ్చి తన బాధ్యతగా పాడే మోసి తన సొంత ఖర్చులతో గౌరవప్రదంగా దహన సంస్కారాలు చేయించి అందరికీ ఆదర్శంగా నిలిచారు

మందుగుల యాదయ్య సేవలు మరువలేనివి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి

నవతెలంగాణ-చిట్యాల



సీపీఐ(ఎం) నాయకులు, ప్రజానాట్యమండలి కళాకారుడు మందుగుల యాదయ్య సేవలు మరువలేనివని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి అన్నారు. చిట్యాల మండలం నేరడ గ్రామంలో శనివారం జరిగిన మందుగుల యాదయ్య సంతాప సభకు ఆయన హాజరై మాట్లాడారు.సీపీఐ(ఎం) గ్రామ శాఖ కార్యదర్శిగా, ఇండ్ల స్థలాలు పోరాటం తో పాటు అనేక ఆందోళన కార్యక్రమాలు చేసిన యాదయ్య మృతి మండల పార్టీకి, ప్రజా నాట్య మండలికి తీరని లోటని అన్నారు. ఆ సానీకట మండల కమిటీ సభ్యులు కల్లూరి కుమారస్వామి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్, అవిశెట్టి శంకరయ్య, చింతపల్లి బయన్న, మండల నాయకులు అరూరి శ్రీను, కందగట్ల గణేష్,నెలికంటి నర్సింహా, ఐతరాజు నర్సింహా, పంది నరేష్,జిట్ట స్వామి,ఐతరాజు యాదయ్య, వివిధ ప్రజా సంఘాల నాయకులు సంకోజు నర్సింహా చారి, వడ్డేపల్లి ఎల్లయ్య, కల్లూరి లక్ష్మయ్య, మహేష్, కిరణ్, కిశోర్, శంకర్,యాదయ్య కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

ఉద్యోగాలు ఇప్పిస్తానని.. రూ.45.10లక్షలు వసూలు చేసిన నిందితుల అరెస్ట్

- రూ.1.50లక్షల నగదు, రెండు సెల్‌ఫోన్లు స్వాధీనం
- వివరాలు వెల్లడించిన డీఎస్పీ రాజశేఖర్‌రాజు



నవతెలంగాణ-మిర్యాలగూడ

ఉద్యోగాలు ఇప్పిస్తానని నిరుద్యోగ యువతకు మాయమాటలు చెప్పి 9మంది నిరుద్యోగుల నుంచి రూ.45.10లక్షల డబ్బులు వసూలు చేసిన ఇద్దరు నిందితులను అరెస్ట్ చేసినట్టు డీఎస్పీ రాజశేఖర్‌రాజు తెలిపారు. సూర్యాపేటకు చెందిన ఖాసీం, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నంద్యాల జిల్లా కేంద్రానికి చెందిన రాసపుత్ర రాఘవేందర్,మిర్యాలగూడ పట్టణం వాసవీనగర్‌కు చెందిన రాళ్లపల్లి శ్రీధర్, హైద్రాబాద్‌కు చెందిన ఎడ్లచంద్రయ్య, మిర్యాలగూడకు చెందిన రాళ్లపల్లి నారాయణ, రాళ్లపల్లి పార్వతమ్మలు నల్లగొండజిల్లాతోపాటు ఇతర జిల్లాల్లో నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు ఇప్పిస్తానని చెప్పి వారి నుంచి విద్యార్హతల సర్టిఫికెట్లు తీసుకోని వివిధ శాఖలలో ఉద్యోగాలు వచ్చాయని నకిలీఅపాయింట్‌మెంట్ ఆర్డర్లు ఇచ్చారు. ఈ క్రమంలోనే మిర్యాలగూడ పట్టణానికి చెందిన వేముల వంశీకి హెూంగార్డు జాబ్ ఇప్పిస్తానని రూ.12లక్షలు, వేమూరి రేణుకకు ఏఎన్ఎంకాంట్రాక్ట్ ఇప్పిస్తానని రూ. 3లక్షలు, ఖమ్మంపాటి పుష్పలతకు ప్రభుత్వ పాఠశాలలో కాంట్రాక్టర్ అటెండర్ జాబ్ ఇప్పిస్తానని రూ.1.10లక్షలు, రంగారెడ్డి జిల్లా కులకచర్లకు చెందిన సంగరమోని శ్రీనివాసులుకు, సంగరమోని హనుమంతులకు హోంగార్డు జాబ్ ఇప్పిస్తానని ఒక్కొకక్కరి నుంచి రూ.6లక్షలు, సూర్యాపేట జిల్లా సజ్జాపురం తండాకు చెందిననాగరాజుకు రైతు రుణాల రికవరి ఏజెంట్ జాబ్ ఇప్పిస్తానని రూ. 1.50లక్షలు, కనగల్ మండలం పగిడిమర్రి గ్రామానికి చెందిన సంపత్‌రెడ్డికి కాంట్రాక్టర్ మ్యాన్ పవర్ ఏజెన్సీ జాబ్‌ఇప్పిస్తానని రూ.2.50లక్షలు, మాడుగులపల్లి మండలం మాచినపల్లికి చెందిన పగిళ్ల శంకర్‌కు కాంట్రాక్టర్ కంప్యూటర్ జాబ్ ఇప్పిస్తామని రూ. 7లక్షల చొప్పున మొత్తం 9 మంది నుంచిరూ.45.10లక్షలను వసూలు చేశారు. వీరికి ఆయా శాఖల్లో ఉద్యోగాలు వచ్చాయని నకిలీ అపాయింట్‌మెంట్ ఆర్డర్లు అందజేశారు. అసలు విషయం తెలిసి మా డబ్బులు మాకు ఇవ్వాలని నిలదీయడంతో డబ్బులు అడిగితే చంపుతామని బెదిరిస్తున్నారని పట్టణానికి చెందిన వేముల వంశీ వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా వన్‌టౌన్ ఇన్‌చార్జి సీఐనాగార్జున ఆధ్వర్యంలో కేసు నమోదు చేసి దర్యాప్తు నిర్వహించారు. ఈ క్రమంలో పట్టణంలోని విద్యానగర్‌లోని గ్రామీణ ఉద్యోగ సేవా కేంద్రం అనే కార్యాలయంలో ఇద్దరునిందితులు రాసపుత్ర రాఘవేందర్, రాళ్లపల్లి శ్రీధర్‌లు ఉన్నట్లు సమాచారం రావడంతో పోలీసులు వెళ్లి వారిని అదుపులోకి తీసుకున్నారు. వారి నుంచి రూ.1.50లక్షల నగదు,రెండు సెల్‌ఫోన్లు, కొన్ని రెస్యూమ్స్ స్వాధీనం చేసుకున్నారు. కాగా ప్రధాన నిందితుడు ఖాసీం, ఎడ్ల చంద్రయ్య, రాళ్లపల్లి నారాయణ, రాళ్లపల్లి పార్వతమ్మలు పరారీలో ఉన్నారని,వీరిని కూడా త్వరలో అరెస్ట్ చేసి పూర్తి స్థాయిలో విచారణ చేస్తామని డీఎస్పీ తెలిపారు. ఇద్దరు నిందితులను కోర్టులో రిమాండ్ చేసినట్లు తెలిపారు.ఈ సమావేశంలో సీఐ నాగార్జున,ఎస్ఐ సైదిరెడ్డి పాల్గొన్నార.

సీపీఐ(ఎం) రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి

- పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు కందాల ప్రమీల



నవతెలంగాణ-నకిరేకల్

నేటి నుండి ఈనెల 28 వరకు సంగారెడ్డిలో జరిగే సీపీఐ(ఎం)రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు కందాల ప్రమీల కోరారు. శనివారం నకిరేకల్ పట్టణంలోని నర రాఘవరెడ్డి భవనంలో ఆ పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నిరంతరం కార్మిక, కర్షక , ఉద్యోగులు, పేద ప్రజల కోసం పోరాడుతున్న పార్టీ కమ్యూనిస్టు పార్టీ అని పేర్కొన్నారు. ఈ మహాసభలో రాష్ట్రంలో ఆర్థిక, సామాజిక అంశాలు, కార్మికులు, కర్షకులు, పేదలు, మహిళలు, ఉద్యోగులు, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను చర్చించి భవిష్యత్ కార్యాచరణ రూపొందించుకోవడం జరుగుతుందన్నారు. కార్మికులు పోరాడి సాధించుకున్న కార్మిక హక్కులను, చట్టాలను, లేబర్ కోడ్ పేరుతో కేంద్ర ప్రభుత్వం కాలరాస్తుందన్నారు. ప్రజా వ్యతిరేక విధానాలపై సమరశీలంగా పోరాడుతూనే రాష్ట్ర అభివృద్ధి కోసం అనేక ఆందోళనలు పోరాటాలు నిర్వహిస్తున్నదన్నారు. ఈ కార్యక్రమములో పార్టీ మండల కార్యదర్శి రాచకొండ వెంకట్ గౌడ్, టౌన్ కార్యదర్శి ఒంటెపాక వెంకటేశ్వర్లు, మండల కమిటీ సభ్యులు చెన్న బోయిన నాగమణి, ఒంటె పాక కృష్ణ, గింజల లక్ష్మి, సాగుంట్ల నరసింహ, గురుజ స్వరూప, ఆది మల్ల ప్రవీణ్, షాబాద్ బిక్షం రెడ్డి, ఆదిమల్ల శ్రీను, ఒంటె పాక జమదగ్ని తదితరులు పాల్గొన్నారు.

చిట్యాల పట్టణ అభివృద్ధికి కృషి

- ఎమ్మెల్యే వేముల వీరేశం



నవతెలంగాణ-చిట్యాల

చిట్యాల పట్టణ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. అమృత్ 2.0 పథకంలో భాగంగా12.50 కోట్ల వ్యయంతో నూతనంగా నిర్మించనున్న మంచినీటి సరఫరాట్యా0కుల నిర్మాణ పనులకు, 20 లక్షల వ్యయంతో నిర్మించనున్న స్మశాన వాటిక ప్రహరీ గోడ నిర్మాణ పనులకు శంకుస్థాపన శనివారం చేశారు. ఈ కార్యక్రమంలో చిట్యాల మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ నర్రా వినోద మోహన్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ వీరేందర్, కౌన్సిలర్లు బెల్లి సత్తయ్య, కోనేటి కృష్ణ, రెముడాల లింగస్వామి, జడల పూలమ్మ చిన్న మల్లయ్య సిలివేరు మౌనిక శేఖర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కాటం వెంకటేశం, మారగొని ఆంజనేయులు, ఏర్పుల పరమేష్ పాటి మాధవరెడ్డి, ఎద్దులపూరి కృష్ణ పాల్గొన్నారు.

ఆర్‌సీఓను సస్పెండ్ చేయాలి

- ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ఆకారపు నరేశ్



నవతెలంగాణ-కొండమల్లేపల్లి

జిల్లాలోని గిరిజన గురుకుల ల్లో అక్రమ ఉద్యోగాలను భర్తీ చేస్తున్న నల్లగొండ జిల్లా ఆర్‌సీఓను సస్పెండ్ చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ఆకారపు నరేష్ డిమాండ్ చేశారు. శనివారం పట్టణంలోని పాలసీతల కేంద్రంలో నిర్వహించిన ఆ సంఘం డివిజన్ సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ అనుమతి లేకుండానే గురుకులాల ఆర్‌సీఓ గత పది రోజుల క్రితం దామచర్ల మండలం గిరిజన గురుకుల పాఠశాల, కళాశాలలో ల్యాబ్ అసిస్టెంట్ ఉద్యోగం ఎలాంటి ఆదేశాలు లేకుండానే ఉద్యోగాన్ని భర్తీ చేశారన్నారు. ఈ విషయంపై వార్తాపత్రికలో వచ్చిన అధికారులు మందలించి విధుల్లోకి రావద్దని చెప్పినా అధికారులు ఎవరూ పట్టించుకోవడం లేదన్నారు. అదే పాఠశాలలో అధికారులు ఎలాంటి జీవోను విడుదల చేయకుండానే అవుట్సోర్సింగ్ మూడు వర్కర్ పోస్టులను నింపడం జరిగిందన్నారు. అక్రమాలకు పాల్పడుతున్నటువంటి జిల్లా ఆర్‌సీఓపై ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారన్నారు. లేనియెడల ఆధ్వర్యంలో ధర్నాలు రాస్తారోకోలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆ డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు రమావత్ లక్ష్మణ్ నాయక్, బూడిగ వెంకటేష్, దున్న రవి, ఇద్ది రాములు, రాకేష్, చరణ్ ,రాజేష్, రాము పాల్గొన్నారు.

విద్యుత్ సిబ్బంది స్థానికంగా నివాసముండాలని ఫిర్యాదు

నవతెలంగాణ-మిర్యాలగూడ

మిర్యాలగూడ డివిజన్ పరిధిలో విద్యుత్ సిబ్బంది పనిచేసే చోట స్థానికంగా నివాసం ఉండేలా పర్యవేక్షణ పెంచాలని తెలంగాణ రాష్ట్ర విద్యుత్ ఉద్యోగుల సంఘం(భారతీయ మజ్దూర్ సంఘం) ఆధ్వర్యంలో జిల్లా విద్యుత్ సూపరిండెంట్ ఇంజనీరు, మిర్యాలగూడ విద్యుత్ డీఈకి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆ సంఘ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పి. శ్రీనివాస్ అధికారుల దృష్టికి పలు అంశాలు తీసుకొచ్చారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా 24 గంటల విద్యుత్ సరఫరా చేస్తున్నప్పటికీ సిబ్బంది అందుబాటులో లేకపోవడంతో పట్టణాల్లో, గ్రామీణ ప్రాంతాల్లో తరచు విద్యుత్ అంతరాయాలు జరుగుతున్నాయన్నారు. పంటలు పండించే సమయంలో విద్యుత్ సరఫరా అంతరాయాలతో తీవ్రంగా నష్టపోతున్నట్టు తమ దృష్టికి వచ్చిందన్నారు. మిర్యాలగూడ డివిజన్లో విద్యుత్ ఏఈలు , లైన్ ఇన్‌స్పెక్టర్లు , లైన్మెన్, ఫోర్ మెన్లు బినామీల నియమించుకొని స్థానికంగా నివాసం ఉండకుండా హైదరాబాద్ జిల్లా కేంద్రాల్లో నివాసం ఉంటున్నారని ఆరోపించారు. వారంలో ఒకరోజు వచ్చి హాజరు రిజిస్టర్లో సంతకాలు చేసుకుంటున్నారని దీనిపై విచారణ జరిపించాలని కోరారు. ఆయన వెంట సంఘ ప్రతినిధులు ఉన్నారు.

నేటితో ముగియనున్న నందికొండ కౌన్సిలర్ల పదవీకాలం

నవతెలంగాణ- నాగార్జునసాగర్



నందికొండ మున్సిపాలిటీ చైర్ పర్సన్, వైస్ చైర్‌పర్సన్ ,కౌన్సిలర్ల పదవీకాలం నేటితో ముగియనుంది.2020లో నందికొండ మున్సిపాలిటీకి నిర్వహించిన ఎన్నికలు పూర్తికాగా జనవరి 26వ తేదీన కౌంటింగ్ నిర్వహించి ఎన్నికైన కౌన్సిలర్లు ప్రకటించారు. జనవరి 27వ తేదీన ఎన్నికైన కౌన్సిలర్ల చేత ప్రమాణ స్వీకారం చేయించడం జరిగింది. 2025 జనవరి 26 తో ఎన్నిక కాబడిన కౌన్సిలర్ల ఐదు సంవత్సరాల పదవీకాలం పూర్తవుతుంది. దీంతో ఐదు సంవత్సరాలుగా కౌన్సిలర్లుగా , చైర్ పర్సన్, వైస్ చైర్ పర్సన్లగా ఉన్న వారు పదవి బాధ్యతల నుంచి వైదొలగనున్నారు. నందికొండ మున్సిపాలిటీ పరిధిలో 12 వార్డులు ఉండగా, కౌన్సిలర్ల పదవీకాలం పూర్తి అవడంతో కమిషనర్ ,వార్డు ఆఫీసర్ల ఆధ్వర్యంలో మున్సిపాలిటీ కొనసాగనుంది.

ప్రతి విద్యార్థికి అక్షరం ఆయుధం

నవతెలంగాణ-మునగాల



అక్షరం ప్రతి విద్యార్థి ఆయుధమని కోదాడ ఎమ్మెల్యే ఎన్.పద్మావతి అన్నారు.శనివారం అక్షరం షార్ట్ ఫిలీం పోస్టర్‌ను ఆమె ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పేద, బడుగు, బల హీన వర్గాల పిల్లలు కార్పొరేట్ స్థాయి విద్యను అభ్యసించేందుకు రాష్ట్ర ప్రభుత్వం గురుకుల పాఠశాల, కళాశాలలను బలోపేతం చేసేందుకు కృషి చేస్తుందన్నారు. ప్రతి పేదవిద్యార్థి గురుకులాలో చేరి భవిష్యత్‌కు బంగారు బాటలు వేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏపీటీపీ గోపాలకృష్ణ,షార్ట్ ఫిల్మ్ కథ,దర్శకత్వం బచ్చలకూరి సురేష్,మధు, లోకేష్,రాధిక మట్టయ్య, సుభాని ,రాజకుమార్,పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సీసీరోడ్డు నిర్మాణపనులకు శంకుస్థాపన

నవతెలంగాణ-మఠంపల్లి



మండలంలోని పెదవీడులో ఎంజీఎన్ఆర్ఇజిఎస్ నిధుల నుండి రూ.10 లక్షలతో సీసీరోడ్ల నిర్మాణానికి శనివారం కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడు కరీం శంకుస్థాపన చేశారు. ఈసందర్భంగా కరీమ్ మాట్లాడుతూ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సహకారంతో గ్రామంలో అభివృద్ధి కార్యక్రమాలు శరవేగంగా జరుగుతున్నాయన్నారు. రానున్నరోజుల్లో మరిన్ని నిధులను తీసుకొచ్చి గ్రామాన్ని ఆదర్శగ్రామంగా తీర్చిదిద్దుతామని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మొగిలి మట్టపల్లియాదవ్, బూర సోమురలుగౌడ్, గాయం ఆదిరెడ్డి ,తెల్లభాటి శ్రీనివాస్,మల్ రెడ్డి ఆదినారాయణరెడ్డి, ఖాశీం రజ్వీ, సామల వెంకటేశ్వరరెడ్డి, మల్‌రెడ్డి కోటిరెడ్డి, సయ్యద్, అమరవరపు వెంకటి, చిలక లోకేష్,రెడపంగు నాగరాజు, సయ్యద్ ఉస్మాన్ సయ్యద్ నబీ, కట్టేటి నర్సింహ, ఘని, హమీద్, సయ్యద్ రషీద్ తదితరులు పాల్గొన్నారు.



ముంచుకొస్తున్న...
పెద్దగట్టు జాతర

- వచ్చే నెల 2న దిష్టి పూజ,16న జాతర
- నేటికీ విడుదల కానీ నిధులు
- ప్రతిపాదనలు పంపిన అధికారులు
- మంత్రులకు వినతిపత్రాలు అందజేసిన పాలకవర్గం
- మూడు వారాల్లో అభివృద్ధి పనులు జరిగేనా...?

నవతెలంగాణ-సూర్యాపేట

రాష్ట్రంలో అతి పెద్ద రెండవ జాతరగా పేరుగాంచిన శ్రీలింగమంతుల స్వామి పెద్దగట్టు జాతరకు గడువు ముంచుకొస్తున్న నేటికి ప్రభుత్వం నిధులు విడుదల చేయకపోవడం ఆందోళన కలిగిస్తోంది. వచ్చే నెల 2న దిష్టి పూజ, 16న ప్రధాన జాతర జరగనున్న పెద్దగట్టు జాతరకు ఏర్పాట్లు నత్తనడకన కొనసాగుతున్నాయి. అయితే రాష్ట్ర ప్రభుత్వం నిధుల మంజూరుకు సత్వర చర్యలు తీసుకోకపోవడం ఆందోళన కలిగిస్తోంది. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత వస్తున్న తొలి పెద్దగట్టు జాతర ఏర్పాట్ల వేళ నిధుల విడుదలలో జాప్యం చోటుచేసుకుంది. భక్తుల కోసం తాగునీరు, రహదారుల మరమ్మతులు వంటి ఏర్పాట్లు పూర్తి చేసేందుకు నిధుల విడుదల అవసరం. ముఖ్యమైన నిధుల విడుదల విషయంలో జాప్యం కలకలం రేపుతోంది. పలు కీలక పనులు మరింత ఆలస్యమయ్యే అవకాశం ఉందని భక్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పలు రాష్ట్రాల నుండి లక్షలాది మంది భక్తులు తరలివచ్చే ఈ జాతర, భక్తుల అచంచలమైన విశ్వాసానికి ప్రతీకగా నిలుస్తుంది. వచ్చే నెల 2న దిష్టి పూజతో జాతర ప్రారంభమై, 16న ప్రధాన ఉత్సవం ఘనంగా జరుగనుంది.అనంతరం 17,18,19,20 తేదీల్లో నిర్వహించే ఉత్సవాన్ని మరింత వైభవంగా నిర్వహించేందుకు అవసరమైన అభివృద్ధి పనులు ఇప్పటికీ ప్రారంభం కాకపోవడం ఆందోళన కలిగిస్తోంది. జాతరకు సంబంధించి ఆలయ పరిసర ప్రాంతాలను అభివృద్ధి చేసేందుకు అధికారులు అనేక ప్రతిపాదనలు పంపించినప్పటికీ, నిధుల విడుదల జాప్యమవుతోంది. ప్రధాన రహదారుల విస్తరణ, పార్కింగ్ స్థలాల అభివృద్ధి, భక్తులకు తాగునీరు, శుభ్రత, వైద్యసదుపాయాలు , రహదారుల మరమ్మతులు, ట్రాఫిక్ నియంత్రణ, భద్రతపై కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని స్థానిక అధికారులు సిద్ధమవుతున్నారు.కానీ నిధులు విడుదల కాకపోవడంతో భక్తులకు తాత్కాలిక వసతి ఏర్పాట్లు వంటి ప్రణాళికలు ఇప్పటికీ అమలులోకి రాలేదు.జాతరకు నెల రోజుల ముందే పనులు ప్రారంభమైతేనే అభివృద్ధి చర్యలు పూర్తి కావచ్చని భక్తులు, అధికారులు భావిస్తున్నా, ఇప్పటికీ నిధులు మంజూరు కాలేదు. ఇంకా మూడు వారాలే గడువు నెలకొంది.

మంత్రులకు వినతిపత్రాలు...

జాతర ఏర్పాట్లకు వెంటనే నిధులు మంజూరు చేయాలనే నిమిత్తం పాలకవర్గ సభ్యులు మంత్రులకు ప్రత్యేకంగా వినతిపత్రాలు అందజేశారు. ముఖ్యంగా



రహదారుల మరమ్మతులు, ఆలయ పరిసరాల్లో శుభ్రతా చర్యలు చేపట్టాలని వినతిలో పేర్కొన్నారు. రహదారి విస్తరణ, పార్కింగ్ స్థలాల అభివృద్ధి, భక్తులకు తాత్కాలిక వసతి గృహాలు, మంచినీటి సౌకర్యాలు, శౌచాలయాల నిర్మాణం వంటి అంశాలు ప్రధాన ప్రాధాన్యత పొందాయి. అలాగే ఆలయ పరిసరాల్లో శుభ్రత, తాత్కాలిక వైద్య శిబిరాల ఏర్పాటు కూడా ప్రతిపాదనలలో భాగం. కానీ ఇవన్నీ ఇప్పటి వరకు అమలుకు నోచుకోవడం లేదు.

పట్టాలెక్కని ప్రతిపాదనలు...
స్పందించని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

ఈ జాతర ప్రత్యేకంగా పర్యాటక, ఆధ్యాత్మిక ప్రాధాన్యం కలిగినప్పటికీ, దీనికి తగిన గౌరవం ప్రభుత్వానికి లేనట్లు కనిపిస్తోంది. ఆలయ పరిసరాల అభివృద్ధి కోసం అధికారులు సమర్పించిన ప్రతిపాదనలు ఇప్పటివరకు పట్టాలెక్కలేదు.అదేవిధంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి నిధుల కేటాయింపు పై స్పందించక పోవడం పట్ల పలువురు మండి పడుతున్నారు. ఇప్పటికే కోదాడ,హుజూర్ నగర్ నియోజకవర్గాల్లో ఆయన నిధుల వరద పారిస్తున్నారు. అదేవిధంగా జాన్ పహాడ్ దర్గా ఉర్స్ ఉత్సవాలకు ఒక కోటి 30 లక్షలు మంజూరు చేసిన విషయం తెల్సిందే. కానీ పెద్దగట్టు జాతర ఏర్పాట్ల నిర్వహన కు నిధుల కేటాయింపులో మాత్రం జాప్యం చేస్తున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.ఈ జాతరను విజయవంతం చేయాలని భక్తులు ఎంతో ఆశగా ఎదురుచూస్తుంటే, ప్రభుత్వం మాత్రం అవసరమైన నిధులు విడుదల చేయడంలో జాప్యం చేస్తోంది.గత జాతరలో కూడా ఇదే పరిస్థితి నెలకొంది. పనులు చివరి నిమిషానికి మిగిలిపోవడం వల్ల భక్తులకు అనేక ఇబ్బందులు ఎదురయ్యాయి. రహదారులు సరిగా లేవు, తాగునీటి సౌకర్యం లేదు, పార్కింగ్ ప్రాంతాల్లో గందరగోళం, వైద్య సదుపాయాల కొరత వంటి సమస్యలు భక్తుల్ని తీవ్రంగా ఇబ్బందికి గురిచేశాయి. కానీ, ఈసారి ముందు జాగ్రత్తలు తీసుకుంటామని నాయకులు హామీలు ఇచ్చినా, అవి మాటలకే పరిమితం అయ్యాయి.భక్తులు, స్థానికులు ఈ జాతరను ఘనంగా నిర్వహించాలని ఆతృతగా ఎదురుచూస్తున్నారు.ఇది ఒక ఆలయ జాతర కాదు, ఇది లక్షలాది మంది భక్తుల ఆధ్యాత్మిక తృప్తి, వారి సంప్రదాయాల ప్రతీక. జాతరకు కేవలం మూడు వారాల సమయం మాత్రమే మిగిలి ఉంది. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వ చర్యలు వెంటనే ప్రారంభం కావాల్సిన అవసరం ఉంది. భక్తులు ఎటువంటి ఇబ్బందులు లేకుండా స్వామివారిని దర్శించుకునే అవకాశం కల్పించాలంటే, పనులు వేగవంతం చేయడం తప్పనిసరి. ప్రభుత్వం తక్షణమే స్పందించి, అవసరమైన నిధులు మంజూరు చేస్తేనే ఈ జాతర విజయవంతంగా జరుగుతుంది. మూడు వారాల్లో జరిగే పరిణామాలు ఈ ఆధ్యాత్మిక వేడుక విజయాన్ని నిర్దేశిస్తాయి. ప్రభుత్వం స్పందించి, భక్తుల ఆశలను నెరవేర్చాలని ఆశిద్దాం.

ఓటు పౌరులకు రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కు

- కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

నవతెలంగాణ-సూర్యాపేట కలెక్టరేట్



ఓటు హక్కు అనేది పౌరులకు రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కు అని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఘనంగా నిర్వహించిన 15 వ జాతీయ ఓటర్ల దినోత్సవం లో జిల్లా అదనపు కలెక్టర్ పి రాంబాబు తో కలిసి ఆయన మాట్లాడుతూ 18 ఏళ్ళు నిండిన ప్రతి ఒక్కరు ఓటు హక్కు పొందాలని, ఓటు ఉన్న ప్రతి ఒక్కరు ఎన్నికలలో ఓటు వేయటం బాధ్యతగా భావించి ప్రజా ప్రతినిధులను ఎన్నుకోవాలని అన్నారు.పార్లమెంట్ ద్వారా కేంద్ర జాబితాలో ఉన్న అంశాలపై చట్టాలు చేసేందుకు పార్లమెంట్ సభ్యులను ,శాసన సభ ద్వారా రాష్ట్ర జాబితాలో ఉన్న అంశాలపై చట్టాలు చేసుకునేందుకు రాష్ట్ర శాసన సభ్యులని ఎన్నుకుంటామని తెలిపారు. భారతదేశంలో 73వ రాజ్యాంగ సవరణ ద్వారా జిల్లా పరిషత్, మండల పరిషత్, గ్రామ పంచాయతీ అనే మూడు అంచెలా వ్యవస్థ ,అలాగే 74 వ రాజ్యాంగ సవరణ ద్వారా మున్సిపాల్టీ వ్యవస్థ ఏర్పాటు చేయటం జరిగిందని ప్రధానమంత్రి నుండి వార్డు మెంబర్ వరకు ఉన్న ప్రజా ప్రతినిధులను ఎన్నుకునేందుకు భారత రాజ్యాంగం 326 వ అధికరణ ద్వారా పౌరులకి ఓటు హక్కు కల్పించటం జరిగిందని, అంతకుముందు ప్రతి ఒక్కరిచే కలెక్టర్ ఎన్నికల ప్రతిజ్ఞ చదివించారు. తదుపరి కలెక్టర్ కొత్త ఓటర్ కార్డులు యువతకి అందజేశారు .అలాగే సీనియర్ సిటిజన్స్ ని, భవిత కాలేజీ ప్రిన్సిపల్ వెంకటరెడ్డి లను సన్మానించారు. బెస్ట్ ఈ ఆర్ ఓగా విధులు నిర్వహించిన హుజూర్‌నగర్ ఆర్ డి ఓ శ్రీనివాసులు, కోదాడ ఆర్డీఓ సూర్యనారాయణ, సూర్యాపేట ఆర్డీఓ వేణుమాధవ్ లకి, ఎలక్షన్ సూపరింటెండెంట్ శ్రీనివాస్ రాజ్ , ఎ ఈ ఆర్ ఓ లుగా విధులు నిర్వహించిన సూర్యాపేట తహసీల్దార్ శ్యామ్ సుందర్ రెడ్డి, హుజూర్‌ణగర్ తహసీల్దార్ నాగర్జున రెడ్డి, ఎలక్షన్ డి టిలు కోదాడ డిటి సుధారాణి, హుజూర్నగర్ డిటి కమలాకర్, తుంగతుర్తి డిటి కంట్లమయ్య లకు, బెస్ట్ బి యల్ ఓ గా సూర్యాపేట 109 పోలింగ్ కేంద్రం బి యల్ ఓ బంగారు పద్మ కి కలెక్టర్ మెమెంటో అందజేశారు. ఎలక్షన్ ఆపరేటర్ లుగా విధులు నిర్వహించిన 11 మందికి,20 మంది బి యల్ ఓ లకు కలెక్టర్ సర్టిఫికెట్ లు అందజేశారు.ఈ కార్యక్రమం లో ఆర్డీఓ లు శ్రీనివాస్ లు, సూర్యనారాయణ, వేణుమాధవ్,ఎలక్షన్ సూపరిటీడెంట్ శ్రీనివాసరాజు, డి టి వేణు,తహసీల్దార్ లు, నాయబ్ తహసీల్దార్ లు,ఎలక్షన్ ఆపరేటర్లు, బి యల్ ఓ లు, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, సీనియర్ సిటిజెన్స్,భవిత కాలేజీ విద్యార్థులు,అధికారులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అర్హులకు సంక్షేమపథకాలు అందిస్తాం

- ఎమ్మెల్యే నలమాదపద్మావతిరెడ్డి

నవతెలంగాణ-మునగాల



అర్హులైన ప్రతి పేదవానికి సంక్షేమపథకాలు అందిస్తామని ఎమ్మెల్యే నలమాద పద్మావతిరెడ్డి అన్నారు. శనివారం ఆమె ఒక ప్రయివేట్ కార్యక్రమంలో పాల్గొన్న అనంతరం మాట్లాడారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా, రేషన్ కార్డులను అర్హులైన వారందరికి ఇవ్వాలని సూచించారు. మండలంలో లబ్ధిదారుల ఎంపికలో అవకతవకలు జరిగాయని సామాజిక కార్యకర్త గంధం సైదులు ఎమ్మెల్యే దృష్టికి తేగా ఆమె స్పందించారు. ముఖ్యంగా ఇందిరమ్మ ఆత్మీయ భరోసాలో వ్యవసాయ కూలీలకు అన్యాయం జరిగిందని తెలిపారు. 2023-24 ఏడాదిలో 559 మంది 20 రోజులకు పైబడి పనిచేశారని గుర్తుచేశారు. అధికా రులు లిస్టులో చూపించి వారి పేర్లలో కేవలం 330 మందికి మాత్రమే ఈ పథకం మంజూరైన గ్రామసభలో చదివి వినిపించడంవిడ్డూరంగా వుందన్నారు. ఉపాధి పనిచేసిన ప్రతి కూలికి ఈ చట్టం కింద సహాయం అందిస్తా మని జాబితాలో రాని వారి లిస్టును తనకు అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు కొప్పుల జైపాల్‌రెడ్డి,మార్కెట్ క మిటీ డైరెక్టర్ కాసర్ల కోటేశ్వరరావు, ఉప్పుల జానకిరెడ్డి,కాలేసా మేల్, సతీష్‌రెడ్డి,సైదిరెడ్డి పాల్గొన్నారు.

పెద్దగట్టు దిష్టిపూజకు పటిష్ట బందోబస్త్

- డీఎస్పీ రవి

నవతెలంగాణ-చివ్వెంల



దురాజ్‌పల్లిలోని శ్రీ లింగమంతుల స్వామి పెద్దగట్టు ఆలయ ప్రాంగణాన్ని సూర్యాపేట డీఎస్పీ రవి శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆలయ పరిసరాలను రెవిన్యూ అధికారులు, పోలీసులతో కలిసి పరిశీలించారు. వచ్చే నెల 2న జరగనున్న దిష్టి పూజకు సంబంధించిన ఏర్పాట్లను పరిశీలించారు. దిష్టి పూజ సందర్భంగా పటిష్టమైన భద్రత ఏర్పాటు చేయాలని పోలీసులకు సూచించారు. జాతర సందర్భంగా పోలీసులు చేయాల్సిన ఏర్పాట్లపై చర్చించారు. ఈ కార్యక్రమంలో సూర్యాపేట రూరల్ సీఐ రాజశేఖర్, సూర్యాపేట టౌన్ సీఐ వీరరాఘవులు, తహసీల్దార్ కృష్ణయ్య సీఐ రఘువీర్ రెడ్డి, స్థానిక ఎస్సై మహేశ్వర్, డివిజన్ పరిధిలోని అన్ని మండలాల ఎస్సైలు పాల్గొన్నారు.

కోదాడ పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తా



కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతిరెడ్డి

నవతెలంగాణ-కోదాడటౌన్

కోదాడ పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి రాష్ట్రంలో ఆదర్శంగా నిలుపుతానని కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతిరెడ్డి అన్నారు. శనివారం కోదాడ మున్సిపల్ కార్యాలయంలో టీయూఎఫ్ఐడీసీ నిధులు ఆరు కోట్ల రూపాయలతో నూతన మున్సిపాలిటీ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేసి మాట్లాడారు.పట్టణ అభివృద్ధికి మరిన్ని నిధులు తీసుకువచ్చి తన శక్తివంచన లేకుండా కృషి చేస్తానని అండర్‌గ్రౌండ్ డ్రయినేజీ నిర్మాణంతో పాటు మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తానన్నారు.రాష్ట్రంలోనే ఒక మోడల్ పట్టణంగా తీర్చిదిద్ది ఆదర్శంగా నిలుపుతానన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి. చందర్‌రావు, మున్సిపల్ చైర్‌పర్సన్ సామినేని ప్రమీల, వైస్‌చైర్మెన్ కందుల. కోటేశ్వరరావు, జిల్లా గ్రంథాలయ చైర్మెన్ వంగవీటి రామారావు,టీపీసీసీ డెలిగేట్ చింతకుంట్ల లక్ష్మీనారాయణరెడ్డి, కమిషనర్. రమాదేవి, మున్సిపల్ కౌన్సిలర్లు అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

పెద్దగట్టు జాతరను రాష్ట్ర పండుగగా గుర్తించాలి

- శ్రీ కృష్ణ ట్రస్ట్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ రామ్మూర్తి యాదవ్

నవతెలంగాణ-సూర్యాపేట



దురాజ్ పల్లి పెద్దగట్టు లింగమంతుల స్వామి జాతరను రాష్ట్ర పండుగ గా గుర్తించాలని శ్రీ కృష్ణ ట్రస్ట్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ రామ్మూర్తి యాదవ్ ప్రభుత్వాన్ని కోరారు. శనివారం స్థానిక తన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ ప్రభుత్వం పెద్ద గట్టు జాతరకు 20 కోట్లు కేటాయించాలని కోరారు. లక్షల మంది భక్తులు వచ్చే జాతరను విస్మరించవద్దన్ని పేర్కొన్నారు. కుల మతాలకు అతీతంగా లింగమంతుల స్వామిని భక్తులు దర్శించుకుంటారని, ప్రభుత్వం గుర్తించి అధిక నిదులు కేటాయించాలనీ పేర్కొన్నారు. జాతర కు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొనాలని కోరారు.మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, రాంరెడ్డి దామోదర్ రెడ్డి, పటేల్ రమేష్ రెడ్డి వచ్చే విధముగా సహకరించాలని కోరారు.ఈ సమావేశంలో యాదవ సంఘం నాయకులు గొడ్డెటి సైదులు యాదవ్,సుంకర బోయిన శ్రీనివాస్ యాదవ్, మర్యాద సైదులు యాదవ్, వజ్జ వీరయ్య యాదవ్, వీరబోయిన లింగయ్య యాదవ్, సుంకర బోయిన వెంకన్న యాదవ్, కంచుగట్ల శ్రీనివాస్ యాదవ్, బడుగుల సైదులు యాదవ్, బోయిని సైదులు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు భద్రతా చట్టాలపై అవగాహన



నవతెలంగాణ-కోదాడటౌన్

జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాల సందర్భంగా మండలపరిధిలోని నల్లబండగూడెం వద్ద గల అంతర్రాష్ట్ర రవాణా చెక్‌పోస్ట్ వారి ఆధ్వర్యంలో బాలాజీనగర్‌లో గల గిరిజన ఆశ్రమ బాలికల పాఠశాలలో శనివారం ట్రాఫిక్ నిబంధనలు భద్రతా నియమాలపై అవగాహనా కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా రవాణా శాఖ అధికారి సురేష్ రోడ్డు ప్రమాదాలు ,నివారణ, రోడ్డు భద్రత పాటించవలసిన నియమాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు.మద్యపానం సేవించి వాహనం నడపడం, హెల్మెట్ లేకుండా వాహనం నడపడం, డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనం నడపడం, మైనర్లకు వాహనాలు ఇవ్వడం చట్టరీత్యా నేరమన్నారు.ఈ నేరాలకు మూడు నెలల జైలుశిక్ష, జరిమానా విధిస్తామన్నారు.అనంతరం విద్యార్థులకు వ్యాసరచన,ఉపన్యాసపోటీలు నిర్వహించారు.విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో మోటర్‌వెహికల్ ఇన్‌స్పెక్టర్ షేక్ రాజమహ్మద్, కే.శ్రీనివాస్, షేక్ జిలాని, అసిస్టెంట్ మోటర్ వెహికల్ ఇన్‌స్పెక్టర సతీష్‌కుమార్, సంపత్‌గౌడ్, పాఠశాల నిర్వాహకులు నాగజ్యోతి, ఉపాధ్యాయులు, సిబ్బంది, కానిస్టేబుల్స్ జానకిరామ్, ఉప్పయ్య, సిబ్బంది నాగేశ్వర్‌రావు, కొండల్, కోటి, నాగరాజు పాల్గొన్నారు.

76వ గణతంత్ర దినోత్సవ వేడుకలకు
చివ్వెంల ఎంపీడీవోకు ఆహ్వానం

నవతెలంగాణ-చివ్వెంల



ఢిల్లీలో నేడు జరిగే గణతంత్ర దినోత్సవ వేడుకలను వీక్షించేందుకు సూర్యాపేట జిల్లా చివ్వెంల మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా పనిచేస్తున్న చక్రాల సంతోష్ కుమార్ కు శనివారం ఆహ్వానం అందింది.జనగామ జిల్లా కేంద్రంలోని వీవర్స్ కాలనీకి చెందిన సంతోష్‌కుమార్ గతంలో వరంగల్ జిల్లా పర్వతగిరి మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా 2018 నుండి 2023 వరకు పనిచేశారు. ఆ సమయంలో భూగర్భ జలాలను పెంపొందించేందుకు వర్షపు నీటిని నిల్వ చేసేందుకు వినూత్న కార్యక్రమానికి స్వీకారం చుట్టారు. 2022లో ఉపాధి హామీ పథకం కింద అమృత్ సరోవర్ స్కీం ను పర్వతగిరి మండలం మంక్య తండా గ్రామపంచాయతీ పరిధి గుట్ట ప్రాంతాన్ని ఎంపిక చేశారు. ఈ ప్రాంతంలో గుట్టల సమీపంలో పదివేల క్యూబిక్ మీటర్ల పరిధిలో నీటి గుంటల ఏర్పాటు పనులు ప్రారంభించి పర్యవేక్షించారు. సుమారు 4171 మంది కూలీలు 5 లక్షల 84 వేల రూపాయల ఖర్చుతో 2023 మే నెలలో పూర్తి చేశారు. ఈ అమృత్ సరోవర్ స్కీం ద్వారా గుట్ట చుట్టూ 70 ఎకరాలకు పైగా భూగర్భ జలాలు పెరిగాయి. దేశంలోనే మొట్టమొదటి అమృత్ సరోవర్ పూర్తి చేసిన పథకంగా వరంగల్ జిల్లా పర్వతగిరి మండలానికి దక్కింది. గతంలో 2023 ఢిల్లీలో జరిగిన మన్ కి బాత్ కార్యక్రమం 100వ ఎపిసోడ్ లో ఎంపీడీవో చక్రాల సంతోష్ కుమార్ పాల్గొన్నారు. అక్కడ మన్ కీ బాత్ స్క్రీన్ పై మంక్య తండా అమృత్ సరోవర్ ప్రోగ్రాం సంబంధించిన ఫోటో వీడియోలు ప్రదర్శించడంతోపాటు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఈ పథకంపై ప్రత్యేకంగా ప్రస్తావించారు. చక్రాల సంతోష్ కుమార్ 2018 కంటే ముందే ఉపాధ్యాయ వృత్తిలో కొనసాగారు. ఉపాధ్యాయ వృత్తిలో ఉండగానే గ్రూప్ వన్‌లో ఎంపీడీవోగా ఎంపికై వరంగల్ జిల్లాలో పనిచేశారు. ప్రస్తుతం సూర్యాపేట జిల్లా కేంద్రానికి సమీపంలోని చివ్వెంల మండలంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా పనిచేస్తున్నారు. ఈ సందర్భంగా దేశంలోనే మొట్టమొదటి అమృత్ సరోవర్ పథకాన్ని పూర్తి చేసినందుకుగాను నేడు ఢిల్లీలో జరిగే గణతంత్ర దినోత్సవ వేడుకలను వీక్షించేందుకు కేంద్రం నుంచి ఆహ్వానం అందినట్లు ఎంపీడీవో పేర్కొన్నారు. గతంలో తెలంగాణ రాష్ట్ర గవర్నర్ తమిళ్ సై సౌందర్ రాజన్ హైదరాబాద్ కు పిలిపించి సన్మానించారు. ఈ సందర్భంగా గణతంత్ర దినోత్సవ వేడుకలను వీక్షించేందుకు జిల్లా తరపున ఆహ్వానం అందుకున్న ఎంపీడీవోని పలువురు ఉన్నతాధికారులు, ఉద్యోగులు సిబ్బంది అభినందించారు.

పెరుగుతున్న హింస..తగ్గుతున్న ప్రేమ, దయాగుణం

నవతెలంగాణ-హుజూర్‌నగర్



ప్రపంచవ్యాప్తంగా మానవులలో హింస పెరిగి పోతుందని, క్రమశిక్షణ, ప్రేమ, దయాగుణం, పరోపకారం, తల్లిదండ్రుల పట్ల, కుటుంబసభ్యుల పట్ల బాధ్యత తగ్గిపోతున్నాయని ఆలిండియా ముస్లిం పర్సనల్ లా బోర్డు మెంబర్ మొహర్బా ఫౌండేషన్ జాతీయ వ్యవస్థాపక అధ్యక్షుడు మౌలానా గయాసుద్దీన్ రష్ది అన్నారు.శనివారం ఉస్మానియా మజీద్‌లో నిర్వహించిన ముస్లిం మైనారిటీల సమావేశంలో ఆయన ప్రసంగించారు. ప్రేమ, అనురాగాలు తగ్గటం వల్ల కుటుంబవ్యవస్థ చిన్నా భిన్నమవుతుందన్నారు. రాబోయే తరాలకు మానవ విలువలు, రక్త సంబంధాలు తెలియకుండా పోయే ప్రమాద ముందన్నారు. కేవలం డబ్బు మీద వ్యామోహంతో మాత్రమే ఆసక్తి ఉండి మనీ సంబంధాలు మాత్రమే కలిగి సుఖశాంతులకు, ఆత్మీయులకు, స్నేహితులకు, కుటుంబ సభ్యులకు దూరమవుతున్నారని తెలిపారు. చాలామంది ముస్లిం యువకులకు, మహిళలకు ఇస్లాం, ఖురాన్ బోధనల జీవిత సారాంశం గురించి పూర్తిగా తెలియకపోవడం, అవగాహన లేకపోవడం వలన వారు సన్మార్గంలో పోలేకపోతున్నారన్నారు. ఖురాన్ సూక్తులను,మహమ్మద్ ప్రవక్త సల్లాల హూ సల్లం హదీసుల ద్వారా మానవుని పుట్టుక నుంచి చనిపోయేంతవరకు ఎలా జీవించాలో సమాజంలో ఎలా నడుచుకోవాలో వివరించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మౌలానాసయ్యద్ రిజ్వాన్, మౌలానా, అబ్దుల్ రహీం, మౌలానా మక్షిత్ ,మౌలానా అబ్దుల్ రెహమాన్, ఉస్మానియా మజీద్ కమిటీ మాజీ అధ్యక్షులు, జిల్లా వక్ఫ్‌బోర్డ్ మాజీ డైరెక్టర్ ఎస్కే సైదా, ఖాదర్ సాబ్,జాన్ సైదా ,అబ్బాస్ అలీ, సిరాజ్, జావిద్, అబ్దుల్‌రహీం, ఎండి బాబా, సలావుద్దీన్, తారుఆయాజ్, నాగోల్ మేరా, ఖాజా జానిమియా, మండల పరిధిలోని హఫీజులు, హిమాములు, మజీద్ కమిటీ బాధ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ అధ్యక్షులకు సన్మానం

నవతెలంగాణ-తిరుమలగిరి



లయన్స్ ఇంటర్నేషనల్ డిస్టిక్ 320ఎఫ్ 2024-2025 డిస్టిక్ లెవెల్ హానరింగ్ ఆఫ్ పాస్ట్ ప్రెసిడెంట్స్‌కు సన్మాన కార్యక్రమం శనివారం వరంగల్ జిల్లా ఘనపూర్‌లో నిర్వహించారు. ఈ కార్యక్రమం డిస్టిక్ గవర్నర్ కుందూరు వెంకట్ రెడ్డి, మచ్చ రాజిరెడ్డి, లయన్ సుధాకర్ రెడ్డి, కన్నా పరశురాములు ఫాస్ట్ గవర్నర్ లయన్ హరి కిషన్‌రెడ్డిల ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది.ఈ మేరకు తిరుమలగిరి మండలం లయన్స్ క్లబ్ కు ఉత్తమంగా సేవలు అందించిన అధ్యక్షులను ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో లయన్ సంకేపల్లి నరోత్తం రెడ్డి, ఇమ్మడి వెంకటేశ్వర్లు, లయన్ జలగం రామచంద్రన్ గౌడ్, లయన్ మందడి పద్మారెడ్డి, లయన్ అధ్యక్షులు సోమేష్‌లను సన్మానించడం జరిగినది. ఈ సందర్భంగా మాజీ అధ్యక్షులు లయన్ రామచంద్రయ్యగౌడ్ మాట్లాడుతూ తిరుమలగిరి మండల ప్రజాప్రతినిధులకు, అధికారులకు, పాత్రికేయులకు, మండల ప్రజలందరికీ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

ఘనంగా స్వపరి పాలన దినోత్సవం

నవతెలంగాణ-సూర్యాపేట



జిల్లా కేంద్రంలోని బేబీమూన్ పాఠశాలలో శనివారం విద్యార్థులు స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఒకరోజు రాజకీయ, అధికారుల, ఉపాధ్యాయుల బాధ్యతలను చక్కగా నిర్వహించి అనుభవాలను పంచుకున్నారు. విద్యాశాఖ మంత్రిగా ఈశ్వర జ్యోతి, జడ్పీ చైర్ పర్సన్ గా ప్రాద్య, కలెక్టర్ గా శ్రీవల్లి , అదనపు కలెక్టర్ గా యాస్మిన్, డీఈఓ గా జస్వంత్,ఎమ్మెల్యేగా వంశీ, మున్సిపల్ చైర్ పర్సన్ గా మేఘన, ఎంఈఓ గా పూజ, కరస్పాండెంట్ గా సాయి గణేష్, ప్రిన్సిపాల్ గా సౌమ్య శ్రీ వ్యవహరించారు. అనంతరం జరిగిన సమావేశంలో ప్రతిభగల వారికి కరస్పాండెంట్ చిలుముల శ్రీనివాస్ రెడ్డి ,ప్రిన్సిపాల్ విజయలక్ష్మిల చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయిని ,ఉపాధ్యాయులు తల్లిదండ్రులు , విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

పాస్టర్స్ ఫెలోషిప్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా దానియేలు

నవతెలంగాణ-తిరుమలగిరి

సూర్యాపేట జిల్లా పాస్టర్స్ ఫెలోషిప్ నూతన కమిటీని శనివారం సూర్యాపేటలో మన్నా చర్చి నందు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ మేరకు తుంగతుర్తి నియోజకవర్గం నుండి జిల్లాప్రధాన కార్యదర్శిగా తిరుమలగిరి మండల కేంద్రానికి చెందిన విపి దానియేలు, జిల్లా ఉపాధ్యక్షులుగా మందుల బాబురావు, స్వామి దాసు, సహాయ కార్యదర్శిగా టి. సీమోను ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శిగా ఎన్నుకోబడిన వీపీ డానియల్ మాట్లాడుతూ, జిల్లాలో ఉన్నటువంటి క్రైస్తవుల సంక్షేమము కొరకు, సేవకుల అభివృద్ధి కొరకు పని చేస్తానని అన్నారు. అనంతరం జిల్లాలోని ప్రజలందరి నిమిత్తము ప్రార్ధనలు చేసి, కార్యక్రమం ముగించడం జరిగినది.

ఘనంగా జాతీయ ఓటర్ దినోత్సవం

నవతెలంగాణ-తిరుమలగిరి

జాతీయ ఓటర్ దినోత్సవ సందర్భంగా తహసీల్దార్ హరిప్రసాద్ ఆధ్వర్యంలో శనివారం మండలంలోని జిల్లా పరిషత్ హై స్కూల్ విద్యార్థులు ఓటు ప్రాధాన్యం తెలియజేసేందుకు, పౌరుల బాధ్యతను వారి భవిష్యత్తు ఉన్నతికి తోడ్పడే ఓటు విలువ తెలిసేలా పాఠశాల నుండి మున్సిపాలిటీ వరకు ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల తాహసీల్దార్ బి హరిప్రసాద్, నాయబ్ తహసీల్దార్ జాన్ మహమ్మద్ ఎంఈఓ శాంతయ్య, జిల్లా పరిషత్ ప్రధానోపాధ్యాయులు దామెర శ్రీనివాస్, ఆర్.ఐ లు,బి.ఎల్.ఓ లు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
యాదాద్రి భువనగిరి
ఆదివారం | జనవరి 26, 2025 | www.navatelangana.com

నూతి అండాలుకు నివాళి

నవతెలంగాణ-వలిగొండ రూరల్

మండలంలోని గోకారంకు చెందిన మాజీ ఎంపీపీ నూతి రమేష్ మాతృ మూర్తి నూతి అండాలు ఇటీవల అనారోగ్యానికి గురై శనివారం మృతి చెందడంతో ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి పాల్గొని మృతదేహంపై పూలమాలలేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో భీమానాయక్, పాశం సత్తిరెడ్డి,




గూడూరుశివశాంత్‌రెడ్డి, తుమ్మల యుగంధర్‌రెడ్డి, బాతరాజు బాల్ నర్సింహా, బోళ్ల శ్రీనివాస్, కంకల కిష్టయ్య, గుండుదానయ్య, గరిసె రవి, పలుసం సతీష్, బత్తిని సహదేవ,బద్దం సంజీవరెడ్డి, ఉలిపే మల్లేశం, ఉద్దగిరి భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

బోరు మోటార్ అందజేత

నవతెలంగాణ-యాదగిరిగుట్ట రూరల్

యాదగిరిగుట్ట మండలం మాసాయిపేట ప్రభుత్వ పాఠశాల, ప్రభుత్వ పాఠశాలలో నీటి సమస్య తీర్చడానికి మాజీ సర్పంచ్ బుడిగే గౌతమి నర్సింగరావు సుమారు 22 వేల రూపాయల సొంత నిధులతో బోరు మోటారు అందజేశారు. ఈ కార్యక్ర మంలో ప్రధానోపాధ్యా యులు మల్లికార్జున్, బుడిగే నర్సింగరావు, కనకయ్య తదితరులు పాల్గొన్నారు.



గురుకులంలో ఐదో వ తరగతి ప్రవేశాలకు దరఖాస్తు చేసుకోవాలి

నవతెలంగాణ-అడ్డగూడూరు

తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో 5వ తరగతి ప్రవేశానికి నిర్వహించే పరీక్షకు విద్యార్థులు దరఖాస్తూ చేసుకోవాలని అడ్డగూడూరు తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ విజీనాచౌదరి శనివారం ప్రకటనలో తెలిపారు. నాలుగోవ తరగతి చదువుతున్న ఎస్సీ, ఎస్టీ ,బీసీ , మైనార్టీ పేద విద్యార్థులు ఆన్‌లైన్‌లో రూ.100 చెల్లించి దరఖాస్తు చేసుకోవాలన్నారు. దరఖాస్తు చివరి తేదీ: ఫిబ్రవరి 1న, అదే నెల 23న ప్రవేశ పరీక్ష ఉంటుందని తెలిపారు.

సీఎం చిత్రపటానికి పాలాభిషేకం

నవతెలంగాణ-రామన్నపేట



దావోస్ పర్యటనలో భాగంగా తెలంగాణ రాష్ట్రానికి 1,78,950 కోట్ల పెట్టుబడులు తీసుకొచ్చిన సీఎం ఎనుముల రేవంత్ రెడ్డి, జిల్లా మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, నకిరేకల్ నియోజకవర్గ శాసనసభ్యులు వేముల వీరేశం ఉన్న చిత్రపటానికి యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు బట్టే సంతోష్‌కుమార్ ఆధ్వర్యంలో మండలకేంద్రంలోని సుభాష్ సెంటర్‌లో పాలాభిషేకం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు మొహమ్మద్ జమీరుద్దీన్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు జినుకల ప్రభాకర్, మొహమ్మద్ నాసర్, జెల్లా వెంకటేశం, మొహమ్మద్ అక్రమ్, మోటేరమేష్, కోట సుధాకర్, గురుకుశివ, కందుల శివ, ఎండి అజార్ తదితరులు పాల్గొన్నారు.

క్రీడలు మానసిక, శారీరక ఉల్లాసం

నవతెలంగాణ-రామన్నపేట

క్రీడలు మానసిక ఉల్లాసాన్ని, శారీరక ధృఢత్వానికి దోహదడతాయని స్థానిక ఎస్సై పి.మల్లయ్య అన్నారు. మండలంలోని తుమ్మలగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గణతంత్ర దినోత్సవం సందర్భంగా శనివారం పూస బాలకిషన్, పూర్వ విద్యార్థులు ఏర్పాటు చేసిన వాలీబాల్ టోర్నమెంట్ ను ఎస్సై ప్రారంభించి మాట్లాడారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ పూస బాలమణి నర్సింహ, కాంగ్రెస్ జిల్లా నాయకులు పూస బాలకిషన్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ పెద్దగోని వెంకటేశం, మల్లం ఆగయ్య, పబ్బు రమేష్, మల్లం మల్లయ్య, రుద్రాల విక్కి, కంబాలపల్లి నరేష్, పబ్బు మచ్చిందర్, కేస సాయి, కేస సందీప్ పాల్గొన్నారు.

గుండాల ప్రసాద్‌కు వ్యాస కళాక్షేత్రం ఆత్మీయ పురస్కారం

నవతెలంగాణ-రామన్నపేట

శివాని ఆర్ట్స్ వ్యాస కళాక్షేత్రం ఆధ్వర్యంలో కంబాల శివలీల ఫౌండషన్ సహకారంతో



రామన్నపేట మండలంలోని దుబ్బాక గ్రామానికి చెందిన యువకవి గుండాల ప్రసాద్ సాహితీ రంగంలో చేస్తున్న కృషికి గాను ఆత్మీయ పురస్కారం వరించిందని, ఆత్మీయ పురస్కారం ప్రసాద్ అందుకోవడం అభినందనీయమని తెలంగాణ ప్రజా సంస్కృతిక కేంద్రం జిల్లా కన్వీనర్ బొడ్డుపల్లి వెంకటేశం అన్నారు. ఈ పురస్కారం ఈనెల 27న హైదరాబాద్ లోని త్యాగరాయ గానసభలో అందుకోనున్నారని తెలిపారు. యువతను సాహిత్యం వైపు మళ్లించడంలో ప్రసాద్ చేసిన కృషి స్ఫూర్తిదాయకమన్నారు.ఆయన్ను గుర్తించి పురస్కారం ప్రకటించినందుకు వ్యాస కళాక్షేత్రం వ్యవస్థాపకులు బాపనపల్లి పరమేశ్వర్, పెర్మల వేదవ్యాస వెంకటేశ్‌కు ఆయన ధన్యవాదాలు తెలిపారు.

బూర్గు నారాయణగౌడ్ కుటుంబానికి ఆర్థికసాయం అందజేత

నవతెలంగాణ-మోటకొండూరు

కౌండిన్య అసోసియేషన్ ఆఫ్ నార్త్ ఆమెరికా వారి ఆధ్వర్యంలో బూర్గు నారాయణగౌడ్ కుటుంబానికి రూ.20వేలను అందించిన KANA ప్రతినిధులకు కేజీకేఎస్ జిల్లా కమిటీ పక్షాన ధన్యవాదాలు తెలిపారు. మండలంలోని, నాంచారిపేట గ్రామానికి చెందిన బూర్గు నారాయణ గౌడ్ గీత కార్మికుడు అనారోగ్యంతో మరణించారు, పేద కుటుంబానికి చెందిన గీత కార్మికుడి సంబంధించిన వివరాలను కేజీకేఎస్ యాదాద్రి భువనగిరి ప్రధాన కార్యదర్శి బొలగాని జయరాములు ద్వారా తెలుసుకున్న కౌండిన్య అసోసియేషన్ ఆఫ్ నార్త్ అమెరికా ట్రస్టు సభ్యులు, వెంటనే వారి కుటుంబానికి మంజూరు చేసిన రూ.20 వేల ఆర్థికసాయాన్ని KANA స్థానిక ప్రతినిధి నాతి గణేష్, KGKS జిల్లా ప్రధాన కార్యదర్శి బొలగాని జయరాములు చేతుల మీదుగా బాధితుడు కుటుంబానికి అందజేశారు. ఈకార్యక్రమంలో కేజీకేఎస్ జనగామ జిల్లా నాయకులు బస్వగాని మహేందర్, నాంచారిపేట సొసైటీ అధ్యక్షులు కల్లూరి సత్యనారాయణ, ఉపాధ్యక్షులు గణగాని నాగరాజు, శిగ అంజయ్య పోతగాని సత్య నారాయణ, భాస్కర్‌గౌడ్, వెంకట్రావు, యాదయ్య, శ్రీనివాస్, సాయిలు, సతీష్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

జెడ్పీహెచ్ఎస్ పాఠశాలకు కార్పెట్ల బహూకరణ

నవతెలంగాణ-మోత్కూర్

మోత్కూరు మున్సిపల్‌కేంద్రంలోని బుజిలాపురం గ్రామానికి చెందిన సుశ్రుత గ్రామీణ వైద్యుల సంఘం జిల్లా ఈసీ మెంబర్, ఆర్ఎంపీ వైద్యుడు,బీఆర్ఎస్ జిల్లా నాయకుడు డాక్టర్ కోక భిక్షం మోత్కూర్ మున్సిపల్‌కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు రూ.10వేల విలువగల పది కార్పెట్లు పాఠశాలకు శనివారం బహూకరించారు. 2024 ఆగస్టు 15ను పురస్కరించుకొని కోకభిక్షం విద్యార్థులు భోజనం చేయడానికి రూ.5000 విలువగల 140 ప్లేట్లు బహూకరించారు.పంద్రాగస్టు, జనవరి 26 తదితర సభలు జరిగేటప్పుడు విద్యార్థులు కింద కూర్చోవడాన్ని గమనించిన బిక్షం విద్యార్థుల దుస్తులు మాసిపోకుండా ఉండడానికి ఈ కార్పెట్లను బహూకరించామన్నారు. ఇచ్చిన మాట ప్రకారం కార్పెట్లు అందజేసిన కోకభిక్షంకు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు తీపిరెడ్డి గోపాల్‌రెడ్డి, ఉపాధ్యాయ బృందం, పాఠశాల విద్యార్థులు కృతజ్ఞతలు తెలిపారు.

ఆలేరు పురపాలక సంఘం అభివృద్ధికి శక్తివంచన లేకుండా కృషి

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరు పురపాలక సంఘ అభివృద్ధికి తన వంతుగా సహాయ సహకారాలు అందిస్తూ, ఎమ్మెల్యేగా నిధులు కేటాయిస్తూ, శక్తి వంచన లేకుండా కృషి చేసినట్లు మాజీ ప్రభుత్వ విప్ గొంగిడి సునీత



మహేందర్‌రెడ్డి అన్నారు. ఆలేరు పట్టణంలో శనివారం పురపాలక సంఘం పాలకవర్గ సభ్యుల వీడుకోలు సమావేశం మున్సిపల్ చైర్మెన్ వస్పరి శంకరయ్య అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా సమావేశాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ ప్రాంత అభివృద్ధికి ప్రజల చేత ఎన్నికైన ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. పట్టణ అభివృద్ధి జరిగినప్పుడే వేలు తిరిగి ఎన్నికల్లో నాయకులను గెలిపించుకుంటారని సూచించారు. మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య మాట్లాడుతూ ప్రజల చేత ఎన్నికైన తనకు ఎన్నో సమస్యలు వెంటాడా యన్నారు.ఐదు సంవత్సరాలు మే పూర్తి చేసుకున్నామాని అభివృద్ధికి సహకరించిన మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత, డిసిసిబి మాజీ చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి, పురపాలక సంఘ అధికారులకు వార్డు కౌన్సిలర్లకు ,కౌన్సిల్ సభ్యులకు, సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు.పురపాలక సంఘ అధికారులు, సిబ్బంది కలిసి వైస్‌చైర్మెన్‌కు, కౌన్సిలర్లకు, కో ఆప్షన్ సభ్యులకు ఘనంగా శాలువా,పూలమాలలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్‌చైర్మెన్ మొరిగాడి మాధవి వెంకటేష్, పూర్వపు కమిషనర్ వెంకటేశ్వర్లు, చక్రపాణి, మేనేజర్ శారద, జగన్ పాల్గొన్నారు.

దళితులకు ఇచ్చిన వాగ్దానాలన్నింటిన్ని అమలు చేయాలి

- **కేవీపీఎస్ రాష్ట్ర మాజీ అధ్యక్షులు కొండమడుగు నర్సింహ**

నవతెలంగాణ-భువనగిరి

కాంగ్రెస్ ప్రభుత్వం గతేడాది రాష్ట్రంలో అధికారంలోకి రావడానికి డాక్టర్ బిఆర్. అంబేద్కర్ అభయహస్తం పేరుతో ప్రతి దళిత కుటుంబానికి 12 లక్షల రూపాయలతో పాటు, ఇండ్లు, ఇండ్లస్థలాలు, ప్రభుత్వ భూముల పంపిణీ, దళిత వాడల అభివృద్ధికి ప్రత్యేక నిధులు లాంటి అనేక హామీలు ఇచ్చి అధికారం చేపట్టి సంవత్సరం గడుస్తున్నా ఏ ఒక్క హామీని అమలు చేయలేదని, ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం రాష్ట్ర మాజీ అధ్యక్షులు కొండమడుగు నర్సింహ్మ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం స్థానిక ఆ సంఘం జిల్లా కార్యాలయంలో జిల్లా కమిటీ సమావేశం జిల్లా అధ్యక్షులు దుబ్బ లింగం



అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారం చేపట్టి సంవత్సరం గడుస్తున్నా ఎస్సీ సంక్షేమం కోసం ఉన్న ఎస్సీ కార్పొరేషన్కు ఒక్క రూపాయి విడుదల చేయకపోవడం దారుణమని తెలిపారు. రాష్ట్రంలో నూటికి 18శాతానికి పైగా దళితులు ఉంటే వారి సంక్షేమం గురించి పట్టించుకోవడంలేదని ఆవేదన వెలిబుచ్చారు. నేటికీ దళితులు విద్య, వైద్యం, ఉపాధికి, దళితవాడల అభివృద్ధికి ఆమడదూరంలో ఉన్నారని తెలిపారు. పాలకులు మారుతున్నారు తప్ప దళితుల బతుకుల్లో మార్పులు మాత్రం రావడంలేదని తెలిపారు.ఈ సమావేశంలో జిల్లా మాజీ కార్యదర్శి సిరుపంగి స్వామి, కార్యదర్శి అన్నంపట్ల కృష్ణ, జిల్లా ఉపాధ్యక్షులు గ్యార అశోక్, అబ్దుల్లాపురం వెంకటేష్, వడ్డేపల్లి యాదగిరి, జిల్లా సహాయ కార్యదర్శి పాపగళ్ల లింగస్వామి, జిల్లా కమిటీ సభ్యులు మంద కిరణ్, కొంపెల్లి గంగయ్య, ఎటెల్లి నర్సింహ, కొంపెల్లి అనిల్, పోలపాక గణేష్, వెంకటేశం పాల్గొన్నారు.

యూజీసీ ప్రతిపాదనను వెనక్కి తీసుకోవాలి

- **ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎల్.మూర్తి**

నవతెలంగాణ-భువనగిరి

కేంద్ర ప్రభుత్వం యూనివర్సిటీలను తొక్కడడానికి యు జి సి ప్రతిపాదనను తీరలేపిందని, యూజీసీ ప్రతిపాదన వెనక్కి తీసుకోవాలని,అదేవిధంగా ఎస్ఎఫ్ఐ యాదాద్రి భువనగిరి జిల్లా 5వ మహాసభలను జయప్రదం చేయాలని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎల్ .మూర్తి కోరారు. శనివారం భువనగిరి జిల్లాకేంద్రంలోని సుందరయ్య భవనంలో జిల్లా ఆఫీస్ బేరర్స్ సమావేశం జిల్లా అధ్యక్షులు చింతల శివ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం యూనివర్సిటీలను తుంగలో తొక్కడడానికి యూని వర్సిటీలో యూజీసీ ప్రతిపాదనను తెరలేపిందన్నారు. ఈ ప్రతిపాదన వల్ల రాష్ట్ర యూనివర్సిటీల పూర్తి అధికారం కేంద్ర ప్రభుత్వం చేతిలో



వెళుతుందని రాష్ట్ర ప్రభుత్వాల యొక్క హక్కులను కాలయాపన చెందుతుందన్నారు. ఈ ప్రతిపాదనను వెనక్కి తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ తీవ్రంగా వ్యతిరేకిస్తు ఒదన్నారు. యూనివర్సిటీ యొక్క పూర్తి అధికారం కేంద్రం చేతుల్లోకి వెళ్తుందన్నారు.దేశంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం విద్యారంగంలో మతోన్మాదభావాలు చూపిస్తూ దేశ విశ్వవిద్యాలయంలో అభ్యుదయ భావజాలంపై దాడులను పెంచుతుందన్నారు.శాస్త్రీయవిధానాన్ని వక్రీకరిస్తూ విద్యార్థులకు పూకటి పురాణాలు వల్లించి వారి మెదడులను ముద్దువరిచే విధంగా అవలంబిస్తుందన్నారు.పెండింగ్‌లో ఉన్న రూ.8300 కోట్ల స్కాలర్‌షిప్‌లు, ఫీజురీయాంబర్స్‌మెంట్‌ను విడుదల చేయకుండా కాలయాపన చేస్తుందన్నారు. రాష్ట్రంలో విద్యా మంది విద్యాశాఖ మంత్రి లేక విద్యారంగం గాడి తప్పిందన్నారు. స్వాతంత్ర్యం, ప్రజాస్వామ్యం, సోషలిజంం లక్ష్యాలు కలిగిన ఎస్ఎఫ్ఐ విద్యార్థుల పక్షాన రాజీలేని పోరాటాలు నిర్వహిస్తుందన్నారు., 1970లో ఏర్పడిన ఎస్ఎఫ్ఐ ఇప్పటికీ 55 సంవత్సరాలు పూర్తి చేసుకొని, విద్యార్థుల సమస్యలపై పోరాడుతున్న ఎస్ఎఫ్ఐ అగ్రగామి సంఘంగా ఉందన్నారు.ఈ తరుణంలో ఎస్ఎఫ్ఐ యాదాద్రి భువనగిరి జిల్లా 5వ మహాసభలు ఈనెల జనవరి 31, ఫిబ్రవరి 1 తేదీలలో పోచంపల్లి పట్టణంలో జరిగే ఐదవ జిల్లా మహాసభలను నిర్వహిస్తున్నామని, మహాసభలను జయప్రదం చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మాజీ రాష్ట్ర అధ్యక్షులు కల్లూరి మల్లేశం ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి లావుడియా రాజు, రాష్ట్ర కమిటీ సభ్యురాలు కుక్కుట్ల శివాని, జిల్లా ఉపాధ్యక్షులు వేముల నాగరాజు, జిల్లా సహాయ కార్యదర్శి ఈర్ల రాహుల్ పాల్గొన్నారు.

శ్రీ మత్స్యగిరి లక్ష్మి నర్సింహస్వామి ఆలయంలో సంతోష్‌కుమార్ పాండే ప్రత్యేక పూజలు

నవతెలంగాణ-వలిగొండ రూరల్

మండలంలోని వెంకటాపురంలో గల శ్రీ మత్స్యగిరి లక్ష్మీనరసింహ స్వామీ ఆలయంలో శనివారం కేంద్ర ప్రభుత్వ అదనపు డైరెక్టర్ సంతోష్‌కుమార్ పాండే పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముందుగా ఆయనకు ఆలయ వేద పండితులు పూర్ణకుంభంతో స్వాగతం పలికి గర్భ ఆలయంలో స్వామివారికి అభిషేకం, ప్రత్యేకపూజలు నిర్వహించారు.



అనంతరం కల్యాణంలో పాల్గొన్నారు. ఆలయఅధికారులు వేదపండితులు వారికి ఆశీర్వాదం చేసి, ప్రసాదాలు, స్వామివారి మెమొంటో అందజేశారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీనివాస్ రెడ్డి, ఆలయ కమిటీ చైర్మెన్ కొమ్మారెడ్డి నరేష్‌రెడ్డి, ఆలయ కార్యనిర్వాహణ అధికారి మోహనబాబు, ధర్మకర్తలు, వేదపండితులు, ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అర్హులైన వారందరికీ రేషన్‌కార్డులు ఇవ్వాలి

నవతెలంగాణ-ఆలేరుటౌన్

అర్హులైన వారందరికీ రేషన్ కార్డులు ప్రభుత్వం ఇవ్వాలని మాజీ ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్‌రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆలేరు మండల కేంద్రంలో శనివారం ప్రభుత్వ అతిథి గృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. ప్రజాసమస్యలు పరిష్కరించలేక, చేతగాని ప్రభుత్వంగా మారిందన్నారు. తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్, ప్రవేశపెట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలు పూర్తి చేయాలేని పరిస్థితుల్లో ఉన్నాదని ఎద్దేవా చేశారు. స్థానికసంస్థలలో ఎన్నికలు పెట్టడానికి ప్రభుత్వం జంకుతుందన్నారు. దమ్ముంటే ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలు పెట్టాలని సవాల్ విసిరారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమాల అమలు తీరుపై పొంతన లేకుండా మాట్లాడుతున్నారన్నారు. అభివృద్ధి సంక్షేమ పథకాలు ప్రభుత్వం నుండి పొందేందుకు , ప్రతి లబ్ధిదారునికి రేషన్ కార్డు ముఖ్యమని చెప్పారు. ఇందిరమ్మ ఇండ్లు రైతు భరోసా వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో మున్సిపల్ చైర్మెన్ వస్పరి శంకరయ్య, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు పుట్ట



మల్లేశం, మాజీ అధ్యక్షులు మొరిగాడి వెంకటేష్ , వర్కింగ్ ప్రెసిడెంట్ కుండే సంపత్, వార్డు కౌన్సిలర్ బేతి రాములు తదితరులు పాల్గొన్నారు.

అంజయ్య కుటుంబానికి కౌండిన్య నార్త్ అమెరికా చేయూత

నవతెలంగాణ-ఆత్మకూరు ఎం

మండల కేంద్రంలోని నిరుపేద గీత కార్మిక కుటుంబానికి చెందిన రాగిర్ అంజయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా,వారి కుటుంబసభ్యుల జీవన ఉపాధి కల్పించడం కోసం రూ.20వేల జనరల్, కిరాణం వస్తువులనుకౌండిన్యఅసోసియేషన్ ఆఫ్ నార్త్ అమెరికా వారు శనివారం అంజయ్య కుటుంబానికి అందజేసి చేయూతగా



నిలిచారు. ఈ సందర్భంగా అసోసియేషన్ ప్రతినిధి నాతి గణేష్ మాట్లాడుతూ అంజయ్య మృతి చెందడంతో వారి కుటుంబం ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బొలగాని జయరాములు గౌడ్ తెలియజేయడంతో వారి కుటుంబానికి సహాయాన్ని అందజేశామని, గీత కార్మికుల గ్రూప్ ఇన్సూరెన్స్ లకు, పేద గౌడ విద్యార్థుల విద్యాబోధనకు అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆర్థికసాయం అందజేస్తామని తెలియజేశారు.గౌడసంఘం ఆధ్వర్యంలో నాతి గణేష్,బొలగాని జయరాములును శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కలుగుత కార్మికసంఘం జిల్లా కార్యదర్శి చెరుకు మల్లేష్, మండల అధ్యక్షులు రంగ సత్యనారాయణ, గౌడసంఘం అధ్యక్షులు పంజాలనర్సయ్య, జిల్లా నాయకురాలు బీసు ధనలక్ష్మి,ఉపాధ్యక్షులు నాతిరాజు, కార్యదర్శి కోశాధికారి రంగ స్వామి, డైరెక్టర్లు నాతి బాలరాజు, బూడిది రాజు, రాగతి స్వామి, ఎస్వీఎం పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ ఐలయ్య, ఉపాధ్యాయులు యాసిన్, సుధాకర్, లలిత, మహేశ్వరి, సంతోష పాల్గొన్నారు.

పోరాడితేనే సమస్యలు పరిష్కారం

నవతెలంగాణ-రామన్నపేట

తమ సమస్యల పరిష్కారం కోసం ఎలక్ట్రిసిటీ ఉద్యోగులు నిరంతరం పోరాటాలు నిర్వాహించాల్సిందేనని తెలంగాణ ఎలక్ట్రిసిటీ ఎంపాయిస్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు పి యాదగిరి, ఎస్.అమర్‌నాథ్ సూచించారు. శనివారం మండలకేంద్రంలోని మల్లికార్జున గార్డెన్‌లో ఆ యూనియన్ సర్వసభ్య సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా యూనియన్ ఎన్నికలను చౌటుప్పల్ డివిజన్ అధ్యక్ష,కార్యదర్శులు ఆలే రమేష్, గంగుల సోమేశ్వర్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు.అనంతరం వారు మాట్లాడుతూ విద్యుత్ కార్మికుల సమస్యలపై పోరాడే కార్మిక సంఘం తెలంగాణ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ ఒక్కటేనని, నిరంతరం పోరాటం చేస్తుందని తెలిపారు. రామన్నపేట సబ్ డివిజన్ లీడర్‌గా నల్ల రాములు, వలిగొండ సెక్షన్ లీడర్ గాజులమహేష్, రామన్నపేట సెక్షన్ లీడర్ యండి.చాంద్‌పాషాలను ఎన్నుకోన్నారు.ఈ సమావేశంలో జిల్లా నాయకులు కునూరు మహేష్‌గౌడ్, మేకల సురేష్, ఎస్.యాదయ్య, కే సత్తిరెడ్డి, వేణు, హర్షద్‌బేగ్ తదితరులు పాల్గొన్నారు.

ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్ష కార్యదర్శులుగా విద్యాసాగర్, నరేశ్

నవతెలంగాణ-ఆలేరుటౌన్



ఎస్ఎఫ్ఐ ఆలేరు మండల అధ్యక్ష కార్యదర్శులుగా పుట్టాల విద్యాసాగర్ ,కాసుల నరేష్ శనివారం ఎన్నిక య్యారు. ఆలేరు మండలకేంద్రంలోని ఎస్ఎఫ్ఐ కార్యాలయంలో ఎస్.ఎఫ్.ఐ 36 వ మండల మహాసభ కాసుల నరేష్ అధ్యక్షతన నిర్వహిఁచారు. మహాసభకు ముఖ్య అతిథిగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు చింతలశివ [illegible]. అనంతరం నూతన కమిటీని ఎన్నుకున్నారు. నూతన అధ్యక్ష ,కార్యదర్శులుగా పుట్టల విద్యాసాగర్, కాసుల నరేష్, ఉపాధ్యక్షులుగా మద్దెల సాయి గణేష్,జూపల్లి సంగీత్ సహాయ కార్యదర్శులు గా వడ్డేమాను బాలరాజు, కంతి విక్రమ్ కమిటీ సభ్యులు మొగిలిపాక నిరంజన్, చింతకింది మల్లికార్జున్, బి.చాణక్య, దూడల అరవింద్, కందుల నాగరాజు, కాముని ప్రణయ్,సాయిని కళ్యాణ్ ఇద్దరు కో ఆప్షన్ మెంబెర్స్ గా ఎన్నికయ్యారు వీరందరికీ విప్లవ శు భాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మాజీ డివిజన్ సెక్రెటరీ ఏంఏ ఇక్బాల్, ఎస్ఎఫ్ఐ మాజీ నాయకులు దూపటి వెంకటేష్ పాల్గొన్నారు.

గ్రామసభలు, దరఖాస్తుల పేరుతో కాలయాపన

నవతెలంగాణ-చౌటుప్పల్

రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న గ్రామసభలలో లబ్ధిదారులను ఎంపిక చేయకుండా దరఖాస్తుల పేరుతో కాలయాపన చేస్తుందని డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు పల్లె మధుకృష్ణ విమర్శించారు.శనివారం పట్టణకేంద్రంలోని ఆర్డీఓ కార్యాలయంలో డీవైఎఫ్ఐ నాయకులతో కలిసి



వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రేషన్‌కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాల్లో అర్హులకు అవకాశం కల్పించాలని డిమాండ్‌చేశారు. ప్రజలందర్ని అయోమయానికి గురిచేస్తున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి సంవత్సరం గడుస్తున్నా ప్రజాపాలన, సర్వేల పేరుతో పబ్బం గడుపుతున్నారన్నారు. అర్హులైన పేదలందరికి సంక్షేమ పథకాలు కల్పించకపోతే ప్రజా ఉద్యమాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వృత్తిదారుల సంఘం జిల్లా నాయకులు బోదాసు వెంకటేశం, డీవైఎఫ్ఐ మండల అధ్యక్షులు బోదాసు నరేశ్, పల్లె అనిల్‌కుమార్ పాల్గొన్నారు.

యువత చదువుతోపాటు క్రీడల్లో రాణించాలి

నవతెలంగాణ-రామన్నపేట

యువత చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని ఇందిరా మెమోరియల్ ట్రస్ట్ చైర్మన్ గర్దాసు శ్రీనివాస్ అన్నారు.మండలంలోని తుమ్మలగూడెం గ్రామంలో గర్దాసు యాదగిరి జ్ఞాపకార్థం ఆయన కుమారుడు శ్రీనివాస్ క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభించి, యువతకు ఉచితంగా క్రికెట్ కిట్లను అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలతో శారీరక దారుఢ్యం, మానసిక ఉల్లాసం కలుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మల్లం మల్లయ్య, గర్దాస్ విక్రమ్, మల్లం రమేష్, మేకల నరేష్ తదితరులు పాల్గొన్నారు.

సిల్వర్ మెడల్ సాధించిన విద్యార్థులను అభినందించిన ప్రిన్సిపాల్

నవతెలంగాణ-మోత్కూర్

గజ్వేల్‌లో జరిగిన రాష్ట్ర స్థాయి కేలో ఇండియా ఫుట్‌బాల్ పోటీలలో సెక్రెడ్ హార్ట్ స్కూల్‌కు చెందిన జి.వర్షిణి,జి.నిఖిత, చక్కటి ప్రతిభ కనబరిచి సిల్వర్



మెడల్ సాధించడంతో శనివారం సెక్రెడ్ హార్ట్‌స్కూల్ ప్రిన్సిపాల్ ఎం.తానయ్య,వైస్ ప్రిన్సిపాల్ సిస్టర్ ఝాన్సీ, పిఈటి, ఎం.యాదయ్య,ఎండీ చాంద్ పాషా ఉపాధ్యాయ బృందం ప్రతిభ గా కనబరిచిన విద్యార్థులను అభినందించారు. వీరికి ప్రోత్సాహంగా ఒక్కొక్కరికి 1000 రూపాయల నగదు బహుమతిని హైదరాబాద్ క్లబ్ వారు, అందించారు.

కండ్లకు గంతలు కట్టుకొని రాజపేట మండల రైతు జేఏసీ నిరసన

నవతెలంగాణ-రాజపేట

రైతుల నమ్మకాన్ని ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య కాంగ్రెస్ ప్రభుత్వం వమ్ము చేయవద్దని, ఎన్నికల ముందు ఇచ్చిన హామీని అమలుచేసి మాట నిలబెట్టుకోవాలని వెంటనే 15వ ప్యాకేజీ ద్వారా కాళేశ్వరం జలాలు రాజపేట మండలంలోని గొలుసుకట్టు చెరువులకు అందించాలని సాగునీటి కోసం ఎంతటి త్యాగానికైనా సిద్ధమని రాజపేట మండల రైతు జేఏసీ కన్వీనర్ ఎర్గోకుల జస్వంత్ అన్నారు. శనివారం రాజపేట మండలకేంద్రంలో రైతు మండల జేఏసీ కన్వీనర్ ఎర్రగోకుల జశ్వంత్ ఆధ్వర్యంలో చాతిపిత మహాత్మాగాంధీ విగ్రహం కూడలి వద్ద కండ్లకు గంతలు కట్టుకొని రైతులు నిరసన చేపట్టారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలఅధ్యక్షులు సట్టు తిరుమలేష్, బీజేపీ జిల్లా జనరల్ సెక్రెటరీ ఊట్కూరి అశోక్‌గౌడ్, కోపరేటివ్ బ్యాంక్ వైస్‌చైర్మెన్ కాకల్ల ఉపేందర్, బీజేపీ మండల నాయకులు చిగుళ్ల బీరయ్య, గ్రామశాఖ రైతు అధ్యక్షుడు నాగపురి పుల్లయ్య, బీఆర్ఎస్ మండల సీనియర్ నాయకులు లింగాల సీతారాములు, వెంకటేశం, కృష్ణ, బాబు, మర్యాద బాల నర్సయ్య, పోయే రాజనర్స్, అనేకమంది రైతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రైతులు నినాదాలు చేశారు.

బీఆర్ఎస్‌లో చేరిన మల్లగారి శ్రీనివాస్

నవతెలంగాణ-బీబీనగర్

యాదాద్రి భువనగిరి జిల్లా ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షుడు బీబీనగర్ గ్రామ మాజీ సర్పంచ్ భాగ్యలక్ష్మి భర్త మల్లగారి శ్రీనివాస్ శనివారంభువనగిరి మాజీ ఎమ్మెల్యే శేఖర్‌రెడ్డి



సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు.వీరితోపాటు బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు పిట్టల అశోక్ బీఆర్ఎస్‌లో చేరారు.ఈ సందర్భంగా ఫైళ్ళ శేఖర్ రెడ్డి, పార్టీ జిల్లా అధ్యక్షుడు కంచర్ల రామకృష్ణారెడ్డి వారిని పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. వీరితోపాటు బీబీనగర్ మాజీ వార్డ్ సభ్యులు పొట్ట అంజి, ఎర్రోళ్ల కృష్ణ ,వంగూరి పరంకుశం, కుషాంగుల శంకరయ్య, కుషాంగుల నాగయ్య, బోయని కృష్ణ,చింతపట్ల నాగరాజు, చింతపట్ల పాండు, అశోక్, పిట్టల విజయ్, పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ ఎరుకల సుధాకర్‌గౌడ్, పార్టీ మండల అధ్యక్షుడు రాచమల్ల శ్రీనివాస్, బొక్క జైపాల్ రెడ్డి ,చింతల సుదర్శన్‌రెడ్డి, ఆకుల ప్రభాకర్, వెంకట కిషన్‌రావు ఉన్నారు.

రాజ్యాంగహక్కులపై అవగాహన కలిగి ఉండాలి

నవతెలంగాణ-భువనగిరి

రాజ్యాంగ హక్కులు న్యాయ సహాయం అరెస్ట్ కాబడిన వ్యక్తి గల హక్కులు అంశాలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని ప్రధాన జిల్లా న్యాయమూర్తి ఏ జయరాజు తెలిపారు. శనివారం జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ ఆధ్వర్యంలో భువనగిరి సబ్‌జైలులో న్యాయ విజ్ఞానసదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా భువనగిరిలో న్యాయ సహాయానికై ప్రత్యేక న్యాయవాదులతో లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ సిస్టం కార్యాలయం ఆరుగురు న్యాయవాదులతో సేవలు అందిస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో సంస్థ కార్యదర్శి వి. మాధవిలత, అదనపు సీనియర్ సివిల్ జడ్జి ఎన్. శ్యాం సుందర్, అదనపు జూనియర్ సివిల్‌జడ్జి జి.కవిత, భువనగిరి బార్ అసోసియేషన్ అధ్యక్షులు బి.హరినాథ్, చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్‌కౌన్సిల్ ఎస్. జైపాల్, జైలు సూపరింటెండెంట్ నెహ్రూ, అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్స్, న్యాయవాదులు, ఖైదీలు పాల్గొన్నారు.

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

నల్లగొండ, సూర్యాపేట
యాదాద్రిభువనగిరి

ఆదివారం | జనవరి 26, 2025 | www.navatelangana.com

మారయ్య కుటుంబానికి చేయూత

నవతెలంగాణ-చండూరు



స్థానిక జెడ్పీహెచ్ఎస్‌లో తాత్కాలిక స్వీపర్ గా పనిచేసి ఇటీవల మరణించిన తమ్మడ బోయిన మారయ్య కుటుంబానికి చండూరు హై స్కూల్ మనబడి మన చేయూత కార్యక్రమ నిర్వాహకులు ఆర్థిక సహకారం అందించారు. హైస్కూల్లో గతంలో పని చేసిన ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థులు రూ.38,350 పోగు చేసి కుటుంబానికి అందజేశారు. పేద కుటుంబానికి చెందిన మారయ్యకు సహకరించడం తృప్తిగా ఉందని ఉపాధ్యాయులు అన్నారు. ఈ కార్యక్రమంలో గంట వెంకటేశ్వర్లు, కళ్ళెం వెంకటరెడ్డి, బొమ్మరబోయిన సైదులు, ఎస్కే మజీద్,బావుండ్ల వీరేశం, రాపోలు యాదగిరి, కే. కరుణాకర్ రెడ్డి, మద్దోజు సుధీర్ బాబు, కె. సతీష్, రాజు, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ కంప్యూటర్ ఆపరేటర్ గా అనిల్ కుమార్

నవతెలంగాణ-నిడమనూరు



ఉత్తమ కంప్యూటర్ ఆపరేటర్ కోసిక అనిల్ కుమార్ ఎంపికయ్యారు. శనివారం అనిల్ కుమార్‌కు జిల్లా కేంద్రం లోని కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాటి చేతుల మీదుగా ప్రశంసా పత్రం అందుకున్నారు. మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో కంప్యూటర్ ఆపరేటర్‌గా విధులు నిర్వహిస్తున్నాడు. ఉత్తమ ఆపరేటర్‌గా ఎంపికవడం పట్ల తహసీల్దార్ కృషయ్య కార్యాలయ సిబ్బంది అనిల్ కుమార్ ను అభినందించారు.

త్రిబుల్ ఆర్ అలైన్ మెంట్ మార్చాలి

- మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి
- త్రిబుల్ ఆర్ బాధితుల మహా ధర్నా
- భారీ కేడ్లను ఏర్పాటుచేసి ధర్నాను అడ్డుకున్న పోలీసులు
- మహా ధర్నాకు బీఆర్ఎస్, బీజేపీ మద్దతు

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్



త్రిబుల్ ఆర్ అలైన్మెంట్‌ను మార్చాలని మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. త్రిబుల్‌ఆర్ రైతులకు అలైన్మెంట్ మారుస్తానని మాయమాటలు చెప్పి కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసిందని ఆరోపించారు. స్థానిక ఎమ్మెల్యే, ఉమ్మడి నల్గొండ జిల్లా మంత్రులు ఇక్కడి ప్రజలను నమ్మించి గొంతు కోశారని అన్నారు.యాదాద్రిభువనగిరి జిల్లా కేంద్రంలో త్రిబుల్ ఆర్ అలైన్మెంట్ మార్చాలని భూ నిర్వాసితుల ఐక్యవేదిక ఆధ్వర్యంలో శనివారం చేపట్టిన రైతుల మహా ధర్నాకు అటు బీజేపీ, బీఆర్ఎస్‌లు మద్దతు తెలిపాయి. కాగా మహాధర్నాకు ప్రభుత్వం నుండి అనుమతులు నిరాకరించినప్పటికీ ధర్నాకు పిలుపు ఇవ్వడంతో అడ్డుకునేందుకు పోలీసులు భారీ కేడ్లు, ముళ్లకంచెలతో పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.అయినప్పటికీ ధర్నాను నిర్వహించేందుకు త్రిబుల్ ఆర్ బాధిత రైతులతోపాటు బీజేపీ,బీఆర్ఎస్ నాయకులు మా భూములు మాకే కావాలంటూ నినాదాలు చేస్తూ ఫ్లకార్డులతో ర్యాలీగా కలెక్టరేట్ ముట్టడికి ప్రయత్నించగా పోలీసులు అడ్డుకోవడంతో మహాధర్నా ఉద్రిక్తంగా మారింది. స్థానిక ఎమ్మెల్యే , ముఖ్యమంత్రి డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేస్తూ కలెక్టరేట్లోకి అనుమతించాలంటూ రోడ్డుపై బైటాయించి ధర్నాకు దిగారు. ఈ తరుణంలో బీజేపీ నాయకులు కొంతమంది రైతులతో కలిసి మా భూములు మాకే కావాలంటూ నినాదాలు చేస్తూ వరంగల్-హైదరాబాద్ నేషనల్ హైవేపై ధర్నాకు దిగారు. నేషనల్ హైవేపై రెండువైపులా భారీఎత్తున వాహనాలు నిలిచిపోయాయి. రాచకొండ కమిషనరేట్ డీసీపీ రాజేష్‌చంద్ర కల్పించుకొని రైతులతో పలు పార్టీల పాటు ముఖ్య నాయకులకు కలెక్టర్ కార్యాలయంలోకి వినతిపత్రాన్ని సమర్పించడానికి అనుమతి ఇచ్చారు. దీంతో బీజేపీ రాజ్యసభ సభ్యుడు, ఓబీసీ జాతీయ అధ్యక్షుడు డాక్టర్ కే.లక్ష్మణ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గూడూరు నారాయణరెడ్డి, రాష్ట్ర నాయకుడు కాసం వెంకటేశ్వర్లు, జిల్లా అధ్యక్షుడు పాశం భాస్కర్, బీఆర్ఎస్ పార్టీ భువనగిరి పార్లమెంట్ ఇన్‌చార్జి క్యామ మల్లేష్‌యాదవ్, భువనగిరి మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి, మున్సిపల్ మాజీ చైర్మెన్ ఎనబోయిన ఆంజనేయులు, త్రిబుల్ ఆర్ బాధితులు కలెక్టర్ కార్యాలయంలోకి వెళ్లి అదనపు కలెక్టర్ వీరారెడ్డితో మాట్లాడి వినతిపత్రం అందజేశారు.అనంతరం త్రిబులఆర్ భూ బాధితులు ధర్నాలు విరమింపజేశారు. ఈ ధర్నా కార్యక్రమంలో బీజేపీ, బీఆర్ఎస్ జిల్లా నాయకులు, మండల నాయకులు, త్రిబుల్ ఆర్ భూ నిర్వాసితులు పాల్గొన్నారు.

4 ప్రభుత్వ పథకాల ప్రారంభ ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్

నవతెలంగాణ-నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి



రాష్ట్ర ప్రభుత్వం ఈనెల 26 నుండి ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల కార్యక్రమాన్ని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఆదివారం నల్గొండ మండలం, గుండ్లపల్లిలో లాంచనంగా ప్రారంభించనున్నట్లు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠీ తెలిపారు. ఇందుకోసం అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని ఆమె అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టర్ జిల్లా అధికారులతో కలిసి గుండ్లపల్లి గ్రామ పాఠశాలలో 4 ప్రభుత్వ పథకాల ప్రారంభ ఏర్పాట్లను పర్యవేక్షించారు. ఆదివారం రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి కోస్గిలో రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు ,రేషన్ కార్డుల కార్యక్రమాన్ని ప్రారంభించనున్నారని, ఈ కార్యక్రమాన్ని ఆన్లైన్ ద్వారా వర్చువల్‌గా రాష్ట్రవ్యాప్తంగా ప్రదర్శించేందుకు అన్ని జిల్లాలలో ఏర్పాటు చేసినట్లుగానే నల్గొండ జిల్లాలో సైతం ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అదే సమయంలో రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి గుండ్లపల్లిలో ఈ నాలుగు పథకాలను లాంఛనంగా ప్రారంభిస్తారని తెలిపారు. ఇందుకోసం అధికారులు ఏర్పాట్లతోపాటు, ఆయా పథకాల కింద అర్హులైన లబ్ధిదారులు మాత్రమే ఉండేలా చర్యలు తీసుకోవాలని చెప్పారు. ముఖ్యంగా ఆయా పథకాల కింద అనర్హులు రాకుండా, మరోసారి అన్ని జాబితాలను ఒకటికి రెండుసార్లు పరిశీలించాలని, ఏ ఒక్క అనర్హుడు జాబితాలలో ఉండడానికి వీలులేదని తెలిపారు. జిల్లాలోని అన్ని మండలాలలో ఎంపిక చేసిన గ్రామంలో ఈ నాలుగు పథకాలను ప్రారంభించడం జరుగుతుందని, ఈ కార్యక్రమానికి స్థానిక ప్రజా ప్రతినిధులను ఆహ్వానించాలని ఆదేశించారు. రైతు భరోసా కార్యక్రమాన్ని మండల వ్యవసాయ అధికారి, రేషన్ కార్డులను తహసిల్దార్, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ను ఏపీవో, ఇందిరమ్మ ఇండ్ల ను ఎంపీడీవోలు బాధ్యత తీసుకోవాలని చెప్పారు. ఆర్డీవో వై. అశోక్ రెడ్డి ,డిపిఓ వెంకయ్య, తహసిల్దార్ శ్రీనివాస్ తదితరులు జిల్లా కలెక్టర్ వెంట ఉన్నారు.

రాష్ట్రంలోనే మునుగోడు నియోజకవర్గాన్ని నెంబర్ వన్‌గా తీర్చిదిద్దడమే లక్ష్యం

- ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి

నవతెలంగాణ-చౌటుప్పల్



తెలంగాణ రాష్ట్రంలోని 119 నియోజకవర్గాల్లో మునుగోడు నియోజకవర్గాన్ని అభివృద్ధిలో నెంబర్‌వన్‌గా తీర్చిదిద్దడమే తన లక్ష్యమని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి అన్నారు.శనివారం చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలోని గాంధీ పార్కులో గాంధీగ్లోబల్ ఫ్యామిలీ, గాంధీ జ్ఞాన్‌ప్రతిష్టాన్ సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గాంధీ సుస్థిర విజ్ఞానసదస్సుకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. రాజగోపాల్‌రెడ్డికి స్థానిక నాయకులు, గాంధీ గ్లోబల్ ట్రస్టు నిర్వాహకులు ఘనస్వాగతం పలికారు.ఈ సందర్భంగా గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ ఏర్పాటుచేసిన స్టాళ్లు, 601 గాంధీ ప్రతిమల ప్రదర్శన, సాంస్కృతిక కార్యక్రమాలు తిలకించి, వంద మంది విద్యార్థుల మధ్య కూర్చొని చరఖా తిప్పారు. మున్సిపల్ పాలకవర్గాన్ని ఆయన సన్మానించారు. పట్టణంలోని బంగారిగడ్డలో 35 లక్షల రూపాయలతో నూతనంగా నిర్మించిన రాయల్ యూత్ భవనాన్ని ప్రారంభించారు. తంగడపల్లి రోడ్డులో కీ.శే. సందగల్ల పాపయ్యగౌడ్-సత్తమ్మ దంపతుల జ్ఞాపకార్థం ఏర్పాటుచేసిన నేతాజీ సుభాశ్‌చంద్రబోస్ విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ప్రాంతంలో పరిశ్రమలు వెదజల్లుతున్న కాలుష్య విషయంలో స్థానిక నాయకులు రాజీపడొద్దన్నారు. ఆస్తులు, అంతస్తులు కాదు ఆరోగ్యం ముఖ్యమన్నారు. తనకు ఏ పదవి వచ్చినా అది తనకు బాధ్యతే కానీ కిరీటం కాదన్నారు. మంచి పనులు చేసే నాయకులు ప్రజల హృదయాల్లో స్థిరంగా ఉంటారని తెలిపారు. మునుగోడులోని సమస్యల పరిష్కారం కోసం 24 గంటలు సరిపోవడం లేదన్నారు. మునుగోడులో బెల్ట్ షాపుల నిర్మూలనతో క్రైమ్‌రేట్ తగ్గిపోయిందన్నారు. అధికారాన్ని అడ్డం పెట్టుకొని ప్రభుత్వ, పేదల సొమ్ము జోలికి ఎవరూ పోవద్దన్నారు. ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ శ్రద్ధ తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ వెన్‌రెడ్డి రాజు, వైస్‌చైర్మెన్ బత్తుల శ్రీశైలం, మాజీ జెడ్పీటీసీ చిలుకూరి ప్రభాకర్‌రెడ్డి, కాంగ్రెస్‌మునుగోడు నియోజకవర్గ ఇన్‌చార్జి పబ్బు రాజుగౌడ్, గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ గాంధీ జ్ఞాన్ ప్రతిష్టాన్ చైర్మెన్ గున్న రాజేందర్‌రెడ్డి, జనరల్ సెక్రెటరీ యానాల ప్రభాకర్‌రెడ్డి, ఉపాధ్యక్షులు కేవీబీ.కృష్ణారావు, మండల అధ్యక్షురాలు వెన్‌రెడ్డి సంధ్య, జనరల్ సెక్రెటరీ డాక్టర్ ఉజ్జిని మంజుల, ఉపాధ్యక్షులు బొబ్బిళ్ల సంధ్యమురళి, కోశాధికారి పోలోజు శ్రీలత పాల్గొన్నారు.

బీఆర్ అంబేద్కర్ నూతన భవనం ప్రారంభం

నవతెలంగాణ-నల్లగొండ



పట్టణం లోని టీటీఎస్‌లో గల డాక్టర్ బీ.ఆర్ అంబేద్కర్ మెమోరియల్ సొసైటీ నూతన భవనాన్ని రోడ్లు భవనాలు, సినీ ఫోటోగ్రఫీ మంత్రి వర్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ ఇలా త్రిపాఠి, మున్సిపల్ చైర్మెన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, 22వ వార్డు కౌన్సిలర్ అమీనా పర్వీన్ సమద్, నాలుగో వార్డ్ కౌన్సిలర్ బోగారి ఆనంద్ అంబేద్కర్ మెమోరియల్ సొసైటీ సభ్యులు డాక్టర్ నామ చిన్న వెంకట రాములు, మాజీ ప్రధాన కార్యదర్శి ఈసం మారయ్య, మాజీ కౌన్సిలర్ అవుట రవీందర్, అద్దంకి దశరథ, బోగారి విజయ్‌కుమార్, ఆవుల శంకరయ్య, పెరమళ్ళ వినయ్‌కుమార్, జి రామయ్య, లింగం, పిచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

ఆలయ అభివృద్ధికి కృషి చేస్తా

ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి



నవతెలంగాణ-బీబీనగర్

మండల పరిధిలోని మహదే వపూర్ గ్రామంలో గల అక్కన్న మాదన్న కాలంలో నిర్మించిన అతి పురా తనమైన ఆలయం శ్రీ రుక్మిణి సత్యభామ సమేత శ్రీ వేణుగోపాలస్వామి ఆలయ అభివృద్ధికి కృషి చేస్తానని ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి తెలిపారు. శనివారం శ్రీ వేణుగోపాలస్వామి ఆలయ నూతన కమిటీ ప్రమాణస్వీకారం కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అనంతరం కమిటీ చైర్మెన్‌గా కావాడపు శివారెడ్డి, అలాగే ధర్మకర్తలుగా దండం ప్రభాకర్, దండం రవీందర్, జశ్వంత్‌సింగ్, గాండ్ల నాగేష్, మునిగళ్ల కొండల్ ,కందాడి రవణమ్మ, కో ఆప్షన్ సభ్యులుగా, శ్రీమన్నారాయణలను ఆలయ ఈవో రుద్ర వెంకటేశం ప్రమాణస్వీకారం చేయించారు. ఈ కార్యక్రమంలో నాయకులు గోలి పింగళిరెడ్డి, పొట్టోళ్ల శ్యామ్‌గౌడ్, ఎంపీడీవో శ్రీనివాస్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మెన్ మెట్టు శ్రీనివాస్‌రెడ్డి, వైస్‌చైర్మెన్ గడ్డం బాలకృష్ణగౌడ్, సుభాష్‌రెడ్డి, శ్రీరామ్, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

రోగుల ప్రాణాలను కాపాడేది డాక్టర్లు

- రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి

నవతెలంగాణ-నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి



రోగుల ప్రాణాలను కాపాడేది డాక్టర్లు మాత్రమే అని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. శనివారం ఆయన నల్గొండ జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో నిర్వహించిన జాతీయ ఆరోగ్య కార్యక్రమాల సమీక్ష సమావేశానికి హాజరయ్యారు. డాక్టర్లను ఉద్దేశించి మంత్రి మాట్లాడుతూ నల్గొండ జిల్లాలోని అన్ని ప్రభుత్వ ఆసుపత్రుల ద్వారా రోగులకు మంచి వైద్య సేవలు అందించాలని , ప్రత్యేకించి దేవరకొండ ,నాగార్జునసాగర్,మునుగోడు తదితర ఆస్పత్రులతో పాటు, అన్ని ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాలలో అవసరమైన వైద్య సదుపాయాలను ఏర్పాటు చేస్తామని అన్నారు. అలాగే ఎక్కడైనా ఖాళీలు ఉంటే అవసరమైతే కాంటాక్ట్ పద్ధతిన భర్తీ చేయాలని జిల్లా కలెక్టర్ కు సూచించారు. వివిధ కారణాలతో ఆసుపత్రులకు వచ్చే రోగులను ప్రభుత్వ వైద్యులు మాత్రమే కాపాడగలరని అన్నారు. జిల్లాలోని వైద్యులు ఉత్తమమైన సేవలను అందించి ప్రజలకు సహకారం అందించాలని విజ్ఞప్తి చేశారు.జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ పుట్ల శ్రీనివాస్ ,గృహ నిర్మాణ పిడి రాజ్ కుమార్, డిఆర్డిఏ శేఖర్ రెడ్డి,, తదితరులు హాజరయ్యారు

కుమారస్వామికి సన్మానం

నవతెలంగాణ-ఆలేరుటౌన్



నవతెలంగాణ తెలంగాణ దినపత్రిక రిపోర్టర్‌గా దశాబ్ద కాలంగా, ప్రజలకు సేవలందిస్తున్న యేలుగల కుమారస్వామిని శనివారం ఆలేరు మండలకేంద్రంలో, శ్రీ లక్ష్మీదేవి ,గోదాదేవి సహిత రంగనాయక ఆలయంలో ఆలయ కమిటీ చైర్మెన్ మొర్తాల గోపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో శాలువాతో సన్మానించారు. శ్రీ లక్ష్మీదేవి ,గోదాదేవి సహిత రంగనాయక స్వామి చిత్రపటాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు మంగళగిరి శేషగిరి, వరదరాజులు, స్థానికులు పోరెడ్డి ప్రసాద్, భక్తులు పాల్గొన్నారు.

6గ్యారంటీలను అమలుచేయాలి : సీపీఐ(ఎం)



నవతెలంగాణ-క్లాక్‌టవర్

ప్రజా పాలనలో గ్రామ సభల్లో పెట్టిన దరఖాస్తులు పనికి రావా సంవత్సరం క్రితం అధికారులు ఇంటింటికీ తిరిగి చేసిన సర్వే విలువ లేదా కాంగ్రెస్ ప్రభుత్వానికి నిజాయితీ ఉంటే గతంలో పెట్టిన దరఖాస్తుల ఆధారంగా 6 గ్యారంటీలను అమలు చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు ఎండి.సలీమ్ కోరారు. శనివారం 20వ వార్డు పెద్దబండ శాఖ సమావేశం జక్కుల పుష్ప భవన్‌లో నిర్వహి ంచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక మొదటిసారి ప్రజా పాలన గ్రామసభల్లో ప్రజల నుండి ప్రజలకు ఏయే పథకాలు కావాలనో ప్రజల నుంచి ప్రభుత్వ అధికారులే ప్రజల నుండి దరఖాస్తులు తీసుకున్నారని, ఇంటింటి సర్వే చేశారని, మళ్లీ ఇందిరమ్మ ఇండ్ల కోసం లబ్ధిదారులను ఇంటి ముందు నిలబెట్టి ఫొటోలు తీసుకున్నారని తెలిపారు. తరువాత మళ్లీ గ్రామ సభలు పెట్టి సర్వే చేసిన లిస్టులో ఉన్న పేర్లను ప్రజల ముందు వినిపించారన్నారు. లిస్టులో పేరు లేని ప్రజలు తల కొట్టుకుంటూ లబోదిబో అంటూమొత్తుకున్నారని పేర్కొన్నారు. పథకాల కోసం ప్రజలు ఇంటికాడ ఉంటూ గ్రామసభల్లో పాల్గొంటూ ఆఫీసుల చుట్టూ తిరుగుతూ అప్లికేషన్లు ఇస్తున్నారని, పని పాట విడిచిపెట్టి ఆర్థికంగా నష్టపోతున్నారని పేర్కొన్నారు. 26 రోజున ప్రజలకు ఇస్తానన్న పథకాలు అన్ని అమలు చేయాలని లేనిపక్షంలో పోరాటాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో పట్టణ కమిటీ సభ్యులు గాదె నర్సింహా శాఖ కార్యదర్శి పాక లింగయ్య, సభ్యులు నోముల యాదయ్య, కొత్త అశోక్, మన్నే శంకర్, బొజ్జ సైదులు, రాధాకృష్ణ పాల్గొన్నారు.

సంక్షేమ పథకాల అమలుకు పండుగ తలపించేలా ఏర్పాట్లు

నవతెలంగాణ-సూర్యాపేట కలెక్టరేట్



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, ఆహార భద్రత (రేషన్) కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలను ఆదివారం నుండి శ్రీకారం చుట్టడం జరుగుతోందని కలెక్టర్ తేజస్ నందు లాల్ పవార్ తెలిపారు. ప్రతి మండలంలో ఒక గ్రామాన్ని ఎంపిక చేసి,4-సంక్షేమ పథకాల అమలు కార్యక్రమాన్ని పండుగ వాతావరణాన్ని తలపించేలా అట్టహాసంగా ప్రారంభించాలని అధికారులకు సూచించారు. రాష్ట్ర సచివాలయం నుంచి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎ.శాంతికుమారి శనివారం మధ్యాహ్నం జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష జరిపారు. ప్రతిష్టాత్మక నాలుగు సంక్షేమ పథకాల అమలు కోసం చేపట్టాల్సిన చర్యల గురించి తెలియజేశారు. అనంతరం కలెక్టర్ సమావేశ మందిరం నుండి కలెక్టర్ వేబెక్స్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సంబంధిత అధికారులకు దిశానిర్దేశం చేశారు. సంక్షేమ పథకాల అమలు ప్రారంభోత్సవ కార్యక్రమానికి ప్రతి మండలంలో ప్రజాప్రతినిధులను గ్రామంలోని ప్రముఖులను ఆహ్వానించాలన్నారు. ఎంపిక చేసిన ప్రతీ గ్రామంలోనూ పథకాల ప్రారంభోత్సవానికి పక్కాగా ఏర్పాట్లు చేయాలని అన్నారు. ఎలాంటి తప్పిదాలు, గందరగోళానికి తావు లేకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. వేదిక, షామియానా, తాగునీరు వంటి సదుపాయాలు అందుబాటులో ఉండేలా ఏర్పాట్లను చేయాలన్నారు. ప్రజాప్రతినిధులను ముఖ్య అతిథులుగా ఆహ్వానించాలని, మధ్యాహ్నం ఒంటి గంటకు సంక్షేమ పథకాల అమలుకు శ్రీకారం చుట్టాలన్నారు. ఆహార భద్రత కార్డులకు తహసీల్దార్ నేతృత్వంలో, ఇందిరమ్మ ఇళ్ల పథకానికి ఎంపీడీఓ ఆధ్వర్యంలో, రైతు భరోసాకు మండల వ్యవసాయ అధికారి నేతృత్వంలో, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకానికి గాను ఏపీఓ ఆధ్వర్యంలో ప్రత్యేక బృందాలను నియమించాలని సూచించారు. పథకాల ప్రారంభోత్సవ కార్యక్రమంలోనే వారికి కూడా పథకాల మంజూరీకి సంబంధించిన ప్రొసీడింగ్స్ అందించాలని కలెక్టర్ సూచించారు. ఈ కాన్ఫరెన్స్ లో జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ పి రాంబాబు, డీఆర్డి ఓ వివి అప్పారావు, సిపిఓ కిషన్, డిటిడిఓ శంకర్, డిఇఓ అశోక్, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ శ్రీనివాస్ నాయక్, డిపిఓ నారాయణరెడ్డి, డీఎస్ఓ రాజేశ్వరరావు, ఏవో సుదర్శన్ రెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి శ్రీధర్ రెడ్డి, మైనార్టీ వెల్ఫేర్ అధికారి జగదీష్ రెడ్డి, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

ప్రజా సేవకు విరమణ ఉండదు

నవతెలంగాణ-కోదాడటౌన్



పదవి ఉన్నా లేకున్నా ప్రజలకు నిరంతరం అందు బాటులో ఉండి సేవలు అందించాలని,ప్రజాసేవకు విరమణ ఉండదని కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతిరెడ్డి అన్నారు. శనివారం కోదాడ పట్టణంలోని గుడుగుంట్ల అప్పయ్య ఫంక్షన్ హాల్‌లో కోదాడ మున్సిపల్ పాలకవర్గం ముగుస్తున్న సందర్భంగా చైర్మెన్ సామినేని ప్రమీల ఆధ్వర్యంలో వారిని శాలువా, పూలబొకేలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కోదాడ పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు పాలకవర్గం అన్ని విధాలుగా కృషి చేసిందన్నారు. ఐదేండ్లుగా ప్రజలకు మెరుగైన సేవలందించేందుకు ఎంతో కష్టపడి పనిచేశారని, ఈ సందర్భంగా వారి సేవలను కొనియాడారు.కరోనా మహమ్మారి, ఇటీవల వచ్చిన వరదల్లో మున్సిపల్ అధికారులు, పాలకవర్గం, పారిశుధ్య కార్మికులు తమ శక్తి వంచన లేకుండా అన్ని విధాలుగా పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి పట్టణ ప్రజల మన్ననాలను పొందారన్నారు. ఏవైనా సమస్యలను తమ దృష్టికి తీసుకువస్తే తప్పక పరిష్కరిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ సామినేని ప్రమీల, వైస్‌చైర్మెన్ కందుల కోటేశ్వరరావు, కమిషనర్ రమాదేవి, పాలకవర్గ సభ్యులు, మున్సిపల్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

శ్రీ పట్టాభి సీతారామచంద్రస్వామికి పంచామృత అభిషేకం

నవతెలంగాణ-రామన్నపేట



మండలంలోని కక్కిరేణి గ్రామ శివారులో ఉన్న అనంత స్వర్ణగిరి పట్టాభి రామాలయంలో ఏకాదశి సందర్భంగా అనంత స్వర్ణగిరి రామాలయంలో దేవాలయ వ్యవ స్థాపక అధ్యక్షులు ఉంద్ర లింగారెడ్డి బాగ్యమ్మ, ఆలయ ప్రధానఅర్చకులు ఉత్తరపల్లి మణికంఠ చార్యులు, పౌరోహితులు ఉత్తరపల్లి నరసింహచార్యుల ఆధ్వర్యంలో శనివారం శ్రీ పట్టాభి సీతారామచంద్రస్వామికి పంచామృత అభిషేకం నూతన పట్టు వస్త్రాలంకరణా, అష్టోత్తర శతనామావళి పూజ అర్చనలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్య క్రమంలో హైద్రాబాద్, నల్లగంగొండ, నార్కట్‌పల్లి నుండి మహిళల అధిక సంఖ్యలో పాల్గొని భజనలు, గీతాపా రాయణం, విష్ణు సహస్రనామ స్తోత్రము నిర్వహి ంచారు. ఈ కార్యక్రమంలో యాట వెంకన్న, ప్రజ్ఞాపురం సత్తయ్య, చేతరాజు సత్తయ్య, పున్న వాసు, కుమ్మరి కుంట్ల రాకేష్, విజయ లక్ష్మీ రజిత, సైదమ్మ, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలి

జెండా ఆవిష్కరణలో డబ్బికార్

నవతెలంగాణ-మిర్యాలగూడ

ఈనెల 25 నుంచి 28 తేదీ వరకు సంగారెడ్డిలో జరిగే సీపీఐ(ఎం) రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని ఆ రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్ కోరారు. మహాసభల సందర్భంగా శనివారం సాయంత్రం స్థానిక ఆపార్టీ కార్యాలయం పై పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 28 వరకు మహాసభలు జరుగుతాయని రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటివరకు చేపట్టిన ఉద్యమాలు పోరాటాలు చర్చిస్తామని తెలిపారు. రాష్ట్రంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి వాటి పరిష్కారం కోసం భవిష్యత్తు కార్యచరణ రూపొందిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వీరేపల్లి వెంకటేశ్వర్లు, జిల్లా కమిటీ సభ్యులు రవి నాయక్, సిపిఎం వన్ టౌన్ కార్యదర్శి డాక్టర్ మల్లు గౌతమ్ రెడ్డి, సీనియర్ నాయకులు సత్యనారాయణ రావు, నాయకులు పాదూరీ గోవర్ధన, అరుణ, మాధవరెడ్డి, పల్లా బిక్షం, శ్రీను, రామారావు, వెంకన్న, పాషా పాల్గొన్నారు.

రాజకీయ ఉనికి కోసమే బీఆర్ఎస్, బీజేపీ నాటకాలు

నవతెలంగాణ-యాదగిరిగుట్ట



రాజకీయ ఉనికి కోసం బీఆర్ఎస్,బీజేపీలు త్రిబుల్ ఆర్ రోడ్ విషయంలో నాటకాలు ఆడుతున్నాయని ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ బీర్ల ఐలయ్య ఆరోపించారు.గుట్టలో ఆయన శనివారం విలేకర్లతో మాట్లాడారు. గతంలో బీఆర్ఎస్,బీజేపీలు గల్లీలో కుస్తీ ఢిల్లీ లో దోస్తుగా ఉండేదన్నారు. ప్రస్తుతం గల్లీలో కూడా ఢిల్లీలో కూడా దోస్తులుగా వ్యవరిస్తున్నారని విమర్శించారు.అభివృద్ధి కావాలంటే భూములు సేకరించడం సహజమన్నారు.గతంలో పాలకులు బేడీలు వేసి బెదిరించి సేకరించారని తాము మాత్రం చర్చలతో పరిష్కారం చూపుతున్నామన్నారు.ప్రజాపాలన గ్రామసభలు కూడా రెండు రోజులు సక్రమంగా జరిగాయని మరో రెండు రోజులు దాడులకు పాల్పడుదామన్నారు.ప్రతిపక్షాలు కుట్రలు చేసినా ప్రజలు తిప్పికొట్టారన్నారు.ఇప్పటికైనా ఉనికి కోసం పోరాటాలు ఆపి ప్రభుత్వానికి సహక రించాలన్నారు ఈ సమావేశంలో మున్సిపల్ చైర్‌పర్సన్ ఎరుకల సుధా హేమేందర్‌గౌడ్,కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కానుగు బాలరాజు,నాయకులు గుండ్లపల్లి భరత్ , ముక్కెర్ల మల్లేశం పాల్గొన్నారు.

అనుముల సోమయ్య మృతికి సంతాపం

నవతెలంగాణ-నకిరేకల్

మండలంలోని మోదిని గూడెం గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు అనుముల నాగయ్య తండ్రి అనుమల సోమయ్య అనారోగ్యంతో మృతి చెందారు. శనివారం కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు దైద రవీందర్ మృతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. అదేవిధంగా మండలంలోని పాలెం గ్రామ కాంగ్రెస్ శాఖ అధ్యక్షుడు చింత పున్నమయ్య ప్రమాదవశాత్తు కాలు విరిగి ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్నాడు. శనివారం ఆయనను పరామర్శించి ఆరోగ్య వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట నకిరేకల్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గార్లపాటి రవీందర్ రెడ్డి, నాగరాజు, విజయ్ కుమార్, యాదగిరి పాల్గొన్నారు.

అంగన్వాడీలో భేటీ బచావో..భేటీ పడావో

నవతెలంగాణ-పెద్దవూర

మండలంలోని చలకుర్తి పంచాయతీలోని జెడ్పి హెచ్ ఎస్ ఉన్నత పాఠశాల అంగన్వాడీ కేంద్రం లో తండ శనివారం అనుముల శిశు సంక్షేమ శాఖ ఐసిడిఎస్ వారి అధ్వర్యంలో భేటీ బచావో భేటీ పడావో కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. చలకుర్తి సెక్టారు సూపర్ వైజర్ గౌసియా బేగం హాజరై గ్రామం లో ర్యాలీ ని ర్వహించి కార్యక్రమాన్ని ప్రా రంభించి మాట్లాడారు. బాలల హక్కులు, ముఖ్యంగా బాలిక సాధికారత కోసం ప్రభుత్వం చేస్తున్న పతకాలను ప్రవేశ పెట్టిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు శాంతమ్మ, మంగమ్మ, ప్రధా నోపాధ్యాయులు ఝాన్సీ, ఉపా ధ్యాయులు సైదా నాయక్, శోభారాణి, పద్మ, ప్రమీల, శ్రీదేవి, వెకంకట రమణ, నాగరాజు, అంగన్వాడీ లబ్ధిదారులు, వి ద్యార్థులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
నల్లగొండ, సూర్యాపేట యాదాద్రిభువనగిరి
ఆదివారం | జనవరి 26, 2025 | www.navatelangana.com

రైస్‌మిల్లు డ్రైవర్ల వేతన ఒప్పందం అమలు చేయాలి

నవతెలంగాణ-హుజూర్‌నగర్

రైస్‌మిల్లు డ్రైవర్లతో గతంలో చేసుకున్న వేతన ఒప్పందం యజమాన్యం అమలు చేయాలని టీఎస్టీఈసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శీతల రోషపతి అన్నారు.గతంలో చేసుకున్న ఒప్పందం 31.10.2024 నాటికి పూర్తయ్యిందన్నారు.అప్పటినుండి నూతన ఒప్పందం అమలు చేయాలన్నారు పెరుగుతున్న నిత్యావసర వస్తువుల ధరలకు అనుగుణంగా రైస్‌మిల్లు డ్రైవర్ల, కూలీల వేతనాలను పెంచాలన్నారు సమావేశంలో అన్ని కార్మిక సంఘాలు పాల్గొనలేక పోవడంతో ఈనెల 28న అన్ని కార్మిక సంఘాలతో, మిలర్స్ యజమాన్యంతో జాయింట్ చర్చలు జరగనున్నాయన్నారు.ఈ కార్యక్రమంలో ఎల్‌ఆర్‌ఎస్ అసోసియేషన్ అధ్యక్షుడు పోలిశెట్టి నర్సింహారావు, కుకడపు అనిల్,గెల్లి అప్పారావు, డ్రైవర్ల గుండెబోయిన వెంకన్న ,కంకణాల యాదయ్య పాల్గొన్నారు.

నాగరాజుకు నేతాజీ సుభాష్ చంద్రబోస్ లైఫ్ టైమ్ అచీవ్‌మెంట్ అవార్డు

నవతెలంగాణ-నార్కట్‌పల్లి



పట్టణ కేంద్రంలో మనం స్వచ్ఛంద సేవా సంస్థ ద్వారా నిరుపేదలకు నిస్సహాయులకు ప్రతిరోజు మధ్యాహ్నం వందమందికి ఉచిత భోజనం అందిస్తూ, ఆపదలో ఉన్న వ్యక్తులకు దాతల సహాయంతో రక్తదానం చేపిస్తున్న దైవ నాగరాజుకు కొమ్మూరి చారిటబుల్ ట్రస్ట్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ కి శ్రీనివాస అధ్యక్షతన శనివారం తెలుగు విశ్వవిద్యాలయంలోని ఎన్టీఆర్ స్టేడియంలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ లైఫ్ టైం అచీవ్మెంట్ అవార్డును అందజేశారు. కార్యక్రమంలో తెలంగాణ తెలుగు ఫిలిం ఛాంబర్ చైర్మన్ డాక్టర్ పితాని రామకృష్ణ గౌడ్ భారత స్వచ్ఛంద సంస్థల సమాఖ్య అధ్యక్షులు కళా రత్న డాక్టర్ బిక్కి కృష్ణ డిసిపి రాందాస్ తేజవత్ వల్లరి ఫౌండేషన్ చైర్మన్ శ్రీనివాస్ సీనియర్ జర్నలిస్ట్ కోటేశ్వరరావు సంఘ సేవకులు జైపాల్ రెవరెండ్ శామ్యూల్ తదితరులు పాల్గొన్నారు.

ఓటు హక్కు చాలా విలువైనది

- **జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి**



నవ తెలంగాణ-నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి

ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు హక్కు చాలా విలువైనదని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు.18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు కావాలని పిలుపునిచ్చారు జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో నిర్వహించిన జాతీయ ఓటర్ల దినోత్సవం కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. భారతదేశ ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు హక్కు అతి విలువైనదని, 18 ఏండ్లు నిండిన ప్రతి వ్యక్తి ఓటరుగా నమోదు కావాలని, ఓటు హక్కు కలిగిన ప్రతి ఒక్కరూ తమ ఓటును సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి హాజరైన వారిచేత ఓటు హక్కు కలిగి ఉంటామని, ఓటు హక్కును వినియోగించుకుంటామని జిల్లా కలెక్టర్ ప్రతిజ్ఞ చేయించారు .అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, విశ్రాంత ఐఏఎస్ చొల్లేటి ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

ఓటు వజ్రాయుధం : ఎస్‌బీ డీఎస్పీ రమేష్

ప్రజాస్వామ్యంలో ఓటు వజ్రాయుధమని యస్.బి డీఎస్పీ రమేష్ పేర్కొన్నారు.జాతీయ ఓటర్ల దినోత్సవం పురస్కరించుకొని జిల్లా పోలీస్ కార్యాలయంలో శనివారంయస్.బి డీఎస్పీ రమేష్ అధ్వర్యంలో 18 సంవత్సరాలు నిండిన ప్రతి పౌరుడు ఓటు నమోదు చేసుకొని ప్రతి ఒక్కరు స్వేచ్చాయుత వాతావరణంలో నిర్భయంగా ఓటు హక్కు వినియోగించుకోవాలని మన దేశ ప్రజాస్వామ్యంపై విశ్వాసంతో ,ప్రజాస్వామ్య సాంప్రదాయాలను,స్వేచ్చాయుత,నిష్పక్షపాత, ప్రశాంత ఎన్నికల ప్రాభవాన్ని నిలబెడతామని, మతం, జాతి, కులం, వర్గం,భాష లేదాఎటువంటి ఒత్తిడులకు ప్రభావితం కాకుండా ప్రతి ఎన్నికలో నిర్భయంగా ఓటు వేస్తామని సిబ్బందితో ప్రతిజ్ఞ చేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏ.ఆర్ డిఎస్పీ శ్రీనివాసులు, ఏ.ఓ శ్రీనివాస్, ఆర్.ఐలు సూరప్ప నాయుడు,సంతోష్, శ్రీనివాస్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

ఓటరు చైతన్యమే ప్రజా స్వామ్యానికి జీవం

నకిరేకల్ : 18 సంవత్సరాలు నిండిన ప్రతి యువతీ యువకుడు ఓటరుగా తన పేరును నమోదు చేసుకోవాలని,ఓటరుగా ప్రజలకు సేవచేసే నాయకులు పార్టీలు మాత్రమే గెలిచేలా యువత తమ చైతన్యాన్ని ఎన్నికల్లో ప్రదర్శించాలని ప్రభుత్వ డిగ్రీ కళాశాల నకిరేకల్ ప్రధానాచార్యులు డా.బెల్లి యాదయ్య అన్నారు. శనివారం కళాశాల ప్రాంగణంలో రాజనీతిశాస్త్ర విభాగం ఆధ్వర్యంలో జాతీయ ఓటర్ల దినోత్సవ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల కమిషన్ వయోజనులందరికీ ఓటు హక్కు కల్పించినప్పటిప్పటికినీ, ఇంకా అందరూ పోలింగ్ రోజున తమ ఓటు హక్కును వినియోగించుకోవడం లేదన్నారు., చట్టసభలకు పోలైన ఓట్లలో మెజారిటీ వచ్చిన వాళ్లే వెళ్తున్నప్పటికీ, అందరికి అందరూ పోలింగ్ లో పాల్గొంటే గెలుపు ఓటములు తారుమారు అవుతాయని, ప్రజల తలరాతను మార్చేది రాజకీయనాయకులైతే, నాయకుల తలరాతను మార్చేది ఓటర్లేనన్నారు.ఈ కార్యక్రమానికి రాజనీతిశాస్త్ర అధ్యాపకులు మధుసూదన్ రెడ్డి సమన్వయకర్తగా వ్యవహరించగా అధ్యాపకులు శ్రీనివాస్, శ్రీనివాసాచారి, శంకర్, శ్రీనివాస్, ఉపేందర్, శివశంకర్, నర్సింహాచారి పాల్గొన్నారు.

దేశ భవిష్యత్తు ఓటర్ల చేతుల్లో ఉంటుంది

- **కలెక్టర్ హనుమంతరావు**

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్



దేశ భవిష్యత్తు ఓటర్ల చేతుల్లో ఉన్నందని, ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా తమ ఓటు హక్కును నమోదు చేసుకొని సక్రమంగా వినియోగించుకోవాలని కలెక్టర్ హనుమంతరావు అన్నారు. శనివారం 15వ జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా కలెక్టరేట్ నుండి భువనగిరి బస్టాండ్ వరకు నిర్వహించిన ఓటర్ల అవగాహనార్యాలీని ఆయన జెండా ఊపి ప్రారంభించారు. ర్యాలీలో అధికారులు,విద్యార్థులు పాల్గొని ప్లే కార్డులు చేతబట్టి మన ఓటు -మన హక్కు, ఓటు ఈజ్ యువర్ వాయిస్ వంటి నినాదాలతో ఓటు ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 18 ఏళ్ల నిండిన ప్రతీ ఒక్కరికి ఓటర్ నమోదు చేయించి, ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. ఓటు అనేది పౌరుడి హక్కు మాత్రమే కాదు, దేశ భవిష్యత్తును తీర్చిదిద్దే శక్తివంతమైన ఆయుధమని అన్నారు. ప్రతి ఒక్కరూ తప్పకుండా ఓటు వేయాలని పేర్కొన్నారు. నేటి విద్యార్థులే రేపటి పౌరులు, అందుకే వారిలో ఓటు ప్రాముఖ్యతపై అవగాహన కల్పించేందుకు ర్యాలీ నిర్వహించాడం జరిగింది. ప్రతి పౌరుడి బాధ్యతలో ప్రధానమైనది ఓటరుగా నమోదు కావడం, ఓటు హక్కును వినియోగించుకోవడమని తెలిపారు. ఓటు వేయడం ద్వారానే మీ వాయిస్ ను ప్రభుత్వానికి చేర్చవచ్చుతన్నారు.ర్యాలీలో పాల్గొన్న అందరూ ఓటర్ ప్రమాణం తీసుకున్నారు. ఓటరు నమోదు మరియు ఎన్నికల ప్రక్రియలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన వారికి కలెక్టరు చేతుల మీదుగా అవార్డులు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి, స్థానిక సంస్థల అదనపు కలెక్టరు గంగాధర్, మున్సిపల్ కమిషనర్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు, రెవెన్యూ డివిజన్ అధికారి కృష్ణారెడ్డి, ఎంపీడీవో నవీన్‌కుమార్, ఇతర అధికారులు, పట్టణ ప్రజలు, విద్యార్థులు పాల్గొన్నారు.



ప్రశ్నించే గొంతుక నవతెలంగాణ

నవతెలంగాణ-చింతపల్లి

ప్రశ్నించే గొంతుక నవతెలంగాణ పత్రిక అని పలువురు నాయకులు అన్నారు. శనివారం మండలంలోని కురుమేడి ఎక్స్ రోడ్‌లో అలంపల్లి నరసింహ కాంప్లెక్స్‌లో దగ్గర నవతెలంగాణ క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎప్పటికప్పుడు ప్రజా సమస్యలను వెలికి తీసి ప్రభుత్వానికి, అధికారులకు ఒక వారధిగా ఉన్న దినపత్రిక నవతెలంగాణ దినపత్రికనే అన్నారు. ప్రజా పోరాటంలో ముందుండి ప్రజా సమస్యలు ఎప్పటికప్పుడు ప్రజలకు తెలియజేసే ఏకైక దినపత్రిక నవతెలంగాణ దినపత్రికను అన్నారు.ఈ కార్యక్రమంలో దళిత మోర్చా జిల్లా మాజీ ఉపాధ్యక్షులు, మాల మహానాడు మండల కన్వీనర్ గాదరి జంగయ్య, అలంపల్లి నరసింహ కాంప్లెక్స్ యజమాని అలంపల్లి శేఖర్, గౌడ సంఘం జిల్లా నాయకులు అనంతుల మల్లేష్ గౌడ్ , కాంగ్రెస్ నాయకులు కేతావత్ కిషన్ నాయక్, శేఖర్ గౌడ్, మైనార్టీ సెల్ నాయకులు బురానుద్దీన్, బోడియ నవ తెలంగాణ రిపోర్టర్ జెల్లా నరసింహ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



ప్రతిభ కనబరిచినప్పుడే గుర్తింపు వస్తుంది

నవతెలంగాణ-కొండమల్లేపల్లి

విద్యలో విద్యార్థులు వారిలో దాగి ఉన్న సృజనాత్మక విద్యను వెలికి తీసి ప్రతిభ కనబరిచినప్పుడే విద్యార్థులకు, ఉపాధ్యాయులకు, పాఠశాలకు మంచి గుర్తింపు వస్తుందని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆర్. నాగేశ్వరరావు నాయక్ అన్నారు. ఈనెల 24వ తేదీన జిల్లాలో విద్యాశాఖ ఆధ్వర్యంలో జిల్లా విద్యా శిక్షణ సంస్థ డైట్ కార్యాలయం లో డ్రగ్స్ మాదకద్రవ్యాల వాడకానికి వ్యతిరేకంగా జిల్లాస్థాయిలో ఉన్నటువంటి ప్రభుత్వ ఉన్నత పాఠశాలల విద్యార్థులకు నిర్వహించిన ఉపన్యాస, వ్యాసరచన, పాటల పోటీల్లో కొండమల్లేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన నలుగురు విద్యార్థులు పాల్గొన్నారు. ఇందులో ముగ్గురు విద్యార్థులు బొడ్డుపల్లి స్పందన ఉపన్యాసంలో జిల్లా ప్రథమ స్థానంలో ప్రతిభ కనబరచగా, పాఠశాలకు చెందిన మహిమ నిషాద్, అలేఖ్యలు వ్యాసరచన, పాటల పోటీల్లో జిల్లా ద్వితీయ స్థాయిలో ప్రతిభ కనబరిచారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులను శనివారం పాఠశాల ఆవరణలో ప్రధానోపాధ్యాయులు, ఆర్. నాగేశ్వరరావు నాయక్, ఉపాధ్యాయులు విద్యార్థులకు నోటు పుస్తకాలను బహుమతిగా అందజేసి విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు జనార్ధన్ రెడ్డి, జాను నాయక్, శ్రీధర్ ,బాలాజీ, అంజయ్య, సరస్వతి ,సువర్ణ, అనురాధ, స్వాతి, కవిత, ప్రభావతి, గీతాంజలి, నీరజ, రాధిక, తదితర ఉపాధ్యాయులు విద్యార్థులను అభినందించారు.

రైతు భరోసా కోసం దరఖాస్తు చేసుకోవాలి

నవతెలంగాణ-కొండమల్లేపల్లి



కొత్తగా పట్టా పాస్ బుక్కు పొందినటువంటి ప్రతి రైతు కూడా ప్రభుత్వం అందించేటటువంటి వ్యవసాయ పెట్టుబడి సాయం, రైతు భరోసా కోసం దరఖాస్తు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి జానకి రాములు అన్నారు. శనివారం కొండమల్లేపల్లి పట్టణంలోని రైతు వేదిక నందు రైతులకు ఏర్పాటు చేసిన దరఖాస్తు కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ జనవరి ఒకటవ తేదీ ఒకటో నెల 2025 లోపు పట్ట పొందినటువంటి ప్రతి రైతు కూడా అర్హులని రైతులు పట్టా పాస్ బుక్, ఆధార్ కార్డు జిరాక్స్ ఫారం ను జత చేసి స్థానిక రైతు వేదిక నందు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ సురేష్, రైతులు తదితరులు పాల్గొన్నారు

ప్రతి జర్నలిస్టుకూ అండగా టీయూడబ్ల్యూజే

నవతెలంగాణ-మునుగోడు

ప్రతి జర్నలిస్టుకు టీయూడబ్ల్యూజే అండగా ఉంటుందని టీయూడబ్ల్యూజే నల్గొండ జిల్లా ఉపాధ్యక్షుడు పోలగోని లక్ష్మీకాంత్ అన్నారు.ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురై మునుగోడు మండల కేంద్రంలోని స్వగృహంలో విశ్రాంతి తీసుకుంటున్న చండూరు మండల నమస్తే తెలంగాణ విలేకరి వరికుప్పల సురేష్ ను టీయూడబ్ల్యూజే 143 జిల్లా కమిటీ సూచన మేరకు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు పోలగొని లక్ష్మీకాంత్ శనివారం పరామర్శించారు. ఈ సందర్భంగా పండ్లు,బ్రెడ్ ప్యాకెట్ ను సురేష్ కు అందజేసి మాట్లాడుతూ ఆపదలో ఉన్న ప్రతి జర్నలిస్టు కు సంఘం అండగా ఉంటుందని స్పష్టం చేశారు.ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలకు నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే 143 సంఘం మండల నాయకులు కోడి రాములు, మేడి అశోక్,దుబ్బ అనిల్, జిట్టగోని వెంకటేష్ పాల్గొన్నారు.

నైతిక విలువలతో కూడిన రాజకీయాలు చేయాలి

- **నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం**

నవతెలంగాణ-చిట్యాల



నైతిక విలువలతో కూడిన రాజకీయాలు చేస్తేనే రాజకీయ నాయకులకు మనుగడ ఉంటుందని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. చిట్యాల పట్టణ కేంద్రంలోని ముప్ప మల్లారెడ్డి ఫంక్షన్ హాల్ లో శనివారం మున్సిపల్ కార్యవర్గం పదవీకాలం పూర్తి అయిన సందర్భంగా ఏర్పాటు చేసిన వీడ్కోలు కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. మున్సిపల్ చైర్మన్ కౌన్సిలర్ ల పదవీకాలం పూర్తి అయినా పదవికే విరామం తప్ప,ప్రజా సేవకు కాదన్నారు. కమ్యూనిస్టులకు ఏ పదవులు లేకున్నా నిరంతరం ప్రజల కొరకు పనిచేస్తారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. పదవీకాలం పూర్తి అయిన నిరంతరం ప్రజలతో ఉంటూ ప్రజా సమస్యలు పరిష్కరిస్తూ రాబోయే ఎన్నికల్లో చిట్యాల మున్సిపాలిటీలోని అన్ని వార్డులలో కాంగ్రెస్ పార్టీని గెలిపించే విధంగా కృషి చేయాలని కోరారు .మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి మాట్లాడుతూ ఐదు సంవత్సరాలుగా పట్టణాన్ని అన్ని విధాల అభివృద్ధి చేశామని అన్నారు. అనంతరం మున్సిపల్ చైర్మన్, కౌన్సిలర్లకు మెమెంటోలను బహుకరించి శాలువాలతో ఎమ్మెల్యే వీరేశం ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మెన్ నర్రా వినోద మోహన్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ వీరేందర్ ,మున్సిపల్ వైస్ చైర్మెన్ కూరెళ్ళ లింగస్వామి కాంగ్రెస్ నాయకులు కాటం వెంకటేశం, నర్రా మోహన్ రెడ్డి, జడల చిన్న మల్లయ్య యాదవ్, వనమా వెంకటేశ్వర్లు, మారగోని అంజనేయులు, పాటి మాధవరెడ్డి, ఏర్పుల పరమేష్ ,ఎద్దులపూరి కృష్ణ ఏళ్ల చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా పోరాటాలకు సీపీఐ(ఎం) సిద్ధం

నవతెలంగాస-చిట్యాల



ప్రజా పోరాటాలకు, ఆందోళనలు ఉధృతం చేయడానికి సీపీఐ(ఎం) సిద్ధం అవుతున్నట్లు ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్ అన్నారు.సంగారెడ్డి లో 25 వ తేదీన జరిగే బహిరంగ సభ,26,27,28 తేదీలలో జరిగే ఆ పార్టీం రాష్ట్ర మహాసభల ప్రారంభ సూచకంగా చిట్యాల మండల కేంద్రంలో శనివారం ఏర్పాటు చేసిన పార్టీ జెండాను ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. రాష్ట్ర మహాసభకు ప్రతినిధులుగా తనతోపాటు ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు అవిశెట్టి శంకరయ్య ,జిట్ట సరోజ హాజరు కానున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు అవిశెట్టి శంకరయ్య, సరోజ, మండల నాయకులు అరూరి శ్రీను,నెలికంటి నర్సింహా, ఐతరాజు నర్సింహా, యాదయ్య, గుడిసె లక్ష్మీనారాయణ, పంది నరేష్,జిట్ట స్వామి, కందగట్ల గణేష్, అక్కెనపల్లి నాగయ్య, వివిధ ప్రజా సంఘాల నాయకులు మహేష్, కిశోర్, రమేష్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

కౌండిన్య అసోసియేషన్ ఆఫ్ నార్త్ అమెరికా సేవలు అభినందనీయం

నవతెలంగాణ-మోటకొండూరు



తెలంగాణ రాష్ట్రంలో కల్లుగీత కార్మిక కుటుంబాలలో అత్యంత దుర్భరమైన జీవితాలు గడుపుతున్న గీత కార్మిక కుటుంబాలకు తమ సంస్థ ద్వారా ఆర్థిక సహకారం అందించి చేయూత అందిస్తున్న కౌండిన్య అసోసియేషన్ ఆఫ్ నార్త్ అమెరికా సంస్థ సేవలు చాలా అభినందనీయమని యాదాద్రి భువనగిరి జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్ సెగ్గెమ్ సైదులు, కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బొలగాని జయరాములు అన్నారు. శనివారం మోటకొండూరు మండలకేంద్రంలో గౌడ సంఘం కార్యాలయంలో సంఘం అధ్యక్షుడు గాజుల బాలరాజుగౌడ్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. సమావేశంలో కౌండిన్య అసోసియేషన్ ఆఫ్ నార్త్ అమెరికా సంస్థ పిలుపుమేరకు గీత కార్మికులు సంఘం సంస్థ సగం డబ్బులు చెల్లించి గీత కార్మికులకు చేయించిన గ్రూప్ ఇన్సూరెన్స్ బీమా పథకానికి సంబంధించిన బాండులను వారి చేతుల మీదుగా అందించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో వారు ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడుతూ కౌండిన్య అసోసియేస్ ఆఫ్ నార్త్ అమెరికా సంస్థ వారు చేతి వృత్తులలో అత్యంత ప్రమాదకరమైన వృత్తి కల్లు గీత వృత్తి అని ఇట్టి వృత్తిలో గత్యంతరం లేక కల్లు గీత కార్మికులు తమ జీవనోపాధి కోసం పనిచేస్తున్నారని వృత్తి చేస్తున్న క్రమంలో ప్రమాదవశాత్తు తాటిచెట్టు పై నుండి కిందపడి చాలామంది గీత కార్మికులు మృతి చెందడం తీవ్ర గాయాలతో మంచానికే పరిమితమవుతున్నారన్నారు.దీంతో వారి కుటుంబాలు చాలా దీనావస్థలో ఉంటున్నాయన్నారు.ప్రభుత్వాలు ఇవ్వాల్సిన ఎక్స్‌గ్రేషియాలో మంజూరైన ఏండ్ల తరబడి నిధులు కేటాయించకపోవడంతో నిరీక్షించాల్సి వస్తుందన్నారు.కౌండిన్య అసోసియేషన్ ఆఫ్ నార్త్ అమెరికా సంస్థ బాధ్యుడు నాతి గణేష్ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పోస్టాఫీస్‌లో ప్రమాద గ్రూప్ ఇన్సూరెన్స్ స్కీమ్‌ను కల్లు గీత కార్మికులు ఉపయోగించుకొని వారి కుటుంబాలకు భద్రత భరోసా కల్పించేలా ప్రయత్నం చేయాలని కౌండిన్య అసోసియేషన్ ఆఫ్ నార్త్ అమెరికా ప్రతినిధి నాది గణేష్ చెప్పారు.అదే ఉద్దేశంతో ఈరోజు మండల కేంద్రంలో యాదాద్రి భువనగిరి జిల్లాలోనే ప్రథమంగా గీత కార్మికులకు ఇన్సూరెన్స్ స్కీమును ప్రారంభిస్తున్నామని తెలియజేశారు. వారిని కల్లుగీత కార్మికుల పక్షాన హృదయపూర్వక ధన్యవాదాలు అభినందనలు తెలియజేస్తున్నామని తెలిపారు.ఈ సమావేశంలో సంఘం ఉపాధ్యక్షుడు లోడే ఉప్పలయ్య కార్యదర్శి వంగాల స్వామి. వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ తండ పాండురంగం.డైరెక్టర్లు గాదేగాని నర్సింహులు. రుద్రబోయిన మల్లేశ్ సభ్యులు లోడే మల్లేష్ లోడే యాదగిరి. తండ రాములు బొల్లెపల్లి సత్తయ్య బొలగాని జహంగీర్. సీస ఇస్తారి.గడ్డం జహంగీర్ గడ్డం శ్రీను రుద్రబోయిన బాల నరసయ్య. దూడల శ్రీనివాస్. వంగాల నాగరాజు బొలగాని శేఖర్. తదితరులు పాల్గొన్నారు.

వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలను కచ్చితంగా పాటించాలి

నవతెలంగాణ-రామన్నపేట



వాహనదారులు, బాటసారిలు, ప్రజలు ట్రాఫిక్ నిబంధనలు కచ్చితంగా పాటించాలని భువనగిరి జిల్లా మోటర్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ ఆనంద్‌శ్యామ్ ప్రసాద్ సూచించారు. రామన్నపేట మండలకేంద్రంలోని డోన్ బోస్కో హైస్కూల్లో జాతీయ రోడ్డు భద్రతా వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సందర్భంగా విద్యార్థులకు అవగాహనా సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థి దశలోనే రోడ్డు భద్రత నిబంధనలపై విద్యార్థులు అవగాహన పెంచుకోవాలని సూచించారు.స్కూల్ బస్సు ఎక్కేటప్పుడు, దిగేటప్పుడు రోడ్డుపైన నడిచేటప్పుడు జాగ్రత్తగా ఉండాలన్నారు.అనంతరం ట్రాఫిక్ నిబంధనలను పోస్టర్‌ను ఆవిష్కరించారు.మండలకేంద్రంలో విద్యార్థులు, పోలీస్ సిబ్బంది ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి జ్యోతి, డిప్యూటీ ఎంఈవో శ్రీనివాస్‌రెడ్డి, సీఐ ఎన్.వెంకటేశ్వర్లు, ఎస్సై పి.మల్లయ్య, పాఠశాల కరస్పాండెంట్ చిట్టి నాయుడు, స్కూల్ ప్రిన్సిపాల్ పిఎస్ జనార్ధన రావు, ఇన్‌చార్జి హీన, విజయలక్ష్మి, ఎస్డి ఖదీర్, పిఈటి శ్రీకాంత్, బోధన, బోధనేతర సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

గుట్ట సమగ్రాభివృద్ధికి కృషి

- **ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య**

నవతెలంగాణ-యాదగిరిగుట్ట



యాద గిరి గుట్ట మున్సిపల్ సమగ్ర అభివృద్ధి కి కృషి చేస్తామని ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు. శని వారం జరిగిన మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో ఆయన మాట్లాడారు ఐదేండ్లు పూర్తి చేసుకున్న యాదగిరిగుట్ట మున్సిపల్ చైర్మెన్, కౌన్సిలర్లకు ఆయన ధన్యవాదాలు తెలియజేశారు.ఈ సందర్భంగా పలు అంశాలను ఈ సమావేశంలో ప్రవేశపెట్టారు.అనంతరం యాదగిరిగుట్ట పట్టణంలో పలు సమస్యలను మున్సిపల్ కౌన్సిలర్లు ఎమ్మెల్యే దృష్టికి తీసుకొని వెళ్లగా వెంటనే వాటిని అధికారుల తో మాట్లాడి సమస్యలను పరిష్కరిస్తార మన్నారు.అనంతరం మీడియాతో మాట్లాడుతూ యాదగిరిగుట్ట మున్సిపాలిటీలో వాటర్ సమస్య పారిశు ధ్యం పైన ఎప్పటికప్పుడు,సందర్శించడంతో పాటు సమస్యలను పరిష్కరించాలన్నారు.గుట్ట పట్టణంలోని మూడవ వార్డులో గుంతను పూడ్చివేయాలని అధికారులకు తెలిపారు. తదుపరి కార్యచరణ వసతుల కోసం తీర్మానం చేయడం జరిగిందన్నారు. స్వామివారి ఆశీస్సులతో వచ్చే ఎలక్షన్స్ వరకు ఇప్పుడున్న కౌన్సిలర్లు బాధ్యతా యుతంగా పనిచేయాలన్నారు. పాతగుట్ట, యాదగిరి పల్లి,అభివృద్ధి జరిగే విధంగా చర్యలు తీసుకుంటు న్నామన్నారు. యాదగిరిగుట్టలో మూడు చెరువులను నింపడం,ఎండాకాలం నీళ్ల ఎద్దడి రాకుండా,.మిషన్ భగీరథ కోసం. రూ.210 కోట్లతో నూతంగా పైప్‌లైన్ వేయడం ద్వారా,మార్చి ఏప్రిల్ వరకు ,నీళ్ల వస్తాయన్నారు.రాబోయే రోజుల్లో మున్సిపల్ నూతన భవనం నిర్మాణం కాబోతుందిన్నారు,గాంధీ నగర్ నుండి యాదగిరిపల్లి వరకు రోడ్డు నిర్మాణం అవుతుందన్నరు. 26 జనవరి సందర్భంగా ఇందిరమ్మ ఇల్లు, రేషన్ కార్డులు, ఆత్మీయ భరోసా, రైతు భరోసా, పథకాలను, ప్రతి మండలంలో ఒక గ్రామాన్నికి ఎంపిక చేసి యూనిట్ గా పథకాలను అందజేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ ఎరుకుల సుధ హేమేందర్‌గౌడ్, కమిషనర్ అజయ్ కుమార్‌రెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్లు,కో ఆప్షన్ సభ్యులు పాల్గొన్నారు

నాలుగు సంక్షేమాలకు 4,488 దరఖాస్తులు

- **ఇందిరమ్మ ఇండ్లకే 2,021 దరఖాస్తులు**

నవతెలంగాణ-మునగాల



మండలలలో నిర్వహించిన ప్రజా పాలన గ్రామసభలలో ప్రజలు సంక్షేమపథకాల కోసం ఇబ్బడి ముబ్బడిగా దరఖాస్తులు చేసుకు న్నారు.నాలుగు సంక్షేమపథకాల కోసం 4వేల488 మంది దరఖాస్తులు చేసుకున్నారు.అత్యధికంగా ఇందిరమ్మ ఇండ్ల కోసం 2021మంది దరఖాస్తులు ఇచ్చారు.నాలుగు రోజులుగా గ్రామాల్లో నిర్వహిస్తున్న సభలు శుక్రవారంతో ముగిశాయి.అన్ని గ్రామాల నుంచి ఇందిరమ్మ ఇండ్లు,రేషన్ కార్డులు. ఇందిరమ్మ, ఆత్మీయ భరోసా కోసం వందల సంఖ్యలో దరఖాస్తులు ఇచ్చారు.మరి కొంతమంది రైతులు రైతు భరోసా కోసం దరఖాస్తులు అందించారు.మండలం లోని 22గ్రామ పంచాయతీలలో అత్యధికంగా పేదలు ఇందిరమ్మ ఇండ్ల కోసం దరఖాస్తులు చేసుకున్నారు.ఇంకా ఇంచు మించుగా అదే స్థాయిలో ఆత్మీయ భరోసా రేషన్ కార్డులకు కూడా దరఖాస్తులు చేసుకున్నారు.గ్రామాల వారిగా దరఖాస్తుల వివరాలను పరిశీలించి చూస్తే ఆకుపాములలో ఆత్మీయ భరోసాకు 23, కొత్తగా రేషన్‌కార్డుల కోసం 77,ఇందిరమ్మ ఇండ్ల కోసం 31 మంది దరఖాస్తులు చేసుకున్నారు.ఇంకా ఈదులవాగుతండాలో ఆత్మీయ భరోసాకు 1,రేషన్ కార్డులకు9, ఇండ్ల కోసం 20 దరఖాస్తులు ఇచ్చారు.కోదండ రామాపురంలో ఆత్మీయ భరో సాకు 90. రేషన్‌కార్డులకు 27 ఇండ్ల కోసం44 దరఖాస్తులు ఇచ్చారు.నారాయణగూడెంలో ఆత్మీయ భరోసాకు 127.రేషన్‌కార్డులకు నలుగురు ఇండ్ల కోసం 128 మంది దరఖాస్తు చేసుకున్నారు.నేలమర్రిలో ఆత్మీయ భరోసాకు 40.రేషన్ కార్డులకు43. ఇళ్ల కోసం 34మం ది దరఖాస్తులు ఇచ్చారు.విజయ రాఘవాపురంలో రైతు భరోసా కోసం ఒకరు.ఆ త్మీయ భరోసాకు 37,రేషన్‌కార్డులకు16 మంది, ఇండ్ల కోసం ం 9మంది దరఖాస్తులు చేసుకున్నారు.

ఈ నెల 22 నిర్వహించిన ప్రజాపా లన గ్రామ సభలో ఆరు గ్రామాల్లో అధికారులు దరఖాస్తును స్వీకరించారు.గ్రామాల వారిగా దరఖాస్తు వివరాలు ఇలా వున్నాయి. నర్సిం హాపురం లో రైతు బంధు కోసం 11 మంది. ఆత్మీయ భరోసాకు 83 మంది.ఇందిరమ్మ ఇళ్లకు 64. రేషన్ కార్డుల కోసం 53 మంది. దరఖాస్తులు చేసుకున్నారు.ముకుందాపురంలో రైతుబంధుకు8 మంది,ఆత్మీయ భరోసా కోసం16మం ది.ఇందిమ్మ ఇళ్లకు62.రేషన్ కార్డు ల కోసం 21 మంది దరఖాస్తులు ఇచ్చారు. కృష్ణానగర్‌లో ఆత్మీయ భరోసాకు 49మంది. ఇందిరమ్మ ఇండ్లే కోసం 35.రేషన్ కార్డులకు10 మంది దరఖాస్తులు చేసుకున్నా రు.మాధవరంలో ఆత్మీయ భరో సాకు 65మంది, ఇందిరమ్మ ఇళ్లకు 75మంది.రేషన్ కార్డులకు59మంది దరఖాస్తులు ఇచ్చారు.రేపాలలో రైతుబంధుకు 7గురు, ఇందిర మ్మ ఇళ్ల కోసం 98 మంది. రేషన్ కార్డుల కోసం 40 మంది దరఖాస్తులు అందించారు.ఇంకా సీతాన గరంలో ఆత్మీయ భరోసాకు 15 మంది.ఇందిరమ్మ ఇండ్లకు 36మంది, రేషన్ కార్డులకు18మంది దరఖాస్తులు ఇచ్చారు.

ఈ నెల23న ఐదు గ్రామాల్లో నిర్వహించిన గ్రామసభలో గ్రామాలో ఇచ్చిన దరఖాస్తులు ఈ విధంగా వున్నాయి. బరాఖత్‌గూడెంలో రైతు భరోసా కు2.ఆత్మీయ భరోసాకు45.ఇందిరమ్మ ఇండ్లకు 158 మంది,రేషన్ కార్డులకు 69మంది దరఖాస్తు చేసుకోగా గణపవరంలో రైతు భరోసా కు ఆరుగురు, ఆత్మీయభరోసాకు27, ఇండ్ల కోసం 73, రేషన్ కార్డులకు 53మంది దరఖాస్తులు ఇచ్చారు.ఇంకా కలకోవలో రైతు భరోసాకు 16,ఆత్మీయ భరోసాకు12, ఇండ్లకు 121, రేషన్‌కార్డుల కొరకు 95మంది దరఖాస్తులు చేసుకున్నారు.తాడువాయిలో రైతు భరోసాకు 46,ఆత్మీయ భరోసాకు 270 మంది, ఇందిరమ్మ ఇండ్లకోసం 296 మంది,రేషన్ కార్డు కోసం 34మంది దరఖాస్తులు అందించారు.ఇంకా నర్సింహులగూడెంలో రైతు భరోసాకు 7గురు,ఆత్మీయ భరోసాకు 20, ఇండ్ల కోసం 93, రేషన్ కార్డుల కొరకు 34మంది దరఖాస్తులు చేసుకున్నారు.

చివరిరోజు ఈ నెల 24న జరిగిన గ్రామసభలో కొక్కిరేణిలో రైతు భరోసాకు 2, ఆత్మీయ భరోసాకు 42, ఇండ్లకు 38, రేషన్‌కార్డుల కో సం 17మంది దరఖాస్తులు ఇచ్చారు.తిమ్మారెడ్డిగూడెంలో రైతు భరోసాకు 5, ఆత్మీయ భరోసాకు 60, ఇండ్ల కోసం 73,రేషన్ కార్డుకు 38 మంది దరఖాస్తులు చేసుకున్నారు.మునగాల మండలకేంద్రంలో రైతు భరోసాకు 21,ఆత్మీయ భరోసాకు 62మంది,ఇందిరమ్మ ఇండ్ల కోసం 418,రేషన్ కార్డల కోసం 230మంది దరఖాస్తులు ఇచ్చారు. వెంకట్రాపురంలో రైతు భరోసాకు ఒకరు,ఆత్మీయ భరోసాకు 44, ఇండ్ల కోసం 49,రేషన్‌కార్డులకు 32 మంది దరఖాస్తులు ఇచ్చారు.జగన్నాధపురంలో రైతు భరోసాకు 5, ఆత్మీయ భరోసాకు 87,ఇండ్లకు 66, రేషన్‌కార్డుల కోసం 13మంది దర ఖాస్తులు అందించారు. మండలంలో అన్ని గ్రామాల నుంచి ఇందిరమ్మ ఇండ్ల కోసం 2021 మంది,ఆత్మీయ భరోసాకు 1269 మంది,రేషన్ కార్డుల కొరకు1058, రైతుభరోసాకు 140మంది దరఖాస్తులు చేసుకున్నట్లు అధికారులు తెలిపారు.

లబ్దిదారుల ఎంపిక నిరంతర పక్రియ
ఎంపీడీఓ దీన్‌దయాల్

లబ్దిదారుల ఎంపిక నిరంతర పక్రియ, ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు.అర్హులంతా దరఖాస్తు చేసుకోవాలి.

అంబేద్కర్ చిత్రపటం లేకుండా జెండా ఎగురవేస్తే చర్యలు తీసుకోవాలి

మోత్కూర్ : వివిధ ప్రయివేట్ కార్యాలయాల్లో, సోషల్ ఆర్గనైజేషన్స్‌తో పాటు వివిధ రాజకీయ పార్టీ కార్యాలయాల ముందు డాక్టర్ బీఆర్.అంబేద్కర్ ఫొటో లేకుండా జాతీయ జెండాలు ఎగురవేస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు దాసరి తిరుమలేష్ అన్నారు.శనివారం ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో గడ్డం సాయిరామ్, దాసరి నరేష్, జిట్ట సాయికుమార్, గడ్డం స్వామి, దాసరి నవీన్‌కుమార్, కందుకూరి సురేందర్, తదితరులు పాల్గొన్నారు.

కిషన్‌రెడ్డి ఆరేండ్లు కేంద్రమంత్రిగా ఉండి తెలంగాణకు ఏం చేశారు

భువనగిరి: కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి పదేండ్లు కేంద్రమంత్రిగా ఉండి తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కోసం ఎన్ని నిధులు తెచ్చావు..? తెలంగాణ రాష్ట్రానికి ఏమైనా కొత్త ప్రాజెక్టు తీసుకువచ్చారా..? అని కాంగ్రెస్ సీనియర్ నాయకులు భువనగిరి మున్సిపల్ మాజీ చైర్మెన్ బర్రె జహంగీర్ అన్నారు. శనివారం ఆయన విలేకర్లతో మాట్లాడారు. బీఆర్ఎస్ నాయకులతో లోపాయికారీ ఒప్పందం కుదుర్చుకొని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి పనిచేస్తున్నారని ఆరోపించారు. సీఎం రేవంత్‌రెడ్డి తెలంగాణ రాష్ట్రాన్ని ప్రపంచ ఆర్థిక దిగ్గజాల ముందు ఉంచి రూ. లక్ష 79 వేల కోట్ల పెట్టుబడులు తీసుకువస్తే కిషన్‌రెడ్డికి ఏం నొప్పి అని విమర్శించారు. బీఆర్ఎస్ పాటనే కిషన్‌రెడ్డి పాడుతున్నారని, ఆయన తీరును ఖండించారు.

బెస్ట్ కంప్యూటర్ ఆపరేటర్ అవార్డు అందుకున్న రాజశేఖర్‌గౌడ్

రాజపేట: రాజపేట తహసీల్దార్ కార్యాలయంలో కంప్యూటర్ ఆపరేటర్‌గా విధులు నిర్వర్తిస్తున్న సుధగాని రాజశేఖర్‌గౌడ్ బెస్ట్ ఎలక్షన్ కంప్యూటర్ ఆపరేటర్ అవార్డు అందుకున్నారు.శనివారం 15వ, జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా కలెక్టర్ హనుమంతరావు చేతుల మీదుగా ఈ అవార్డు రాజశేఖర్ అందుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు (రెవెన్యూ)కలెక్టర్ వీరారెడ్డి, అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు), ఆర్డీవో ఇతర అధికారులు పాల్గొని రాజశేఖర్ ను అభినందించారు. తహసీల్దార్ దామోదర్,ఇతర అధికారులు, ఉద్యోగులు, జర్నలిస్టుల ఫోరం మండల అధ్యక్షులు ఉప్పల రమేష్ రాజశేఖర్‌ను అభినందించారు.

క్యాలెండర్ ఆవిష్కరణ

పెద్దవూర: మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం లో శనివారం పెద్దవూర మండల కుమ్మర శాలివాహన సంఘం 2025 నూతన సంవత్సర క్యాలెండర్ ను తహసీల్దార్ సరోజ పావని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాధార బిక్షపతి తో కలిసి ఆవిష్కరణ చేశారు. ఈసందర్భంగా తహసీల్దార్ ను శాలువ, పూల బుకే కే ఘన సన్మానంచేశారు. ఈ కార్యక్రమంలో వెలిజాల వెంకన్న, చిట్టి మల్ల దశరథ,చిట్టి మల్ల ఆంజనేయులు,నిమ్మన గొటి శ్యాంప్రసాద్, సురేష్, శ్రీకాంత్, సలికంటి వెంకటయ్య, చిట్టిమల్ల చిరంజీవి, కోమండ్ల సైదయ్య, కోమండ్ల శివకుమార్, కోటఅంజి, తదితరులు ఉన్నారు.

ఉత్తమ బీఎల్ఓలుగా ప్రశంసా పత్రం

తుంగతుర్తి: జాతీయ ఓటరు దినోత్సవాన్ని పురస్కరించుకొని తుంగతుర్తి మండలంలో ఐదుగురు అంగన్వాడి టీచర్లకు నిబద్ధతతో విధులు నిర్వహించినందుకుగాను ఉత్తమ బీఎల్ఓగా ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. ఈ మేరకు శనివారం జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ చేతులమీదుగా ఉత్తమ బీఎల్ఓ అవార్డులు ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. ప్రశంసా పత్రం అందుకున్న వారిలో అంగన్వాడి టీచర్లు ఏ అనిత,కే మంగమ్మ, కే అమృత, జి శోభ, డి ఉమామహేశ్వరి, సిహెచ్ రజిత లు ఉన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మేము చేసిన సేవలను గుర్తించి అవార్డుకు ఎంపిక చేసిన అధికారులకు, అందుకు సహకరించిన సీడీపీఓకు, ప్రజలకు, మా సహచర అంగన్వాడి టీచర్లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

కంకణాల ఇంట వివాహ వేడుకకు తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ కు ఆహ్వానం

చింతపల్లి : హైదరాబాద్ తుర్కయంజాల్ పరిణయ కన్వెన్షన్ లో ఫ్రిబ్రవరి 02 న బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కంకణాల ప్రవీణ వెంకట్ రెడ్డి కుమార్తె సౌమ్య అనిల్ వెంకట్‌రెడ్డి వివాహ వేడుకకు కుటుంసమేతంగా హాజరై వధూవరులను ఆశీర్వదించాలని కోరుతూ.. తెలంగాణ రాష్ట్ర తొలి సీఎం కల్వకుంట్ల చంద్రశేఖరరావుకు మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్‌తో కలిసి బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు వెంకట్‌రెడ్డి వివాహశుభలేఖను అందజేశారు.

ఎంజీయూ మూడో సెమిస్టర్ పరీక్షలు వాయిదా

నార్కట్‌పల్లి : జనవరి 30 నుండి జరగవలసిన మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయ పరిధిలోని పీజీ ,లా, ఎంసీప పరీక్షలను ఫిబ్రవరి 8 నుండి నిర్వహించనున్నట్లు సి ఓ ఈ ఉపేందర్ రెడ్డి తెలిపారు. గతంలో జరిగిన పోటీ పరీక్షల కారణంగా పరీక్షల కొరకు సమాయత్తానికి కొంత సమయం కావాలంటూ విద్యార్థుల అభ్యర్థన మేరకు వాయిదా వేశామన్నారు. పీజీ మూడవ సెమిస్టర్, ఎంబీఏ, ఎంబీఏ టిటిఎం, ఐ ఎంబీఏ మూడవ సెమిస్టర్, లా మూడు సంవత్సరాలు ఐదు సంవత్సరాల కోర్సుల్లో ఒకటి, మూడు ,ఐదు ,ఏడు సెమిస్టర్ల పరీక్షలు, ఐపీసీ, ఎంసీప ,మూడు సెమిస్టర్ పరీక్షలను వాయిదా వేసినట్లు ఆయన తెలిపారు.

21వ అఖిల భారత పశుగణన ను విజయవంతం చేయాలి

పెద్దవూర: తెలంగాణ ప్రభుత్వం నిర్వహిస్తున్న అఖిల భారత పశుగణనను విజయవంతం చేయాలని మండల పశు వైద్యాధికారులు నులక నాగార్జున్ రెడ్డీ, చంద్రబాబు అన్నారు. 21 వ అఖిల భారత పశు గణన సందర్భంగా శనివారం మండలకేంద్రంలో పశుగణన నిర్వహించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో వెటర్నరీ అసిస్టెంట్ కవిత, గోపాల మిత్రలు కల్లూరీ మధు, గాలి లింగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

'చెయ్యి తడిపితేనే సర్టిఫికెట్లు'

దేవరకొండటౌన్ : మున్సిపాలిటీలోని డెత్ సర్టిఫికెట్ కోసం కాళ్లు అరిగేగా తిరిగిన మున్సిపాలిటీ అధికారులు డెత్ సర్టిఫికెట్ కోసం చెయ్యి తడుపుతూనే తప్ప సర్టిఫికెట్ ఇవ్వని పరిస్థితి నెలకొందని ఎస్ఎఫ్ఐ నాయకులు ఆరోపించారు .జనన మరణ సర్టిఫికెట్ల కోసం నెలల తరబడి తిరిగిన సాకు చెప్పి తప్పించుకుంటున్నారని డబ్బులు ఇస్తనే తప్ప సర్టిఫికెట్ ఇవ్వడం లేదని ఆరోపించారు .మున్సిపాలిటీ అధికారులు మానవత్వంతో ఆలోచించి జననమైన సర్టిఫికెట్లు వారికి అవినీతి పాల్పడకుండా ఇవ్వాలని కోరుతున్నారు.

పేదలకు బియ్యం పంపిణీ

నవతెలంగాణ-మిర్యాలగూడ రూరల్

విశ్వాన పరిచర్య ప్రార్థన బృందం ఆధ్వర్యంలో నిర్వాహకులు, సామాజికి వేత్త ధీరావత్ హన్యానాయక్ మిర్యాలగూడ పరిసర ప్రాంతాల్లో ఉన్న నిరుపేదలకు, వికలాంగులకు బియ్యం, నిత్యావసర వస్తువులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రమాబాయి తదితరులు పాల్గొన్నారు.

ప్రజాస్వామ్యంలో ఓటే వజ్రాయుధం

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ప్రజాస్వామ్యంలో ఓటే వజ్రాయుధమని, ఓటు విలువ తెలుసుకొని సరైనదిశలో ఓటు వినియోగించుకోవాలని, ఆలేరు తహసీల్దారు అంజిరెడ్డి అన్నారు. ఆలేరు మండలకేంద్రంలో గురువారం ఎన్సిసి విభాగం, తహసీల్దారు కార్యాలయం సంయుక్తంగా నిర్వహించిన జాతీయ ఓటరు దినోత్సవంలో ఆయన మాట్లాడారు.ఒత్తిళ్లకు లోనుకాకుండా, డబ్బులకు ప్రలోభ పడకుండా, కుల మత, భాషాపరమైన ప్రభావాలకు లోను కాకుండా ఎన్నికల్లో నిర్భయంగా ఓటు వేయాలన్నారు. ప్రతి ఓటు ప్రజాస్వామ్యంలో ఎంతో విలువైనదన్నారు. జాతీయ రహదారిపై ఎన్సీసీ క్యాడేట్లు ఓటు విలువ తెలుపుతూ ఓటరు అవగాహన ర్యాలీ , మానవహారం నిర్వహించారు.అనంతరం విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం దాసరి మంజుల, ఎన్‌సీసీ అధికారి దూ డల వెంకటేష్, నాయబ్ తహసీల్దార్ అశోక్, ప్రదీప్, ఆర్ఐ పూర్ణ చందర్, సైదా, ఏలక్షన్ సిబ్బంది రాజేష్, కార్తీక్, తేజ, మల్లేష్,శ్రీకాంత్, హరి, బాలయ్య ఉపాధ్యాయులు సత్యనారాయణరెడ్డి, పోరెడ్డి రంగయ్య, పసుపులేటి నరేంద్రస్వామి, పరమేశ్, సైదులు, సత్యనారాయణ, మేఘరాజు, శంకం రెడ్డి, స్వర్ణలత, రోహిణి, రాధిక, శ్రీధర్ పాల్గొన్నారు.

ఆలేరు మండలకేంద్రంలో శ్రీ వెంకటేశ్వర డిగ్రీ కళాశాల లో,జాతీయ ఓటర్ దినోత్సవము, నెహ్రూ యువ కేంద్ర సౌజన్యంతో ,ఆలేరు ఫ్రెండ్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఫ్రెండ్స్ క్లబ్ ఆలేరు అధ్యక్షులు పూల నాగయ్య సమావేశానికి అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా రాష్ట్ర ఉపాధ్యాయ సంఘ నాయకులు, మంద సోమరాజు హాజరై మాట్లాడారు. ఓటు హక్కు ఆవశ్యకత గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ నవీన్‌కుమారు,అధ్యాపక బృందం బాలలక్ష్మి, గోపి, శ్రీకాంత్, పద్మారావు. అనూష, ఫ్రెండ్స్ క్లబ్ సభ్యులు చంద్రకుమార్,అనిల్ పాల్గొన్నారు.

రామన్నపేట: ఓటర్ల దినోత్సవం మండలకేంద్రంలోని శనివారం ఘనంగా ఓటర్ల దినోత్సవాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా తహసీల్దార్ కార్యాలయం ఎదుట తహసీల్దార్ లాల్ బహదూర్ ఓటర్లతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో త ఎంపీడీవో భూక్యా యాకూబ్‌నాయక్, రెవెన్యూ సిబ్బంది ఆర్ఐలు శోభ, రాజేశ్వర్, గాలయ్య, వినిత, స్రవంతి, శైలజ, శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు.

రాజపేట: మండలకేంద్రంలో జాతీయ ఓటర్ల దినోత్సవం డిప్యూటీ తహసీల్దార్ వెంకటేశ్వర్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. అనంతరం ఓటర్లతో సామూహిక ప్రతిజ్ఞ ప్రతిజ్ఞ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆర్ఐ రమేష్, బీఎల్ఓ, ఓటర్లు తదితరులు పాల్గొన్నారు. ఓటర్లతో ప్రతిజ్ఞ బీఎల్ఓ మహేశ్వరి చేపట్టారు.రాజాపేట మండలం బూరుగుపల్లి గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో ఆవరణలో ఓటర్లతో ప్రతిజ్ఞను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల హెచ్ఎం సంతోష్‌కుమారి, బీఎల్ఓ మహేశ్వరి ఏఎన్ఎమ్ మాధవి, ఓటర్లు కర్ణాకర్, శేఖర్, వాణి, సరణ, అఖిల పాల్గొన్నారు.

జాతీయ ఓటర్స్ డే సందర్భంగా మండల కేంద్రంలోని బాలికల ఉన్నత పాఠశాలలో గైడ్ టీచర్ సోషల్ స్కూల్ అసిస్టెంట్ ఉపాధ్యాయురాలు పూల్ల శిరోమణి ఈ వినూత్న మాక్ పోలింగ్ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమానికి ప్రధానోపా ధ్యాయురాలు, ఉపాధ్యాయులందరూ సహకరించడంతో విజయవంతమైంది. ఉదయం నుండి సాయంత్రం వరకు ఈ కార్యక్రమం విద్యార్థుల పూర్తి భాగస్వామ్యంతో ఉత్సాహంగా జరిగింది. మొదటగా మాక్ పోలింగ్ విధానాలను పూల్ల శిరోమణి విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపా ధ్యాయురాలు కిరణ్, ఉపాధ్యాయులు మంజుల, మాధవిలత, పి.శిరోమణి,అనురాధ,జానకి, అండాలు, సరిత ,శిరీషలతో పాటు ప్రిసైడింగ్ ఆఫీసర్‌గా శిరీష, ఏపీవోగా సరిత, పీఓలు నవీన, కావేరి, పావని, పోలీసు అధికారులుగా ఎం.నందిని, రూట్ ఆఫీసర్‌గా బి.నందిని చక్కగా వ్యవహరించారు.వారిని ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయ బృందం అభినందించింది.

పెద్దవూర: భారత రాజ్యాంగం సామాన్యునికి ఇచ్చిన వజ్రాయుధం ఓటు హక్కుఅని తహసీల్దార్ సరోజ పావని అన్నారు. శనివారం జాతీయ ఓటర్లు దినోత్సవం సందర్భంగా మండల కేంద్రం లో విద్యార్థులతో కలిసి నాగార్జున సాగర్ హైదరాబాద్ జాతీయ రహదారిపై ర్యాలీ నిర్వహించారు. అనంతరం విద్యార్థులతో కలిసి మానవహారంగా ఏర్పడి ఓటు హక్కుపై విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ ఓటును ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని, ఓటు ఎవరు అమ్ముకోవద్దని సూచించారు.

నార్కట్‌పల్లి : జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా శనివారం స్థానిక ఎమ్మార్వో ఆఫీస్ నుండి తహసీల్దార్ ఎల్ వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై క్రాంతి కుమార్, నయాబ్ తహసిల్దార్ రామకృష్ణ, ఏఎస్ఐ నర్సిరెడ్డి మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ కె.వి తరుణ్ తదితరులు పాల్గొన్నారు.

నిడమనూరు : ప్రతీ పౌరుడు ఓటు హక్కు పై అవగాహనా కలిగి ఉండాలని తహసీల్దార్ జంగాల క్రిష్ణయ్యా అన్నారు. శనివారం మండల కేంద్రం లో జాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగా మండల కేంద్రం లో అవగాహనా ర్యాలీ నిర్వహించారు. అనంతరం మాట్లాడుతూ ప్రజాస్వామ్యం లో ప్రజా ప్రభుత్వలను ఎన్నుకునే హక్కు ఓటు తోనే సాధ్యమని పేర్కొన్నారు. అనంతరం ర్యాలీ లో పాల్గొన్న విజేతలకు ప్రశంసా పత్రాలను అందజేశారు.ఈ కార్యక్రమం లో ఎంపీడీఓ వెంకటేశం, మండల విద్యాధికారు లావూరి వెంకన్న, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు గౌతమ్ కుమార్, రాజి రెడ్డి, నర్సింహా,తదితరులు పాల్గొన్నారు.

చండూరు : సరైన నేతలను ఎన్నుకుని.. నవ సమాజ స్థాపనకు అవకాశం కల్పించే ఓటు హక్కు అత్యంత విలువైనదని చండూరు తహసీల్దార్ దశరథతెలిపారు. మున్సిపల్ పట్టణంలో,ఎంపీడీవో కార్యాలయంలో శనివారం జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. అర్హత కల్గిన ప్రతి ఒక్కరు ఓటు హక్కు కలిగి ఉండాలన్నారు. జాతీయ ఓటర్ల దినోత్సవ సందర్భంగా ప్రభుత్వ డిగ్రీ కళాశాల, విద్యార్థులతో పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం చౌరస్తాలో వారి చేత ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో సూపరింటెండెంట్ నరసింహ, మాధవ రెడ్డి, సీనియర్ అసిస్టెంట్ శివకుమార్, ఆర్ఐలు శేఖర్, మురళీకృష్ణ, ఏపిఎం పుల్లయ్య, అధికారులు పాల్గొన్నారు.

చిట్యాల : జాతీయ ఓటర్ల దినోత్సవంను పురస్కరించుకొని శనివారం చిట్యాల పట్టణ కేంద్రంలోని జిల్లా పరిషత్ హైస్కూల్ నందు ఓటర్ల ప్రతిజ్ఞ, ముగ్గుల పోటీ నిర్వహించి బహుమతులు ప్రదానం చేశారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ కృష్ణ నాయక్, మండల విద్యాధికారి, ప్రధాపాధ్యాయులు, టీచర్లు, రెవెన్యూ అధికారులు, బీఎల్ఓలు, విద్యార్థులు పాల్గొన్నారు.

వివాహవేడుకల్లో పాల్గొన్న మునిసిపల్ అధికారులు

నవతెలంగాణ-సూర్యాపేట

జిల్లా కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయంలో టెక్నికల్ పర్సన్‌గా పని చేయుచున్న దిడ్ల రంజిత్ కుమార్ ,ప్రవళిక వివాహం క్రిష్ణా జిల్లా అవని గడ్డ ఆర్ సి యమ్ చర్చ్ లో శనివారం జరిగింది. ఈ వివాహ వేడుకల్లో శేరిలింగం పల్లి మున్సిపల్ ఇఇ జి.కె.డి.ప్రసాద్, సూర్యాపేట మున్సిపల్ డి.ఇ.సత్యారావు, సానిటరీ ఇన్స్పెక్టర్ సారగండ్ల శ్రీనివాస్, టీపీఎస్ శశి కుమార్, కోదాడ టిపిఎస్ యం.ప్రసాద్, నల్గొండ ఆర్వో గడుసు శివరాం రెడ్డి, ఏ ఈ తిరుమలయ్య, జూనియర్ అస్సిటెంట్లు యం.డి.గౌసుద్దీన్, ఎస్.ఎస్.ప్రసాద్, ఇండ్ల మనోజ్, యాదగిరి, రామారావు ,మున్సిపల్ కాంట్రాక్టర్స్ అధ్యక్షులు సయ్యద్ జలీల్ పాషా,దాసరి కిరణ్,మోతుకూరి సందీప్, బి.సురేష్ , సైదిరెడ్డి, బాబూజీరావు, ఆరిఫ్ మాజీ జడ్పిటిసి నర్సింగ్ నాయక్ ,నర్సింగ్ హరీష్ ,ఎలగందుల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు.

దేవాలయానికి అభిషేక గంగాళం బహూకరణ

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

పట్టణంలోని శ్రీవారిజాల వేణుగోపాల స్వామి దేవాలయానికి నా ర్కెట్ పల్లి కి చెందిన పసునూరి రమేష్-పద్మ దంపతులు స్వామివారికి అభిషేక గంగాళం (4300) బహూకరించారు ఈ సందర్భంగా దేవాలయ అభివృద్ధి కమిటీ సభ్యులు, చైర్మన్ దోసపాటి ప్రసాద్ వారిని సన్మానించారు ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది భక్తులు తదితరులు పాల్గొన్నారు.

జిల్లా పాస్టర్స్ పెలోషిఫ్ నూతన కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-సూర్యాపేట

జిల్లా పాస్టర్స్ పెలోషిఫ్ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని బిషప్ సి. హెచ్. సాల్మన్ రాజు, రెవ. డా. పి. జాన్ మార్క్ లు తెలిపారు. శనివారం స్థానిక మన్నా చర్చ్ లో జరిగిన సమావేశంలో వారు మాట్లాడారు. కమిటీ అధ్యక్షులు గా రెవ.గడ్డం డేవిడ్ రాజు (హుజూర్నగర్),వర్కింగ్ ప్రెసిడెంట్ గా బిషప్ దుర్గం ప్రభాకర్ (సూర్యాపేట), ఉపాధ్యక్షులు గా రెవ జి. ఆర్. అబ్రాహాము (కోదాడ),ప్రధాన కార్యదర్శి గా బ్రదర్ వి. పి. దానియేలు (తుంగతుర్తి),కోశాధికారి గా రెవ. రెమడాల రూబెన్ (సూర్యాపేట), ఉపాధ్యక్షులుగా బ్రదర్ జాటోత్ డేవిడ్ రాజు, రెవ.అన్నేపాక రవికాంత్,కార్య వర్గ సభ్యులుగా రెవ యం. వి. పీటర్,పాస్టర్ బి.జోసెఫ్, పాస్టర్ పి. సామెల్,సహా కార్యదర్శి గా పాస్టర్ మాతంగి నెహెమ్యా, పాస్టర్ యన్.రాజ్ కుమార్,బ్రదర్ బాబు రావు, రెవ. టి. సైమన్, రెవ ఏర్పుల క్రిస్టోఫర్, పాస్టర్ వి. పిలిఫ్ లను ఎన్నుకొవడం జరిగిందని వివరించారు.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు రెవ. జి. డేవిడ్ రాజు మాట్లాడుతూ నన్ను ఎన్నుకున్న పాస్టర్స్ అందరికి కృతజ్ఞతలు తెలిపారు. క్రైస్తవుల అభివృద్ధి కోసం కృషి చేస్తానని చెప్పారు.ఈ సమావేశంలో రెవ. మిట్టగడుపుల హాజర్య, పాస్టర్ ఇంజమూరి గాబ్రియేల్,రెవ. జి. బాబు రావు,రెవ. వి. యెషయా, రెవ. స్వామి దాసు, రెవ.మీసా దేవసహాయం, రెవ. మేడి పాల్, రెవ. తలకప్పల సుధాకర్ ,నియోజకవర్గం అధ్యక్షులు రెవ. జలగం జేమ్స్, రెవ. డా గుంటూరు శాంతాయ్య, రెవ. రాజబాబు,రెవ గుగులోతు బాలాజీ నాయక్,తలకప్పల దయాకర్, రెవ. ఉటుకూరి రాజు, పాస్టర్ పాతకోటి జాషువా, పాస్టర్ పెదపంగ ఆమోస్ పాస్టర్ పి. కోర్నెలి,బొజ్జ ప్రశాంత్ కుమార్, యల్క ప్రభాకర్, రెవ. టి. కిరణ్ బాబు, బానోత్ సుధాకర్,రెవ. పి.వి. బోయాజ్, పాస్టర్ పాతకోటి దేవదానం తదితరులు పాల్గొన్నారు.



అంగన్‌వాడీలో ఓటర్ల దినోత్సవం

నవతెలంగాణ-మునగాల

మండల కేంద్రంలోని నాల్గో అంగన్‌వాడీ సెంటర్‌లో శనివారం ముగ్గులపోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ వలిగొండ ఆంజనేయులు మాట్లాడుతూ కులం, మతం, జాతి, వర్గం, భాష వంటి ప్రలోభాలకు లోనుకాకుండా ప్రతి ఒక్కరూ నిర్భయంగా ఓటు వేయాలని సూచించారు. అనంతరం విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. ముగ్గుల పోటీల్లో పాల్గొన్న మహిళలకు ప్రసంశాపత్రాలు అందించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ సత్యనారాయణ, ట్రినిటి హైస్కూల్‌ప్రిన్సిపాల్ ఎం.జాకబ్‌రాజ్,విశ్రాంత ఉపాధ్యాయులు ఖాజా మొహినుద్దీన్, అంగన్‌వాడీ టీచర్ సంధ్య,పలువురు రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

అంబేద్కర్ ఫొటో మాత్రమే పెట్టాలి: దళిత సంఘాలు

నవతెలంగాణ-మిర్యాలగూడ రూరల్

గణతంత్ర దినోత్సవం రోజు జరిపే జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్.అంబేద్కర్ ఫొటో మాత్రమే పెట్టాలని దళిత సంఘాల నాయకులు తాళ్ళపల్లి రవి, బంజారా ఉద్యోగుల సంఘం తెలంగాణా రాష్ట్ర కన్వీనర్ మాలోథ్ దశరథ్ నాయక్, ఎస్సీ ఉద్యోగుల సంఘం డివిజన్ అధ్యక్షులు మాడుగుల శ్రీనివాస్ లు కోరారు.శనివారం స్థానికంగా వారు విలేకర్లతో మాట్లాడుతూ రాజ్యాంగ రచన కమిటీ ఛైర్మెన్ అయిన అంబేద్కర్ నాటి నుండి నేటి వరకు ప్రజలకు ఎది అవసరమో రాజ్యాంగంలో పొందుపరిచి భారతదేశాన్ని ప్రపంచపటంలో గొప్ప పేరు వుండేలా కృషి చేశారని చెప్పారు. రాజ్యాంగం అమలులోకి వచ్చే నాటికి గాంధీజీ మరణించారని ఆయన ఫొటోతో గణతంత్ర దినోత్సవం జరపడం సమంజసం కాదన్నారు. విద్య, వైద్య సంస్థలు, ప్రభుత్వ కార్యాలయాలు, వివిధ సంస్థలలో అంబేద్కర్ ఫొటో పెట్టేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.

మిర్యాలగూడ తహసీల్దార్‌కు అవార్డు

నవతెలంగాణ-మిర్యాలగూడ



జాతీయ ఓటర్ దినోత్సవం సందర్భంగా నల్లగొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠీ శనివారం నల్లగొండలో జరిగిన దినోత్సవంలో మిర్యాలగూడ తహసిల్దార్ ఎన్.హరిబాబుకు మిర్యాలగూడ శాసనసభ ఉత్తమ సహాయ ఎన్నికల, ఓటు నమోదు అధికారి (ఎఇఆర్ఓ)గా అవార్డును అందజేశారు. శాసనసభ, పార్లమెంట్ ఎన్నికల్లోను విజయవంతంగా పూర్తి చేసినందుకు గాను ఎలాంటి రీమార్క్ లేకుండా పనిచేసినందుకు, ఓటు నమోదు విజయవంతంగా ఉత్తమ అవార్డు, ప్రశ్శంసా పత్రాన్ని అందజేశారు. ఆయనకు అవార్డు రావడం పట్ల మిర్యాలగూడ సబ్ కలెక్టర్ ఏం. నారాయణ్ అమిత్ అభినందించారు. సబ్ కలెక్టరేట్ పరిపాలన అధికారి శ్రీనివాస్ శర్మ డిప్యూటీ కల్పన, ఎఎస్ఓ రవీందర్ రెడ్డి, ఆర్ఐలు సత్యనారాయణ, టీ.రామకృష్ణ, ఫణిలు శుభాకాంక్షలు తెలిపారు.

విద్యార్థులు పట్టుదలతో చదవాలి

నవతెలంగాణ-మునుగోడు

విద్యార్థులు పట్టుదలతో చదివి చదువుకునే పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని కొంపెల్లి పాఠశాల విద్యార్థులకు ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి సూచించారు. శనివారం మండలంలోని కొంపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించారు . ఎమ్మెల్సీ నిధులతో నిర్మించిన అదనపు తరగతి గదులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో వెదిరె విజేందర్‌రెడ్డి , పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకట్‌నారాయణ, స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ ఛైర్మన్ జీడిమడ్ల యాదయ్య, బోయపర్తి లింగయ్య , మొగుదాల శివగౌడ్ పాల్గొన్నారు.

ఉమామహేశ్వర దేవాలయంలో ప్రత్యేక పూజలు

నవతెలంగాన-చిట్యాల

చిట్యాల మండలంలో పెద్దకాపర్తి గ్రామంలో శ్రీశ్రీశ్రీ ఉమామహేశ్వర స్వామి దేవస్థానంలో స్వామివారికి మైల సత్తయ్య ఆధ్వర్యంలో శనివారం అభిషేకం నిర్వహించిన రిటైర్డ్ జడ్జి గుంటోజు గోవర్ధనచారి మాట్లాడారు.ఈ ఉమామహేశ్వర దేవాలయం అభివృద్ధికి నాపాటు ప్రముఖులు తమతమ శక్తి మేరకు విరాళలు అందించి దేవాలయ అభివృద్ధికి తోడ్పాటు అందించాలని కోరారు. రానున్న రోజుల్లో ఈ దేవాలయం నిత్య పూజలు అందుకోవాలని అందుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రిటైర్డు టీచర్ తాటి చంద్రమౌళి, ఉప్పల రవీందర్, కుర్ర సత్తయ్య , సిలివేరు నరసింహ,మోరా రాములయ్య, నరసింహ, రామలింగం తదితరులు పాల్గొన్నారు.

సాయిగూడెంలో ముగ్గుల పోటీలు

నవతెలంగాణ-ఆలేరుటౌన్

జాతీయ ఓటరు దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆలేరు మండలం సాయిగూడెంలో, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల లో మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. న్యాయ నిర్ణయితలుగా విశ్రాంత ఉపాధ్యాయులు గంగిడి కిష్టయ్య, బోడ చైతన్య వ్యవహరించారు.ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ఛైర్మెన్ బొడ్డు కవిత ,ప్రధానోపాధ్యాయులు మూల తిరుపతిరెడ్డి, రాణి, గ్రామస్తులు బైరి నరసయ్య, ఊదరి రాములు, జ్ఞానేందర్, నాగేశ్వరి, రేణుక ,రాగం ఇందు ,బొడ్డు శిరీష ,మధు, పూజ తదితరులు పాల్గొన్నారు.

మోసం చేస్తున్న పాన్ బ్రోకర్లపై చర్యలు తీసుకోవాలని వినతి

నవతెలంగాణ-యాదగిరిగుట్ట



ప్రజలను మోసం చేస్తున్న పాన్ బ్రోకర్లపై చర్యలు తీసుకోవాలని శనివారం యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో అడ్మినిస్ట్రేషన్ అధికారి శ్రీ జగన్ మోహన్ ప్రసాద్‌కు సీపీఐ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆ పార్టీ నాయకులు మాట్లాడుతూ యాదగిరిగుట్ట పట్టణంలో ఇతర రాష్ట్రాల నుండి వచ్చిన మార్వాడి పాన్ బ్రోకర్ల పేరుతో యాదగిరిగుట్ట పట్టణంలో జువెలరీ షాపులు తెరచి జై భవాని జువెలరీ షాప్ నిర్వాహకుడు పట్టణం మరియు పరిసర గ్రామాల ప్రజలు తాకట్టు పెట్టిన కొన్ని కోట్ల రూపాయల విలువైన బంగారంతో పరారైన వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని, అన్యాయానికి గురైన ప్రజలకు న్యాయం చేయాలని కోరారు.ఇతనితోపాటు ఇతని లాగానే యాదగిరిగుట్టలో కొన్ని షాపులు కొనసాగుతున్నాయని భవిష్యత్తులో వీరు కూడా అదేవిధంగా చేస్తారేమోనని ప్రజలు ఆందోళన చెందుతున్నారన్నారు.పాన్ బ్రోకర్లకు సరైన లైసెన్సులు ఉన్నాయా లేవా అని అర్థం కాని పరిస్థితి ఉందని అవసరాల కొరకు తాకట్టు పెట్టిన ప్రజలు చాలా బాధపడుతున్నారన్నారు. లైసెన్సుల పైన సమగ్ర విచారణ చేయాలని కఠిన తరమైన ఒప్పందాలతో అనుమతి ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. మెమోరాండం సమర్పించిన వారి లో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కళ్లెం కృష్ణ మహిళా సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి బండి జంగమ్మ మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు పేరబోయిన పెంటయ్య సిపిఐ మండల కార్యదర్శి కల్లెపల్లి మహేందర్ సహాయ కార్యదర్శి పేరబోయిన మహేందర్ పట్టణ కార్యదర్శి గోపగాని రాజు మండల కార్యవర్గ సభ్యులు పేరబోయిన బంగారి తదితరులు పాల్గొన్నారు.

అండర్‌పాస్ రోడ్డు నిర్మాణం చేపట్టాలని వినతి



నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

భువనగిరి ప్రభుత్వం ఐటీఐ దగ్గర నేషనల్ హైవే రామకృష్ణాపురం పెంచికల్ పహడ్‌తో పాటు ఇతర గ్రామాలకు వెళ్లడానికి అండర్‌పాస్ నిర్మాణం చేయాలని శనివారం భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి కి అండర్ పాస్ నిర్మాణ సాధన కమిటీ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు . ఈ సందర్భంగా ఆ సాధన కమిటీ కన్వీనర్లు సిల్వేరు ఎల్లయ్య, మందాడి సిద్దారెడ్డి మాట్లాడుతూ భువనగిరి ప్రభుత్వ ఐటీఐ దగ్గర రామకృష్ణాపురం పెంచికల్‌పహాడ్ నుండి వేములకొండ వరకు భువనగిరి వలిగొండ ఆత్మకూరుఎం, మోటకొండూరు నాలుగు మండలాలకు సంబంధించిన 40 గ్రామాల ప్రజలు యాదాద్రి భువనగిరి జిల్లాకేంద్రమైన తరువాత ఇతర ప్రాంతాల నుండి విద్య, వైద్యం, ఉపాధి వ్యాపారాలు, వివిధ వృత్తులకు సంబంధించిన వారు రైతులు రోజువారి అవసరాల కోసం పలువురు నేషనల్ హైవేను దాటి ప్రయాణాన్ని కొనసాగిస్తున్నారన్నారు.హైవే దాటడానికి సరైన రోడ్డు మార్గం లేక ప్రమాదాలకు గురై వందలాదిమంది ఇప్పటికే ప్రాణాలు పోగొట్టుకొని కాళ్లు చేతులు విరిగి వికలాంగులుగా మారి ఆర్థికంగా చిక్కిపోయి ఆయా కుటుంబాలు రోడ్డున పడ్డ పరిస్థితి ఉందన్నారు.ఈ ప్రాంతవాసులు బుగ్గ కిష్టయ్య, చీమలకొండూరు దయ్యాల బాలరాజు, కేర్చిపల్లి జీ.సత్తిరెడ్డి పోచంపల్లి వారు మరణించడం జరిగిందన్నారు. వీరితో పాటు వివిధ ప్రాంతాల వారు మరో 14 మంది మరణించారని, సుమారు 80 మంది అంగవైకల్యంతో వికలాంగులుగా మారారన్నాఉ. పలుమార్లు ప్రజలు వివిధ పార్టీలకు సంబంధించిన నాయకులు ఆందోళనలు, పోరాటాలు, నిరసన దీక్షలు, ధర్నాలు చేపట్టి అధికారుల ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చినా నేటికి సమస్య పరిష్కారంకాక అనేక మంది ప్రాణాలు కోల్పోతున్నారన్నారు.ఈ కార్యక్రమంలో కంచిమల్లయ్య, బాల్దరాములు, అంజయ్య, అయిలయ్య, వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.

మేడి ఉపేందర్ పై దాడి చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి

నవతెలంగాణ-చిట్యాల



మండలంలోని వనిపాకల గ్రామానికి చెందినబీఆర్ఎస్ యువజన నాయకుడు మేడి ఉపేందర్ పై దాడి చేసిన వారిని ఇప్పటివరకు ఎటువంటి చర్య తీసుకోకపోవడం బాధాకరం అని నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. పోలీసులు ఉపేందర్ కు న్యాయం చేయకపోవడంతో శనివారం ఉదయం చిట్యాల పోలీస్ స్టేషన్లో బైటాయించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సోషల్ మీడియా వేదికగా అధికార పార్టీని ప్రశ్నిస్తున్నాడని దాడికి పాల్పడ్డారని,కాంగ్రెస్ నాయకులు ఇచ్చిన హామీలను అమలుచెయ్యలేక ఇలాంటి దాడులకు పాల్పడుతున్నారని అన్నారు. ఉపేందర్‌కి న్యాయం జరిగే విధంగా గ్రౌండ్ స్థాయిలో విచారణ జరిపించి న్యాయం చేయాలి అని డిమాండ్ చేశారు. కౌంటర్ పిటిషన్ లేకుండా ఎవరైతే దాడికి పాల్పడ్డారో వారి పైన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని డీఎస్పీ హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ ఛైర్మెన్ కూరెళ్ళ లింగస్వామి, సింగిల్ విండో వైస్ ఛైర్మెన్ మెండే సైదులు, బీఆర్ఎస్ నాయకులు కొలను వెంకటేష్, పొన్నం లక్ష్మయ్య, ఆగు అశోక్ తదితరులు పాల్గొన్నారు.

శ్రీ వాసవ మాత ఆత్మార్పణ దినోత్సవాలను విజయ వంతం చేయండి

నవతెలంగాణ-సూర్యాపేట

శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆత్మార్పణ దినోత్సవ వేడుకలతో పాటు శ్రీ వాసవి మాల ధారణ వేడుకలు వైభవంగా ఐదు రోజులపాటు ఘనంగా నిర్వహిస్తున్నట్లు శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయం అధ్యక్షులు సింగరకొండ రవీందర్ ,ప్రధాన కార్యదర్శి ఈగ వెంకటేశ్వర్లు తెలిపారు. శనివారం స్థానిక శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో ఆత్మార్పణ, మాలాధారణ వేడుకల పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సూర్యాపేట వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో మొట్టమొదటిసారిగా ఈ నెల 27 నుండి ఈనెల 31 వరకు 5 రోజుల పాటు ఘనంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ నెల 27 న తే మాలధారణ, వాసవి అమ్మవారికి అభిషేకం, 28 న అమ్మవారికి మహిళలచే కుంకుమార్చన, 29 న మహా అభిషేకం , 30న సాయంత్రం 4 గంటలకు పదివేల మందితో నాసిక్ బృందం చే రామ్ డోల్ కార్యక్రమం, కోలాటాలు,భజన బృందాలచే పెద్ద ఎత్తున కనివిని ఎరుగని రీతిలో శోభాయాత్ర కన్నులపండువగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు.31న శ్రీ వాసవి మాతకు మహాభిషేకం, నవగ్రహ కలశ స్థాపన, హెూమం, పూర్ణాహుతి, మహిళల చే అమ్మవారికి ఒడిబియ్యం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కార్యక్రమ నిర్వాహకులు కలకోట లక్ష్మయ్య, పబ్బతి వేణుమాధవ్, తోట శ్యామ్ ప్రసాద్, రాచకొండ శ్రీనివాస్, బిక్కుమళ్ల కృష్ణ, ఈగ దయాకర్, మీలా వంశీ, వెంపటి శభరినాథ్, తల్లా సోమయ్య, వంగవేటి రమేష్, గుండా శ్రీధర్, మంచాల శ్రీనివాస్, యామా సంతోష్, బజ్జూరి శ్రీనివాస్, తాళ్లపల్లి రామయ్య, గుమ్మడవెల్లి శ్యామ్ సుందర్, చిలుకల స్వాతి, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.